తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-5-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 96 పేజీలు: 12 వెల: 6.50





బుధవారం రాష్ట్రపతి భవన్ వద్ద వియత్నం అధ్యక్షుడు టో లామ్‌కు స్వాగతం పలుకుతున్న రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

# విజయ్‌కి షాక్!

>> పటిష్టమైన సంకేతాలిస్తూ బద్ధ శత్రువులుగా మారిన రెండు ప్రాంతీయ పార్టీలు ఇపుడు ఒకే వేదికపైకి వస్తున్నాయన్న ఊహాగానాలు ఊపందుకున్నాయి. పైపైకి అదేమీలేదని చెపుతున్నప్పటికీ స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె, పళనిసామి నేతృత్వంలోని అన్నా డిఎంకె పార్టీలు ఒక్కటి అవుతాయని, పొత్తులు కుదిరితే ఇతరులను కలుపుకుని ప్రభుత్వం ఏర్పాటుకు సై అంటున్నాయన్న వార్తలు విస్తృతంగా వెలుగుచూసాయి. అయితే చర్చలు జరిగిన మాట వాస్తవమేనని, ప్రస్తుత పరిస్థితుల్లో అన్నాడిఎంకెనుకానీ, పళనిసామినికాని బతించాల్సిన అవసరం డిఎంకెకు లేదని పార్టీ అధినేత స్టాలిన్‌కు పార్టీ సీనియర్లు బహుముఖంగా వివరించినట్లు సమాచారం. ఇప్పటికిప్పుడు స్పష్టత రాకపోయినప్పటికీ డిఎంకెకు 59 స్థానాలు, ఎడిఎంకెకు 47 స్థానాలు గెలుచుకున్నాయి. ఈక్రమంలో రెండూ కలిసినా 106 స్థానాలు మాత్రమే వస్తున్నాయి. మ్యాజిక్ ఫిగర్ 118 స్థానాలు అవసరం కావడంతో కనీసం మరో 14స్థానాలు అవసరం అవుతున్నాయి. దీనితో ఇపుడు తమిళనాట ప్రభుత్వం ఏర్పాటులో తీవ్ర సందిగ్ధత నెలకొంది. ఇదిలా ఉంటే విజయ్ తన పార్టీ నేతలతోకలిసి గవర్నర్ వి.ఆర్లేకర్‌ను కలిసి తమను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని పక్షం రోజులు వ్యవధినిస్తే మెజార్టీని నిరూపించుకుంటామని లేఖ ఇచ్చారు. అయితే గవర్నర్ మాత్రం సంఖ్యాబలం తక్కువ ఉన్నందున న్యాయపరంగా సమీక్షించిన తర్వాతనే నిర్ణయం ప్రకటిస్తామని ప్రకటించడంతో లోక్‌భవన్‌నుంచి విజయ్ వెళ్లిపోయారు. మెజార్టీ స్థానాలు సంఖ్యాపరమైన జాబితా ఇవ్వాలని గవర్నర్ సూచించినట్లుసమాచారం. ప్రస్తుతం విజయ్‌వద్ద 112 మంది జాబితామాత్రమే ఉంది. మరో ఆరుగురు తక్కువ ఉండటంతో గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించలేమనిచెప్పారని సమాచారం. నిజానికి 108 స్థానాల్లో ఉన్న విజయ్‌కు ఐదు స్థానాల కాంగ్రెస్ మాత్రమేమద్దతు ప్రకటించింది. దీనివల్ల 113 స్థానాలు మాత్రమే బలం సాధించినట్లవుతుంది. విజయ్ గెలిచిన రెండుస్థానాల్లో తిరుచ్చి ఈస్ట్ మినహాయిస్తే 112 స్థానాలే అవుతాయి. దీనితో కనీసం మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కనీసం మద్దతుఅవసరం అవుతుంది. అదే అనుకుంటే మిగిలిన చిన్న పార్టీలు మద్దతిస్తే మొత్తం 120 స్థానాలు అవుతాయి. అయితే చర్చల్లో సిపిఐ మద్దతు లేదని ప్రకటించినా మారే అవకాశాలుమాత్రం పుష్కలంగా ఉన్నాయి. అలాగే డిఎంకె, అన్నాడిఎంకెలు ఒక్కటిగా కలిసినా ఇతర పార్టీలవైపు చూడక తప్పదు. ఈక్రమంలో విజయ్ ప్రమాణస్వీకారం సందిగ్ధంలో పడటంతో గురువారం జరగాల్సిన ప్రమాణస్వీకారాన్ని రద్దుచేసినట్లు పార్టీ నేతలుప్రకటించారు. పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు తిరుగుబాటు సమావేశం ఏర్పాటుచేసి షణ్ముగం ఆధ్వర్యంలో టివికెను కలిసి మద్దతివ్వాలని నిర్ణయించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదని పార్టీ డిప్యూటి జనరల్ సెక్రటరీ కెపి మునుస్వామి ఖండించారు. తమనేత పళనిస్వామి ఆదేశాలమేరకే తాము ఈస్పష్టత ఇస్తున్నామని వెల్లడించారు. స్టాలిన్‌నేతృత్వంలోని డిఎంకె ఇప్పటికే ఎవరికీ మద్దతు ఇచ్చేదిలేదని స్టాలిన్ చెప్పకపోయినా సీనియర్లు మాత్రం చెపుతున్నారు.

# 9 ఎసి సంస్థలు మన రాష్ట్రం లోనే

>> కాదు.. భారతదేశ డిజిటల్, ఏఐ అభివృద్ధిని ఆవిష్కరిస్తున్నాం. ముందుగా క్యారియర్ గ్లోబల్ సంస్థ నాయకత్వానికి, ఛైర్మన్, సిఇఒ డేవిడ్ ఎల్ గిట్లిన్‌కు హృదయపూర్వక స్వాగతం తెలియజేస్తున్నా. క్యారియర్ అనేది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదు... ప్రపంచంలో కూలింగ్ రంగంలో విప్లవాత్మక మార్పును తీసుకువచ్చిన సంస్థ. ఆధునిక ఎయిర్ కండిషనింగ్ ను ఆవిష్కరించడం నుంచి.. 50 బిలియన్ డాలర్లకు పైగా విలువ కలిగిన గ్లోబల్ శక్తిగా ఎదగడం వరకు క్యారియర్ ఎప్పుడూ ఆవిష్కరణలో ముందువరుసలో నిలిచింది. ఈ రోజు ఆ ఆవిష్కరణ ఏపీకి వస్తోంది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా శ్రీసిటీక్యారియర్ సంస్థ ఏపీలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 3వేల ఉద్యోగాలను కల్పించనుంది. క్యారియర్ రావడం రాష్ట్రం పట్ల, మన ఎకోసిస్టమ్, మన ముఖ్యమంత్రి విజన్ పట్ల ఉన్న నమ్మకానికి నిదర్శనం. శ్రీసిటీ కేవలం ఇండస్ట్రియల్ పార్క్ మాత్రమే కాదు.. ఇదో గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్ హబ్. 8,500 ఎకరాల్లో విస్తరించి ఉంది. 31 దేశాల నుంచి 250కి పైగా కంపెనీలు శ్రీసిటీలో ఉన్నాయి. ఇక్కడి నుంచి 6 బిలియన్ డాలర్లకు పైగా ఎగుమతులు జరుగుతున్నాయి. 70వేల మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందారు. వీరిలో సగంమంది మహిళలు ఉన్నారు. ఈ రోజు మరో గొప్ప ఘనతను తన ఖాతాలో వేసుకుంది. ఇండియాస్ కూల్ క్యాపిటల్ గా ఏపీ గుర్తింపు పొందింది. 9 ప్రముఖ ఏసీ తయారీ సంస్థలు, 30కి పైగా కాంపోనెంట్, సరఫరా భాగస్వాములు, రూ.12వేల కోట్ల పెట్టుబడులు, వేగంగా విస్తరిస్తున్న హెచ్ వీఏసీ ఎకోసిస్టమ్.. 2027 నాటికి భారతదేశంలో ఏసీ ఉత్పత్తిలో 60శాతం ఏపీ నుంచే వస్తుంది. 2028 నాటికి ఇది 80శాతానికి చేరుతుంది. ఇది కేవలం వృద్ధి మాత్రమే కాదు.. గ్లోబల్ పోటీ సామర్థ్యం. మనందరం కలిస్తే ఇది వందశాతానికి చేరుతుంది. మనం కేవలం డేటా సెంటర్లకు ఆతిథ్యం ఇవ్వడం మాత్రమే కాకుండా.. వాటిని నడిపించే వ్యవస్థలను కూడా నిర్మించడమే మన లక్ష ్యం. డేటా సెంటర్లు కేవలం ప్రారంభం మాత్రమే. పూర్తి ఎకోసిస్టమ్ నిర్మించడమే లక్ష ్యం. ప్రతి డేటా సెంటర్ కు అడ్వాన్స్ డ్ కూలింగ్ సిస్టమ్స్, హై ఎఫీషియన్సీ చిల్లర్స్, పవర్ ఎలక్ట్రానిక్స్, కంట్రోల్ సిస్టమ్స్, ప్రిసిషన్ మానుఫ్యాక్చరింగ్ అవసరం. ఎపి, దేశానికి నిజమైన విలువను సృష్టించే అవకాశం ఇక్కడే ఉంది. ఈ రోజు క్యారియర్ ఏసీ పరిశ్రమకు శంకుస్థాపన ఎంతో ముఖ్యమైంది. క్యారియర్ కేవలం ప్లాంట్‌ను ఏర్పాటుచేయడమే కాదు.. మా దీర్ఘకాలిక లక్ష్యానికి కీలకమైన పునాదిగా నిలుస్తుంది. విశాఖలో ఏఐ డేటా సెంటర్ల నుంచి.. రాష్ట్రవ్యాప్తంగా తయారీ కేంద్రాల వరకు భారతదేశ తొలి పూర్తిస్థాయి ఎకోసిస్టమ్ నిర్మించడమే మా లక్ష ్యం. ఈ ఎకో సిస్టమ్ లో డేటా సెంటర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రెన్యూవబుల్ ఎనర్జీ, కూలింగ్, థర్మల్ మేనేజ్ మెంట్, కాంపోనెంట్ మానుఫ్యాక్చరింగ్, స్కిల్డ్ వర్క్ ఫోర్స్ ఉంటాయి. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష ్యం. నేను సీనియర్ మంత్రిని. రెండో పర్యాయం మంత్రిగా పనిచేస్తున్నాను. చంద్రబాబు విజన్ సాధనకు మేమంతా కసితో పనిచేస్తున్నాం. రెండో కారణం స్పీడ్ ఆఫ్ దూయింగ్ బిజినెస్. అందరం కలిసి చరిత్ర సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఒక్క జూమ్ కాల్ తోనే ఆర్సె లార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏపీకి వచ్చింది. స్పీ డ్ అనేది చాలా ముఖ్యం. మూడో కారణం ఏపీలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. ఏపీలో నమో అంటే ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నాయుడు కలయిక. ఇద్దరూ 75 ఏళ్ల యువకులు. వారిలో 25 ఏళ్ల యువకులు ముగ్గురు ఉన్నారు. భూకేటాయింపుల నుంచి అనుమతుల వరకు మేం మీతో కలిసి ఉంటాం. ఒక్కసారి మాతో చేతులు కలిపిన తర్వాత అది మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్. ఏం అవసరం వచ్చినా వాట్సాప్ మెసేజ్ దూరంలో అందుబాటులో ఉంటాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష ్యంగా పెట్టుకున్నాం. పెట్టుబడులు కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు.. మన యువతకు నైపుణ్యం, ఉపాధి కల్పన కోసం నైపుణ్యం పోర్టల్ ను తీసుకువస్తున్నాం. దీనిద్వారా యువతకు పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందిస్తాం. క్లస్టర్ విధానంలో ముందుకు వెళ్తున్నాం. విశాఖ గ్లోబల్ ఏఐ హబ్ గా రూపుదిద్దుకుంటుంది. చివరగా క్యారియర్ ఏపీని ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని... క్యారియర్ సంస్థ ఇక్కడ రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను కూడా ఏర్పాటుచేయాలని మంత్రి కోరారు.



బుధవారం గువాహతిలోని లోక్‌భవన్‌లో ఎన్నికైన ఎమ్మెల్యే జాబితా గవర్నర్‌కు అందజేస్తున్న ఎన్నికల అధికారులు

# 15 నుంచి రైతులకు సాగు నీరు

>> సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న పంట ఉత్పత్తి వస్తుందని అధికారులు వివరించారు. మొక్క జొన్న సహా ఇతర పంటల ద్వారా ఇథనాల్ తయారీకి ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచనలు చేశారు. మామిడిని ప్రాసెసింగ్ యూనిట్లు కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. అరటి, ఆయిల్ పామ్, మిర్చి, కోకో లాంటి పంటలకు సంబంధించి ధరల సమస్య లేదని రైతులకు మంచి ధర లభిస్తోందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సీజన్ కంటే ముందే రాష్ట్రంలోని నీటి వనరుల్లో ఫిష్ సీడ్ ను సరఫరా చేయాలని సిఎం స్పష్టం చేశారు. వచ్చే పంట సీజన్ కు 7.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అధికారులు తెలిపారు. నాఫెడ్ నుంచి మినుములు ఇతర వాణిజ్య పంటల్ని కొనుగోలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రికి వివరించారు. పీఎండీఎస్ పథకం ద్వారా తక్కువ యూరియా వినియోగానికి ఇచ్చే ప్రోత్సాహకం పై కేంద్రంతో మాట్లాడాలని సీఎం వారికి సూచించారు. మదనపల్లె లో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఏర్పాటు కానుందని సిఎం అన్నారు.

# టిటిడి ఉద్యోగుల ఆరోగ్య బీమా రూ. 5 లక్షలకు పెంపు

**తిరుమల, మే 6ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడిలో లక్షలాదిమంది భక్తులకు సేవా నిరితితో,అంకితభావంతో సేవలందిస్తున్న ఉద్యోగుల పట్ల టిటిడి బోర్డు సానుకూలత వ్యక్తం చేసింది. ఇప్పటికే ఉద్యోగులకు విడువల చేస్తున్న ఆరోగ్యబీమా(హెల్త్ స్కీమ్)ను మూడు లక్షల కూపాయల నుండి అదనంగా రెండు లక్షలు పెంచి 5లక్షల రూపాయలవరకు తిరిగి చెల్లించేందుకు ఆమోదించింది. టిటిడి ఉద్యోగుల సమస్యపై పదిరోజుల క్రిందట ఉద్యోగుల ఆరోగ్యభద్రత ఏదీ గోవిందా అనే శీర్షికతో గతంలో ఎదురైన పలు సమస్యలు, అనారోగ్యపరిస్థితులను "వార్త"ప్రత్యేక కథనం ప్రచురించింది. దీంతో ఈ విషయాన్ని ఇప్పటికే టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దృష్టికి టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు గోల్కొండ వెంకటేశం, మల్లారపు నాగార్జున, రామకృష్ణ, వంకీపురం పవన్, చీర్లకిరణ్,హేమలత తదితరులు కలసి తీసుకెళ్లారు. వార్త కథనాన్ని వివరించారు.టిటిడి అధికారులు, ఉద్యోగసంఘాల నాయకులు ఇటీవల టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడును కలసి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. దీంతో ఉద్యోగుల వైపు కథనాన్ని ప్రచురించిన "వార్త"పై టిటిడి బోర్డు స్పందించింది.. బుధవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన బోర్డు సమావేశంలో కీలక నిర్ణయం వెలువడించింది. టిటిడిలో 7,500మంది వరకు శాశ్వత ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరందరికీ హెల్త్ స్కీమ్ లో భాగంగా ఇప్పటికే విడుదల చేస్తున్న మూడులక్షల రూపాయల రీ ఎంబర్స్‌మెంట్‌ను ఐదు లక్షలకు చేసేందుకు ఆమోదించారు. దీంతో ఉద్యోగులు, ఉద్యోగసంఘాల నాయకులు "వార్త"కు, టిటిడి బోర్డుకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా టిటిడిలో పని చేసే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ శ్రీవారి దర్శనం, లడ్డూ కార్డు జారీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# 14న కేబినెట్ సమావేశం

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ నెల 14న ఉదయం 10.30 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సమావేశానికి సంబంధించిన ప్రతిపాదనలను 13వ తేదీ ఉదయం 11 గంటల్లోగా సాధారణ పరిపాలన శాఖకు పంపాలని అన్ని శాఖలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

# జంతు బలినిషేధంపై పునరాలోచనా?

**తిరుపతి,మే 6ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మవార్ల జాతరల్లో భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా జంతుబలి (మేకపోతు,పొట్టేలు)ఇవ్వడం అనాదిగా కొనసాగుతోంది. తిరుపతి గంగమ్మజాతరలో భక్తులు వారంరోజులు పొంగళ్ళుపెట్టుకుని పొట్టేళ్ల నరకడం పరిపాటి. ఇదివరకు ఎన్నడూ లేనివిధంగా తాజాగా గంగమ్మ జాతరలో జంతుబలులు నిషేధించాలని మాజీకేంద్రమంత్రి,జంతుసంరక్షకురాలు మేనకా గాంధీ సీఎం చంద్రబాబుకు లేఖరాయడం సంచలనం కలిగిస్తోంది. ఏకంగా తిరుపతి గంగమ్మ జాతరలో జంతుబలులు నిలిపివేయాలని ఆమె లేఖరాయడం భక్తుల్లో కూడా కొంత విస్మయం కలిగించింది. జాతర పేరుతో జరిగేది దారుణమైన మారణకాండ అని ఆమె వ్యాఖ్యలతో ఏం జరగనుందనేది ఆందోళన. పలు రాష్ట్రాల్లో ఇప్పటికే జంతుబలులపై నిషేధం ఉందని,జంతుబలులకు బదులుగా కొబ్బరికాయలు సమర్పించేలా ప్రోత్సహించాలని సూచన చేయడం కొసమెరుపు. గంగమ్మ జాతర సందర్భంగా భారీ ఎత్తున జరిగే జంతు బలులను నిరోధించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. దేశంలో అనేక రాష్ట్రాలు ఇప్పటికే జంతు బలులను పూర్తిగా నిషేధించాయని మేనకా గాంధీ తన లేఖలో గుర్తుచేశారనేది సమాచారం. ఆలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వవచ్చని, జంతు బలులకు బదులుగా కొబ్బరికాయలు సమర్పించేలా భక్తులను చైతన్యపరచాలని సూచించారు.

# 51 మంది బోధన వైద్యులకు ఉద్వాసన

>>సత్యకుమార్ హెచ్చరించారు. విధుల్లో బాధ్యతారాహిత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంచేశారు. బోధనాసుపత్రుల్లో రెగ్యులర్ విధానంలో ప్రభుత్వ నోటిఫికేషన్ల అనుసరించి, విధుల్లో చేరిన వారు అనధికారికంగా డ్యూటీలకు గైర్హాజరవుతున్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి వారు ఎక్కువగా ఉన్నారు. సొంత వ్యాపకాలతో అనధికారికంగా వీరు విధులకు దూరంగా ఉంటున్నందున ఈ ప్రభావం రోగులకు అందే వైద్య సేవలపై తీవ్రంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో మంత్రి సత్యకుమార్ జారీచేసిన ఆదేశాలు అనుసరించి, డీఎంఈ అధికారులు అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న వారి వివరాలను సదరు ప్రభుత్వ వైద్య కళాశాలల నుంచి తెప్పించి, జాబితాను సిద్ధం చేశారు. వీరిని అధికారకంగా విధుల నుంచి తప్పించేందుకు అవసరమైన నియమ నిబంధనలను అధికారులు అనుసరించారు. అసోసియేట్ ప్రొఫెసర్లలో 8 మంది ఉండగా ఆంధ్ర వైద్య కళాశాలకు చెందిన ఒకరు 2020 ఫిబ్రవరి 7 నుంచి విధులకు దూరంగా ఉన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్లు 41 మంది ఉండగా ఒకరు 2022 ఆగస్టు 22వ తేదీ నుంచి విధులకు హాజరుకావడం లేదు. కడప, అనంతపురం, ఒంగోలు, తిరుపతి, విజయవాడ, కాకినాడ, విశాఖపట్నం, విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, నెల్లూరు, మార్కాపురం కళాశాలలకు చెందిన వారు వీరిలో ఎక్కువగా ఉన్నారు. ట్యూటర్లలో ఇద్దరు ఉన్నారు. ఒకరైతే ఏడేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్నారు. ప్రొఫెసర్ల కేటగిరిలో ముగ్గురు దీర్ఘకాలం నుంచి విధులకు దూరంగా ఉన్నారు. వీరి విషయంలోనూ కఠిన చర్యలు త్వరలో ఉండబోతున్నాయి. ఐదుగురు ప్రొఫెసర్లు దీర్ఘ క్కాల నుంచి విధులకు దూరంగా ఉండగా అధికారుల నోటీసుల జారీ అనంతరం ఇద్దరు విధుల్లో చేరారు ప్రభుత్వ కఠిన చర్యలతో విధుల్లో చేరిన 11 మంది వైద్యులు ఏడాదికి మించకుండా విధులకు దూరంగా ఉన్న వారు 11 మంది ఉన్నారు. వీరికి డీఎంఈ అధికారులు ఛార్జిమెమోలు జారీచేయగా విధుల్లో చేరారు. మిగిలిన 33 మంది ఇంకా విధుల్లో చేరలేదు. వీరిలో అసోసియేట్ ప్రొఫెసర్లు ఇద్దరు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 31 మంది చొప్పున ఉన్నారు. నిర్ణీత గడువు (ఏడాది) దాటితే ఉద్వాసన వంటి చర్యలు ఉంటాయి.

# సెంట్రల్ జైలుకు తరలింపు

>> న్నట్లు సమాచారం.కస్టడీ సమయం ముగియడంతో వైద్య పరీక్షలు అనంతరం కాకినాడ మొబైల్ కోర్టులో హాజరుపర్చి అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు కి ఎమ్మెల్సీ అనంతబాబును తరలించారు. రాత్రి 11 గంటల వరకు కొనసాగిన విచారణలో కేసు దర్యాప్తు అధికారి తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు తో పాటు ఇద్దరు సిఐలు ఇతర పోలీసు సిబ్బంది విచారణలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

07-05-2026, గురువారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయణం
వసంత ఋతువు, కృష్ణపక్షం, కృత్తిక కార్తె
పంచమి ఉ.10.13
పూర్వాషాఢ సా.6.44
వర్జ్యం : రా.3.35-తె.5.21
దు.ఉ.9.55-ఉ.10.46, 2)మ.3.03-మ.3.54
శుభసమయం : ఉ.7.30-8.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:**వృత్తి ఉద్యోగములలో మీరు ఆశించిన మార్పులు, బదిలీలు జరుగుతాయి. ఖర్చులు అధికమవుతాయి.

**వృషభం:**ప్రయాణాలు చేసేటప్పుడు మెలుకువ తోటి ప్రవర్తించండి. వివాహ యత్నాలు ముమ్మరం చేస్తారు.

**మిథునం:** అనాలోచితంగా మీరు పెట్టిన పెట్టుబడులకు కొద్దిపాటి నష్టము కలుగవచ్చును.ఆరోగ్య విషయంలో జాగ్రత్త.

**కర్కాటకం:**గృహ నిర్మాణము, భూమి మొదలైన వాటిలో అభివృద్ధి కనిపిస్తుంది. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**సింహం:**ఒకరికి అప్పు ఇవ్వడం, అప్పు తీసుకోవడం రెండూ చేయకండి. సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**కన్య :**ఎంత సహాయం చేసిన సంతృప్తి చెందని సోదర వర్గాన్ని చూసి అసహనానికి లోనవుతారు. వాహన సౌఖ్యం కలదు.

**తుల :** మానసిక ధైర్యం అన్నిటి కన్నా గొప్పదని గుర్తించండి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** కుటుంబ వృద్ధికి సంతాన పురోగతికి దైవానుగ్రహం వల్ల మంచి అవకాశాలు కలిసి వస్తాయి.

**ధనుస్సు:**మీ ప్రమేయం, పర్యవేక్షణ నామ మాత్రంగా ఉన్న సందర్భాలలో సైతం మీ వాళ్ళు మంచి పురోగతి సాధిస్తారు.

**మకరం:**ఎంతో ఊరట కలిగించే పరిణామము ఎదురువుతాయి. కృషి, పట్టుదల క్రమశిక్షణ మరింత మేలు చేస్తాయి.

**కుంభం:** మీడియా ప్రచార సాధనాల వల్ల మధ్యస్తమైన ఫలితాలు ఉంటాయి. ఆర్థికంగా చెప్పుకోదగిన అభివృద్ధి ఉండదు.

**మీనం:** ఎంతో శ్రమిస్తే గాని ఫలితం దక్కదన్న సత్యాన్ని తెలుసుకుంటారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విశాఖలో భారీ డేటా సెంటర్

>> ప్రాధాన్యం ఇవ్వాలి. వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్ విషయంలో ఎంఎస్ఎంఇలు కీలక పాత్ర పోషిస్తాయి. అన్ని పారిశ్రామిక ప్రాంతాలకు గ్యాస్ పైప్ లైన్ అందుబాటులో ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రాష్ట్రంలో అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుని పెట్టుబడులు గ్రౌండ్ అయ్యేలా చూడాలి. మన రాష్ట్రంలో ఉద్యాన, వాణిజ్య పంట ఉత్పత్తులకు విలువ జోడింపు జరగాలి. ఆయిల్ పాం, మామిడి, కొబ్బరి, కోకో సహా పలు పంటలకు వ్యాల్యూ అడిషన్ ఇస్తే రైతులకు ఎంతో మంచి జరుగుతుంది" సీఎం చంద్రబాబు అన్నారు.

**ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు ఆమోదం**

సమావేశంలో ఆమోదం పొందిన ప్రతిపాదనల వివరాలు గమనిస్తేత ఇంధన రంగంలో .రిలయన్స్ ఇండస్ట్రీస్ శ్రీసత్యసాయి జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు రూ.51,300 కోట్ల పెట్టుబడులుతో 20 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది.క్లీన్ రెన్యూబుల్ ఎనర్జీ హైబ్రీడ్ త్రీ లిమిటెడ్, నంద్యాలలో రూ.155 కోట్ల పెట్టుబడులతో 40 మందికి ఉద్యోగాలుకల్పిస్తుంది..క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వెల్వ్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులతో 125 మందికి ఉద్యోగాలుకల్పిస్తుంది..క్లీన్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ లిమిటెడ్ అనంతపురం జిల్లా రూ.779 కోట్ల పెట్టుబడులతో 125 మందికి ఉద్యోగాలు, అదాని హైడ్రో ఎనర్జీ ఎలెవెన్ కడప జిల్లాలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్ట్ రూ. 12,297 కోట్ల పెట్టుబడులతో 3375 మందికి ఉద్యోగాలు,.యమాన్కో ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ తిరుపతి జిల్లాలో గ్రీన్ హైడ్రోజన్ రూ.9398 కోట్ల పెట్టుబడులతో ,5820 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి. ఐటీ రంగంలో .రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ విశాఖలో డేటాసెంటర్ ఏర్పాటు రూ.1,08,010 కోట్ల పెట్టుబడితో చేస్తుంది,1000 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది. క్యారియర్ ఎయిర్ కండిషనింగ్, తిరుపతి జిల్లాలో బల్క్ చిల్లర్స్ తయారీ రూ.863 కోట్ల పెట్టుబడులతో , 721 మందికి ఉద్యోగాలు, ఎస్ఎస్టీఎల్ డీఆర్డీఓ, అమరావతి క్వాంటం వ్యాలీ రూ.22.5 కోట్ల పెట్టుబడులతో 20 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి,ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో స్నేహ ఫార్మ్స్ లిమిటెడ్ అనంతపురం, అన్నమయ్య జిల్లాలు, రూ,277.94 కోట్ల పెట్టుబడులతో 435 మందికి ఉద్యోగాలు కల్పిస్తుంది..పారిశ్రామిక రంగంలో .గ్రీడోన్ ఎనర్జీ లిమిటెడ్, కర్నూలు జిల్లా, రూ.3149 కోట్ల పెట్టుబడులతో 320 ఉద్యోగాలు, అపోలో టైర్స్ , తిరుపతి జిల్లా, శ్రీసిటీ రూ,6100 కోట్లు పెట్టుబడులతో 1000 మందికి ఉద్యోగాలు, ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్, ఫ్రాగ్రెన్సె స్ ఇఫ్కో సెజ్ నెల్లూరు, రూ.3153 కోట్ల పెట్టుబడులతో 172 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి..రాయల్ ఎన్ ఫీల్డ్ , తిరుపతి జిల్లా, రూ.2508 కోట్ల పెట్టుబడులతో 3 వేల మందికి ఉద్యోగాలు, చెట్టినాడ్ సిమెంట్స్, పలనాడు జిల్లాలో రూ.1340 కోట్లు పెట్టుబడులు, 360 మందికి ఉద్యోగాలు. ఏపీకె సౌత్ ఈస్ట్ ఇండియా కాకినాడ జిల్లా, రూ.171.52 కోట్ల పెట్టుబడులతో 102 మందికి ఉద్యోగాలు కల్పిస్తాయి.

# పిల్లలకు 'అక్షర గోవిందం' కిట్లు

>> కూడలి వరకు మరుగుదొడ్ల నిర్మాణానికి 4.54 కోట్లు నిధులు మంజూరు చేశారు.

తిరుమలలో పవిత్రమైన శ్రీవారి ఆలయ మాడావీధులు, రహదారులు, కూడళ్లకు 51 మంది భక్తాగ్రేసుల పేర్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు.గోగర్భం డ్యామ్ నుండి లేపాక్షి కూడలి వద్ద ఫిల్టర్ హౌస్ వరకు ఆరు కోట్లతో దాదాపు రెండు కిలో మీటర్ల మేర అదనపు పైపులైన్ ఏర్పాటుకు ఆమోదించారు. వేదాశీర్వచనం క్రింద ప్రముఖులకు, వివిఐపిలు స్వాగతం పలికేందుకు అవసరమైన పట్టువస్త్రాలను 44.20 కోట్ల రూపాయలతో రాష్ట్రానికి చెందిన ఆప్కో, తమిళనాడుకు చెందిన కో ఆప్‌టెక్స్ సంస్థల నుండి కొనుగోలుచేయడానికి నిర్ణయించారు. టిటిడి నిబంధనలకు అనుగుణంగా ధూప, దీప, నైవేద్యాలకు విడుదల చేస్తున్న ఐదు వేల రూపాయలు నుండి నిధులను పదివేల రూపాయలకు పెంచారు.టిటిడి బోర్డు విద్యా కమిటీ ఇచ్చిన నివేదిక మేరకు విద్యా సంస్థల్లో అత్యాధునిక మౌలిక వసతుల ఏర్పాటుకు అదనంగా మరో 43.40 కోట్లు మంజూరుకు ఆమోదం తెలిపారు. ఇప్పటికే గత బోర్డు సమావేశంలో 118 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే. మొత్తం కలిపి 161.40 కోట్లు కేటాయించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా పాడేరు మండలం వర్ధనపల్లి గ్రామంలో శివాలయం నిర్మాణానికి 55 లక్షలు రూపాయలు ఆర్థిక సాయం అందించేందుకు ఆమోదించారు. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు జిల్లా పెరూర్ తాలూకా శెట్టిపాళ్యం గ్రామంలో జీస్క్వేర్ రియల్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు టిటిడికిరిజిస్టర్ చేసి ఇచ్చిన 19.43 ఎకరాల స్థలాన్ని విలీనం చేసుకోవడానికి ఆమోదం తెలిపారు. మహారాష్ట్రలోని నవీ ముంబైలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో త్వరలో మహా సంప్రోక్షణ జరుగనున్న నేపథ్యంలో అవసరమైన సిబ్బందిని కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో నియామకానికి ప్రభుత్వ అనుమతి కోసం నివేదకలు పంపారు. అలాగే ముంబైలో పద్మావతి అమ్మ ఆలయ నిర్మాణానికి అయ్యే ఖర్చును టిటిడి బోర్డు సభ్యుడు సౌరబ్ బోరా వెచ్చించేందుకు సుముఖత తెలిపారు..తిరుపతి అలిపిరి వద్ద 4.75 కోట్లతో శ్రీశ్రీనివాస దివ్యానుగ్రహ హోమంకోసం యాగశాల నిర్మించేందుకు నిర్ణయిం చారు. గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం అనంతవరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో 2.71 కోట్లతో రాజగోపురం నిర్మాణానికి ఆమోదించారు. తిరుమలలో పాలనా సౌలభ్యం కోసం అన్ని కార్యాలయాలను ఒకే చోటు తీసుకొచ్చేందుకు నూతనంగా పరిపాలనా భవనాన్ని నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నారు.సత్యసాయి జిల్లా లేపాక్షి లో నూతన కల్యాణ మండపం నిర్మించాలని, దాతలకు కల్పిస్తున్న సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించి విధి విధానాల ఏర్పాటు చేయడానికి టిటిడి బోర్డు సభ్యులతో కమిటి ఏర్పాటుకు నిర్ణయించారు. తెలంగాణ ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని టిటిడి స్వాధీనం చేసుకుని ఆలయం నిర్మించాలని ఆమోదించారు.

# 'తుంగ' బిల్లులు భద్రమేనా?

>> ఇవ్వాల్సి ఉంది. ఆ మేరకు బిల్లులు మంజూరుకు అధికారులు అన్ని ఫైలు సిద్ధం చేశారు. అయితే మే నెలలో ఏపీ ప్రభుత్వం తుంగభద్ర బోర్డుకు బిల్లులకు సంబంధించి కేటాయించిన మొత్తాల్లో ఎస్ఆర్ సి ఇన్ఫ్రా సంస్థకు 31 శాతం అంటే 25,71,331 రూపాయలు మాత్రమే విడుదల చేసినట్లు తెలియ వచ్చింది. ఈ సమయంలోనే కొందరికి 50 శాతం, కొందరికి 60 శాతం పైన కోట్లాది రూపాయల విడుదల చేసి సంబంధిత పలు నిర్మాణ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. తుంగభద్ర బోర్డు అధికారులు చేసిన ఈ వ్యవహారం పై ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసేందుకు ఆ నిర్మాణ సంస్థ సిద్ధమవుతున్నట్లు తెలియ వచ్చింది. తుంగభద్ర బోర్డు అధికారులు బిల్లులు చెల్లింపులో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంపై టీబీ డ్యాం ఉన్నతాధికారులు, ఏపీ ప్రభుత్వం ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.. ఆంధ్ర, కర్ణాటక ప్రభుత్వాల ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం, కాలువల నిర్వహణ తుంగభద్ర బోర్డు పరిధిలో ఉంటుంది. తుంగభద్ర బోర్డు లో కర్ణాటక, ఏపీ అధికారులు ఉంటారు. తుంగభద్ర బోర్డు కింద చేపట్టే వివిధ పనులకు, నిర్వహణకు ఏపీ ప్రభుత్వం 60 శాతం వాటా నిధులు ఇస్తే కర్ణాటక 40 శాతం నిధులు ఇస్తాయి. ఇందులో భాగంగా తుంగభద్ర బోర్డు పరిధిలో వివిధ నిర్మాణం పనులకు సంబంధించి ఏపీ వాటాకింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.. ఆ నిధుల్లో మే నెలలో విడుదల చేసిన నిధుల్లోనే కాంట్రాక్టర్లకు ఇష్టానుసారం ఇచ్చారని, ఒక్కొక్కరికి ఒక రూల్ పాటించాలని, బోర్డు అధికారులు చేతివాటం ప్రదర్శించారని బలంగా ఆరోపణలు వస్తున్నాయి.. ఈ విషయంలో సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

# 'సుప్రీం'కు మమత!

>> అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, తాను సీఎం పదవికి రాజీనామా చేసేది లేదని మమతా స్పష్టం చేశారు. 100 స్థానాల్లో విజయాన్ని దొంగిలించారంటూ బీజేపీపై మండిపడింది. కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ కలిసి ఎన్నికల్ని అక్రమంగా నిర్వహించాయని ఆరోపించారు. బెంగాల్‌చరిత్రలో ఇదొక బ్లాక్‌డే అని నన్ను డిస్మిస్‌చేయమనండి నేను మాత్రం రాజీనామా చేయనని ఆమె స్పష్టంచేసారు. గతనెల 29వ తేదీనుంచి బెంగాల్‌లో ఎన్నికలనంతరం జరిగిన ఎన్నికల హింసపై తాను న్యాయస్థానానికి వెళతానని ఆమె హెచ్చరించారు.

## స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంపై ఎపి హైకోర్టులో విచారణ

**విజయవాడ,మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియంపై ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని తప్పనిసరి చేశారంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది.దీనిపై విచారణ జరపిన ఏపీ హైకోర్టు తెలుగుతో పాటు ఇంగ్లీష్ మీడియం తప్పుకాదని ఇంగ్లీష్‌పై వ్యాఖ్యానించింది. తెలుగుతో పాటు,ఇంగ్లీష్‌లో అవగాహనలేకుంటే భవిష్యత్తులో అవకాశాలు ఉండవని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేసు విచారణను వేసవి శెలవులు అనంతరానికి వాయిదా వేసినట్లు సమాచారం.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-5-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 96 పేజీలు: 12 వెల: 6.50



'యాక్ట్ ఈస్ట్'లో వియత్నాం కీలకం
బీహార్ కేబినెట్ విస్తరణ నేడే


# విశాఖలో భారీ డేటా సెంటర్

- లక్ష కోట్ల పెట్టుబడితో ఏర్పాటు
- కడపలో రూ. 12 వేల కోట్లతో అదాని ప్రాజెక్టు
- తిరుపతిలో రూ. 2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ పరిశ్రమ
- సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 17వ ఎస్‌ఐపిబి సమావేశంలో ఆమోదం



బుధవారం సచివాలయంలో జరిగిన 17వ ఎస్ఐపిబి సమావేశంలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే 6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వచ్చిన ప్రతీ ప్రతిపాదనా ఒప్పందంగా మారాలని ఏపీ చంద్రబాబు అన్నారు.ఆయా పెట్టుబడిదారి సంస్థలతో కుదుర్చుకున్న ప్రతీ ఒప్పందం గ్రౌండ్ కావాలి అన్నారు.అలా ప్రతీ ఒప్పందం పెట్టుబడిగా రూపాంతరం చెందాలన్నారు. ముఖ్యంగా మన రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి వస్తోందన్నారు. విశాఖలో రిలయన్స్ సంస్థ రూ.1,08,010 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు. రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం సీఎం చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ 17వ ఎస్ఐపిబి సమావేశంలో 25 ప్రాజెక్టులకు చెందిన రూ.2,01,023 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 39,067 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంను కూడా రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేయనుందన్నారు.ఇక కడపలో రూ.12 వేల కోట్లతో అదానీ హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును, తిరుపతిలో రూ.2,500 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. వీటితో పాటు పలు పెట్టుబడులకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది.ఒక పెట్టుబడి, పరిశ్రమ రాష్ట్రానికి వచ్చే విషయంలో అనుమతుల నుంచి శంకుస్థాపన, ప్రారంభోత్సవం వరకు నిర్దేశిత గడువులోగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా మంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీల శంకుస్థాపన నుంచి ఉత్పత్తి వరకూ నిర్దుష్టమైన కాలపరిమితిలో జరిగేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వపరంగా ఇవ్వాల్సిన అనుమతుల విషయంలో ఒక్క రోజుకూడా జాప్యం జరగకూడదు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పెట్టుబడులను ఆకర్షించాలంటే ఇతరుల కంటే మనం ఎలా భిన్నమో ఏపీలో అనుమతులు ఎంత సులభతరమన్నది చాటి చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఎపిలో ప్రాజెక్టులు రావాలన్న తపన ఉన్న అధికారులను అనుమతులు ఇచ్చే స్థానాల్లో నియమించాలని సూచించారు..

**వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్‌లో ఎంఎస్ఎంఇలు కీలకం**

ఎస్ఐపిబి సమావేశంలో ముఖ్యమంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ "పెట్టుబడుల విషయంలో భారీ పరిశ్రమలకు ఎంత ప్రాధాన్యం ఇస్తు న్నామో...ఎంఎస్ఎంఈలకు అంతే >>2



బుధవారం చెన్నైలో తమిళనాడు గవర్నర్‌ను కలిసిన టివికె అధినేత విజయ్

# విజయ్‌కి షాక్!

- ప్రమాణ స్వీకారానికి అనుమతి ఇవ్వని గవర్నర్
- మొత్తం 112 మంది ఎమ్మెల్యేల జాబితా మాత్రమే ఇచ్చిన విజయ్
- 118 మంది పేర్లు ఇవ్వాలన్న గవర్నర్
- చిన్నపార్టీలతో కొనసాగుతున్న మంతనాలు
- పొత్తుకోసం స్టాలిన్, పళనిసామి భేటీ అయినట్లు సోషల్ మీడియాలో హల్‌చల్
- రంగులు మారుతున్న తమిళ రాజకీయం

**చెన్నై,మే 6:** తమిళనాడులో అసెంబ్లీఎన్నికలు ముగిసినప్పటికీ రాజకీయ ప్రకంపనలు మాత్రం తగ్గలేదు. 108 స్థానాలు గెలిచి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ నటుడు విజయ్ సారథ్యంలోని టివికెకు మద్దతు సమీకరణ సవాలుగా మారుతోంది. కాంగ్రెస్ తన ఐదుగురు ఎమ్మెల్యేలతో మద్దతు పలికినప్పటికీ మెజార్టీకి మరికొంతమంది ఎమ్మెల్యేలు అవసరం అవుతున్నారు. ఈక్రమంలో పిఎంకె నాలుగు, రెండుస్థానాలు గెలిచిన ఐయుఎంఎల్‌కానీ, రెండుస్థానాలతో ఉన్న సిపిఐకాని మద్దతు తెలపలేదు. సరికదా డిఎంకె కూటమిలోనే ఉంటామని తెగేసి చెప్పాయి. అయితే ఇపుడు తమిళనాడులో మరో సరికొత్త పొత్తుల వ్యూహం తెరపైకివచ్చింది. ద్రవిడేతర పార్టీలకు చోటు కల్పించకూడదన్న >>2

# 'సుప్రీం'కు మమత!




**బిజెపి గెలుపును సవాల్ చేస్తానని వెల్లడి**

**ఎన్నికల హింస, రిగ్గింగ్‌పై మమత పోరాటం**

**కోల్‌కత్తా, మే 6:** బిజెపి, కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా మమతా బెనర్జీ ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నారు. గెలిచిన టీఎంసీ ఎమ్మెల్యేలతో సమావేశమైన ఆమె బీజేపీపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపిస్తూ సుప్రీంకోర్టులో బీజేపీ గెలుపును సవాల్ చేస్తానని ప్రకటించారు. స్థానికంగా ఓటములు ఎదురైనా, తన ప్రాథమిక లక్ష్యం ఢిల్లీ పీఠమే అని, ఇండియా కూటమి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తుందని ఆమె అన్నారు. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం మమతా బెనర్జీ సీఎం పదవికి రాజీనామా చేయకూడదని గట్టిగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. బలవంతంగా దొంగిలించబడిన గెలుపునకు నిరసనగా తాను పదవిలో కొనసాగాలని అనుకుంటున్నట్లు చెప్పారు. ఇదే విషయాన్ని అభిషేక్ బెనర్జీ కూడా చెప్పాడు. ఎన్నికల ప్రక్రియకు నిరసనగా తాము పదవిలో కొనసాగాలనుకుంటున్నట్లు చెప్పింది. కేంద్రం చర్యలు తీసుకోవాలంటే రాష్ట్రపతి పాలన విధించవచ్చని, అయితే, ఈ విషయం అధికారిక రికార్డుల్లో నమోదు కావాలని మమతా పేర్కొన్నారు. బెంగాల్ రాజకీయాల్లో ట్విస్టులు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ 294 స్థానాలకు గానూ 207 స్థానాలు గెలుచుకుని బంపర్ విక్టరీ సాధించింది. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) 80 స్థానాలకు మాత్రమే పరిమితమై ఘోర పరాజయాన్ని మూట కట్టుకుంది. ఇదిలా ఉంటే, ఎన్నికల్లో >>2

## 15 నుంచి రైతులకు సాగు నీరు

**వేగంగా విత్తన సరఫరా: సిఎం**

**విజయవాడ మే6 ,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు ఈ యేడాది మే 15 నుంచే సాగునీరు అందించనున్న దృష్ట్యా రాష్ట్రంలో వేగంగా విత్తన సరఫరా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ శాఖకు దిశానిర్దేశం చేశారు. విత్తనాల సరఫరా కోసం రూ.200 కోట్లు కేటాయించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సచివాలయంలో బుధవారం ఆయన రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ తదితర పంటల కొనుగోళ్లపై సిఎం వ్యవసాయ, ఉద్యాన శాఖలతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షకు మంత్రి కె.అచ్చెన్నాయుడు, వ్యవసాయ, ఉద్యాన శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రైతుకు లాభసాటిగా ఉండేలా నాణ్యమైన పంట దిగుబడులు వచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. మరిన్ని పంటలను ప్రకృతి సేద్యం విధానంలో వివిధ పంటలను సాగు చేస్తే రైతులకు మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. సేంద్రీయసాగుకు కంపోస్టు ఎరువును >>2




బుధవారం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్‌లో క్యారియర్స్ రిఫ్రిజిరేటర్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

# 9 ఎసి సంస్థలు మన రాష్ట్రం లోనే

- దేశానికి 'కూల్ కేపిటల్‌గా ఎపి
- శ్రీసిటీలో క్యారియర్ ఎసి పరిశ్రమ శంకుస్థాపనలో మంత్రి లోకేష్

**సత్యవేడు, మే 6 ప్రభాతవార్త:** డేటా సెంటర్ల ఏర్పాటు కేవలం ప్రారంభం మాత్రమేనని.. డేటా సెంటర్ పరికరాల తయారీలో దేశం అగ్రగామిగా నిలవాల్సిన అవసరం ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం శ్రీసిటీ పారిశ్రామిక పార్క్‌లో క్యారియర్స్ ఎయిర్ కండిషనింగ్ అండ్ రిఫ్రిజిరేషన్ యూనిట్‌కు శంకుస్థాపన అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఈ చరిత్రాత్మక సందర్భంగా మీ ముందుకు రావడం గౌరవంగా ఉంది. ఈ రోజ మనం కేవలం ఒక ప్రాజెక్ట్‌ను ప్రారంభించడమే >>2

# పిల్లలకు 'అక్షర గోవిందం' కిట్లు

**ఉచితంగా అందించాలని టిటిడి నిర్ణయం**

**ఆస్థాన సంగీత విద్వాంసురాలిగా డా. శోభరాజ్**

**జూలై 15దాకా సిఫార్సులకే బ్రేక్**

**రూ. 36.95 కోట్లతో అమరావతి శ్రీవారి ఆలయంలో అభివృద్ధి పనులు**

**టిటిడి పాలక మండలి నిర్ణయాలు**



బుధవారం మీడియాకు వివరిస్తున్న చైర్మన్, ఇఒ, అదనపు ఇఒ

**తిరుమల,మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** సనాతన ధర్మాన్ని మరింత వ్యాప్తి చేయాలనే తలంపుతో చేపట్టనున్న 'అక్షర గోవిందం' కార్యక్రమంలో పాల్గొనే చిన్న పిల్లలకు పంపిణీ చేసే కిట్‌ను ఉచితంగా అందించాలని టిటిడి నిర్ణయించింది. అలాగే టిటిడి ఆస్థాన విద్వాంసురాలుగా పద్మశ్రీ డాక్టర్ శోభారాజును నియమించాలని ఆమోదించారు. ఇప్పటికే ఆమె ఏడుకొండల వెంకన్న స్వామి చెంత ప్రతినెలా రెండవశనివారం ఉచితంగా స్వామివారిపై భక్తిసంకీర్తన ఆలపిస్తున్నారు.ఆమె సేవలను మరింతగా టిటిడికి వినియోగించుకు నేందుకు నిర్ణయించారు. ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి వెంకటపాలెంలోని శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో 36.95 కోట్ల రూపాయలతో ఏడు అంతస్తుల మహా రాజ గోపురం, ఆర్జిత సేవా మండపం, అద్దాల మండపం, వాహన మండపం, రథ మండపం, ఆంజనేయస్వామి ఆలయం, పుష్కరిణి నిర్మాణానికి ఆమోదం తెలిపారు. వేసవి రద్దీని దృష్టిలో ఉంచుకుని విఐపి బ్రేక్ దర్శనాలకు విఐపిల సిఫార్సులేఖలను జులై 15వతేదీ వరకు నిలుపుదలచేశారు. బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన పాలకమండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, జెఇఒ వి.వీరబ్రహ్మం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, జ్యోతులనెహ్రూ, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నర్సిరెడ్డి, ఎంఎస్‌రాజు. జాస్తి సాంబశివరావు, సదాశివరావు, దర్శన్,జానకిదేవి, నరేశ్‌కుమార్ తదితరులతో కలసి సుదీర్ఘంగా సమావేశమయ్యారు. 82 అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. మధ్యాహ్నం ఈ వివరాలను ఛైర్మన్ బిఆర్‌నాయుడు,ఇఒ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కలసి మీడియాప్రతినిధులకు వెల్లడించారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం తిరుమలలో ఆళ్వార్ ట్యాంక్ కూడలి నుండి బాలగంగమ్మ >>2

## ఎమ్మెల్సీ అనంత బాబు సెంట్రల్ జైలుకు తరలింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి ,మే 6 ప్రభాతవార్త:** దళిత యువకుడు,కారు డ్రైవర్ హత్యకేసులో నిందితుడు, ఎమ్మెల్సీ అనంత బాబు పోలీసు కస్టడీ ముగిసింది. కారు డ్రైవర్ వీధి సుబ్రమణ్యం హత్యకేసు ప్రలోభ పెట్టిన కేసులో ఒక్కరోజు పోలీస్ కస్టడీ నుండి ఎమ్మెల్సీ అనంతబాబును సర్పవరం పోలీసులు వైద్య పరీక్షలకు నిమిత్తం కాకినాడ ప్రభుత్వ హాస్పిటల్‌కి తీసుకువెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించారు.పోలీస్ కస్టడీలో పోలీసులు ఎన్నిసార్లు అడిగినా తనకేమీ తెలియదంటూ సరైన సమాదానాలు చెప్పలేదని తెలిసింది. సుమారు 50 ప్రశ్నలు పోలీసులు అడిగినా నాకు తెలియదు, గుర్తు లేదు అని అనంతబాబు పోలీసు విచారణలో ఇచ్చిన సమాధానం. దీంతో మరోమారు పోలీసు కస్టిడీకి కోరాలని బావిస్తు >>2

# 'తుంగ' బిల్లులు భద్రమేనా?

- కోట్లాది రూపాయలు చెల్లింపులో అక్రమాలు జరిగాయని ఆరోపణ
- మితిమీరిన అధికారుల చేతివాటం!
- కాంట్రాక్టర్లు లబోదిబో!

**అనంతపురం, మే 6, (ప్రభాతవార్త బ్యూరో):** ఆంధ్ర, కర్ణాటక ఉమ్మడి ప్రాజెక్టు అయిన తుంగభద్ర జలాశయం పరిధిలో చేసిన వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి మే నెలలో కోట్లాది రూపాయల మంజూరు చేసిన బిల్లులలో తుంగభద్ర బోర్డు అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని ఆరోపణలు వస్తున్నాయి. వివిధ నిర్మాణ సంస్థలకు, కాంట్రాక్టర్లకు ఒక విడతలో మంజూరు చేసిన బిల్లులకు సంబంధించి ఒక్కొక్కరికి ఒక విధంగా డబ్బులు రిలీజ్ చేసినట్లు, కొందరికి ఎక్కువ శాతం , కొందరు తక్కువ శాతం డబ్బులు మంజూరు చేసినట్లు బలంగా ఆరోపణలు ఉన్నాయి. ఇందులో భాగంగా తుంగభద్ర బోర్డులో ఉన్న ఆంధ్రప్రదేశ్ చెందిన కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులలో చేతివాటం ప్రదర్శించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వ పెద్దలకు, సంబంధిత ఉన్నత స్థాయి అధికారులకు బాధిత కాంట్రాక్టర్లు ఫిర్యాదులు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ పనులకు సంబంధించి ఒకేసారి మొత్తం బిల్లులను కాంట్రాక్టర్లకు చెల్లించ లేనప్పుడు ప్రభుత్వం మంజూరు చేసిన డబ్బులో దామాషా ప్రకారం ఇంత శాతం ప్రకారం ఆ యొక్క కాంట్రాక్టర్లకు, నిర్మాణ సంస్థలకు చెల్లించాలి. ఆ విధంగా చెల్లించకుండా తుంగభద్ర బోర్డు అధికారులు ప్రస్తుతం మే నెలలో చెల్లించిన బిల్లులో నిబంధనలు పాటించలేదని, కొందరు అధికారులు అక్రమాలకు పాల్పడ్డారని , కొందరు కాంట్రాక్టర్లకు కొమ్ము కాసారని బలమైన ఆరోపణలు వస్తున్నాయి.. ఒక ఉదాహరణలు పరిశీలిస్తే ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు(కళ్యాణ్ దుర్గం) సంబంధించిన నిర్మాణ సంస్థ ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ కి బిల్లులు చెల్లింపులో కూడా తుంగభద్ర బోర్డు అధికారులు మస్కా కొట్టినట్లు, నిబంధనలు తుంగలో తొక్కినట్లు విశ్వసనీయంగా తెలియ వచ్చింది. కోట్లాది రూపాయల పనులకు సంబంధించి మిగతా నిర్మాణ సంస్థలకు, కాంట్రాక్టర్లకు ఎక్కువ శాతం బిల్లులు మంజూరు చేసి ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్‌కి మాత్రం 31 శాతం మాత్రమే బిల్లులు మంజూరు చేసినట్టు తెలిసింది. మిగతా కాంట్రాక్టర్లకు ఎక్కువ శాతం నిధులు మంజూరు చేయడం విమర్శలకు తావిస్తోంది. తుంగభద్ర బోర్డు పరిధిలో ఆర్.బి.ఎల్. ఎల్ .సి కింద 205.450 కిలోమీటర్ వద్ద నుంచి 210 .00 కిలోమీటర్ వరకు కాలువ లైనింగ్ , ఇతర నిర్మాణం పనులను ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ సంస్థ 2023 జూలైలో చేపట్టి పూర్తి చేసింది. ఈ పనులకు సంబంధించి 7,26,83,109 రూపాయలు బిల్లు ఆ సంస్థకు >>2

# 51 మంది బోధన వైద్యులకు ఉద్వాసన

**వారిలో 8మంది అసోసియేట్, 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు**

**అనధికారిక విధుల గైర్హాజరీలపై ప్రభుత్వం సీరియస్**

**విజయవాడ,మే6,ప్రభాతవార్తప్రతినిధి:** అనధికారికంగా విధులకు దూరంగా ఉన్న డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) పరిధిలోని 51 మంది వైద్యులను విధుల నుంచి శాశ్వతంగా తప్పించినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. వీరిలో ఎనిమిది మంది అసోసియేట్ ప్రొఫెసర్లు , 41 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇద్దరు ట్యూటర్లు ఉన్నారని తెలిపారు. ఆరేళ్ల నుంచి విధులకు దూరంగా ఉన్న వారు కూడా వీరిలో ఉన్నారు. ఏపీ సివిల్ సర్వీసెస్(కాండక్ట్) రూల్స్ (అతిక్రమణ)3 1964 అనుసరించి వైద్యులను విధుల నుంచి తప్పించినట్లు పేర్కొన్నారు. ఏడాదికి మించి విధులకు దూరంగా ఉన్న వారిని రాజీనామా చేసినట్లుగా భావించి చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. సంజాయిషీ నోటీసులను జారీ చేసి తగిన సమయం ఇచ్చామని చెప్పారు. అయినప్పటికీ స్పందన లేనందున 51 మంది వైద్యులను విధులు నుంచి తప్పించినట్లు మంత్రి సత్యకుమార్ వివరించారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిని, అనధికారికంగా విధులకు దూరంగా ఉండే వారి విషయంలో కఠిన చర్యలు తప్పవని మంత్రి >>2

వార్త

ఒక చేత్తో మీ కర్తవ్యాన్ని పాటిస్తూ, మరో చేత్తో భగవంతుడిని ప్రార్థించండి. మీ కర్తవ్యం ముగిసిన తర్వాత రెండు చేతులు ఎత్తి భగవంతుడిని ప్రార్థించండి.

- రామకృష్ణ పరమహంస

# చివరకు మిగిలిందేమిటి?

పశ్చిమాసియా యుద్ధంలో గెలుపోటముల గురించి చర్చించుకోవడమే తప్ప ఎవరు గెలిచిందీ ఎవరు ఓడిందీ ఇప్పుడప్పుడే చెప్పలేం. యుద్ధమంటేనే చివరాఖరికి విజేతలెవరో తేలిపోతుంది. ఇక్కడలా కాదు. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్‌లో ఎవరు ఎంతకు తెగించారో మాత్రం చెప్పగలం. ఎంత సేపూ ట్రంప్ ధోరణిలో పేల్చేస్తాం, కూల్చేస్తాం. అనే వ్యాఖ్యాలే తప్ప అమీతుమీ తేలడం లేదు. యుద్ధం ఆగిందని యుఎస్ ప్రకటించిందంటే దాని నేపథ్యం ఏమిటో తేల్చి చెప్పలేం.ఈ యుద్ధంలో తేలేదేమిటంటే ఏ దేశం ఎంత నష్టపోయిందో కాస్త అటూ ఇటూగా లెక్కలు బయటికొస్తాయి. ఇరాన్ బాంబు నుంచి ప్రపంచాన్నితానే కాపాడానంటూ ట్రంప్ గప్పాలు కొట్టడం మామూలే. ఆయన మాటతీరు తెలుసు కనుక ఏమాత్రం విచిత్రంగా ఉండదు. పైగా ఇరాన్‌తో ఏర్పడిన వైషమ్యాలకు ఇక చెల్లుచీటి అని ఆయనే అమెరికన్ కాంగ్రెస్‌కు తెలిపారు. యుద్ధం ఇకపై ఏమాత్రం సాగకూడదని అమెరికన్ సెనేట్ తీర్మానించింది. ఇరాన్ ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టామని చెప్పుకోవడం తప్ప ఈయుద్ధ పర్యవసానాలు ఏవీ అమెరికాకు లాభదాయకం కాదు. అమెరికా యుద్ధ విమానాలను విధ్వంసం చేసి అమెరికా ఆస్తులకు ఇరాన్ పాతరేసింది. గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో అమెరికా దిగ్బంధంతో ఇరాన్‌కు తీవ్ర ఆర్థికనష్టం జరిగిందన్న మాట వాస్తవమే. అది కూడా చమురు అమ్మకాల ద్వారా వచ్చే దాదాపు 5 బిలియన్ డాలర్ల ఆదాయం ఇరాన్ కోల్పోయిందని ఒక అంచనా. ప్రపంచవ్యాప్తంగా చమురు అవసరాలున్నప్పుడు ప్రత్యేక పరిస్థితుల రీత్యా ఆ సరుకు అక్కడ్నించి కదలక, అమ్ముకోలేకపోతే ప్రత్యేకంగా ఇరాన్‌కి దెబ్బతగి లిందంటే ఆ మాట ఉత్తిదే. ఎందుకంటే చమురు నిల్వ ఉండే సరుకే.కనుక ఈసారి మరికొంత ధర పెంచి అమ్ముకో వచ్చు. ఆవిధంగా ఇరాన్‌కు వచ్చే నష్టం భర్తీ అయిపోతుంది. ఈ యుద్ధ సమయంలో ఎవరికి వారు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ పాచికలు కదుపుతూ వస్తే ఒకరు హర్మూజ్ జలసంధిని ఇతర దేశ వాణిజ్యానికి అందకుండా చేస్తే, దానివల్ల కలిగే ప్రయోజనాలు ఇరాన్‌కు దక్కకుండా అమెరికా దిగ్బంధనం ప్రకటించింది. పర్షియన్ గల్ఫ్ నుంచి గల్ఫ్ ఆఫ్ ఒమన్ వరకు అమెరికన్ మిలిటరీ ఆధిపత్యమే కొనసాగుతోంది. హర్మూజ్ జలసంధిలో తమ నౌకలపై ఇరాన్ దుందుడుకు చర్యలేమైనా చేపడితే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామన్నవి ట్రంప్ హెచ్చరికలే. అయితే తమ నౌకలవైపు వచ్చిన 6 ఇరాన్ బోట్లను పేల్చివేయడంలో అమెరికా బోణికొట్టింది. కాగా ఇరాన్ సైన్యం ఖండించింది. 'ప్రాజెక్టు ఫ్రీడమ్' పేరిట అమెరికా చర్యను నిరసిస్తూ ఇరాన్ యుఎఇలోని పుజైరా చమురు క్షేత్రాలపై క్షిపణులు, డ్రోన్‌లు ప్రయోగించగా, ముగ్గురు భారతీయ సిబ్బంది గాయపడ్డారు. ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలకు విఘాతం కలగడంతో అమెరికా తన ఆఖరు అస్త్రంగా హర్మూజ్‌పై దిగ్బంధనాన్ని తలపెట్టింది. ఈ ఆపరేషన్‌లో రెండునౌకలను అమెరికా దళాలు స్వాధీనపరచు కున్నాయి. హర్మూజ్ జలసంధిలో ఇరాన్ రాకపోకలను నియంత్రిస్తుంటే, అమెరికా దిగ్బంధం మొదలుపెట్టింది. ఇలాంటి దుశ్చర్యలతో ఇరాన్, అమెరికా దేశాల మధ్య చర్చల ప్రతిష్టంభన కారణంగా భారీ ఆర్థికవిధ్వంసం జరిగినట్లే! అందులో భిన్నాభిప్రాయాలకు తావులేదు. అందుకే ఇరాన్ ఒప్పందం ఖరారైనా కాకపోయినా తామేవిజేతలమని అమెరికా భావిస్తోంది. కొన్నిరోజుల్లో ఇరాన్‌వద్ద నిల్వ సామర్థ్యంపూర్తిగా లేక,చమురు ఉత్పత్తిని నిలిపివేస్తుంది. ఈ లెక్కన ఇరాన్‌కు నష్టం సంభవించినట్లే కదా! ఇప్పటికీ యుద్ధ వ్యూహాలు కొనసాగుతున్నాయి. తాజాగా ప్రతిష్టంభన, దిగ్బంధనల వ్యూహంతో ఇరాన్ విలవిల్లాడి కాళ్లబేరానికి వస్తుందని అమెరికా ఆలో చన. అమెరికా, ఇరాన్ మధ్యకాల్పుల విరమణ కొనసాగడం యుద్ధం ముగిసిందని ట్రంప్ ప్రకటించడం, యుద్ధకాలం విషయంలో గడవు ముగిసినట్లు సెనేట్ భావించి తర్వాత ఏవిధమైన విపత్కర పరిస్థితులను సృష్టించరాదన్న వ్యాఖ్యలతో అమెరికా తోక ముడు స్తుందా?, అమీ తుమీ తేల్చుకునేవరకు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటుందా వేచిచూడాలి. ఇరాన్‌పై సైనిక చర్యలు ఆది నుంచీ ఉవ్విళ్లూరిన ట్రంప్ అసలిది యుద్ధమే కాదంటున్నారు. చేసేదంతా చేసేసి ఇరాన్ ప్రతిఘటన చర్యలకు మింగుడుపడక ఆయనలాంటున్నట్లుంది. యుద్ధానికి 60 రోజుల్లోగా కాంగ్రెస్ అనుమతి తీసుకోవాలన్న షరతుపై శ్వేతసౌధం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. అందుకే తామిప్పుడు చేస్తున్నది అసలు యుద్ధమే కాదంటోంది. దీనిపై అమెరికా కాంగ్రెస్‌లోని ప్రతిపక్ష డెమొక్రాట్లు గడువు ముగిసినందున ఇరాన్ నుంచి అమెరికా బలగాలను తక్షణమే వెనక్కి పిలవాలని డిమాండ్ చేస్తున్నారు. యుద్ధాన్ని యుద్ధమే కాదని కొట్టిపారేసిన అమెరికన్ ప్రభుత్వం ఇరాన్‌పై భీకరదాడి కొనసాగించడానికి 'దార్క్ ఈగిల్' అనే హైపర్ సోనిక్ క్షిపణులను వాడేందుకు అనుమతి నివ్వాలని కోరింది. దేనికీ ఒక పొంతన ఉండదని వ్యవహారం నడపడంలో శ్వేతసౌధం దిట్టం. ఒకవైపు ఇజ్రాయిల్‌కు యుద్ధసహకారం అందిస్తూనే, మరోవైపు యుద్ధాన్ని ఆపగల శక్తి అమెరికాకు లేదు. ఆ కారణం చేతనే అమెరికా దౌత్యపర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అమెరికా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ దేశాల మధ్య సయోధ్యకు ససేమిరా అనడం, అదే ప్రపంచానికి ఏమాత్రం శుభసూచకం కాదు. పుజైరా ఆయిల్ ఇండస్ట్రీస్ జోన్‌పై డ్రోన్ దాడులు అంత తేలికగా తీసుకునే సంఘటన కాదు. ఈ సంఘటనపై ఇప్పుడు భారత్ పలుదేశాలు ఖండిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా హర్మూజ్ జలసంధి మీదుగా స్వేచ్ఛాయుత నౌకాయానం, వాణిజ్యం కొనసాగించాల్సిన అవసరాన్ని అన్ని దేశాలు విజ్ఞప్తి చేస్తున్నాయి. ఉభయ వర్గాలు పట్టు విడుపులు విడిస్తే తప్ప మంటలు ఆరవు.



అత్యధిక శాతం జనాభా నిరుపేదలు, దౌర్భాగ్యులుగా ఉన్న సమాజం వర్ధిల్లదు. అటువంటి సమాజంలో సుఖశాంతులు పరిఢవిల్లవు.

ఆడమ్ స్మిత్



వివేకవంతులతో గడిపిన సమయం మెరుగైనదైనట్లే,మంచి పుస్తకాలతో గడిపిన వయసు మెరుగైనదవుతుంది.

లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు

### పెరుగుతున్న అవినీతి

ప్రభుత్వం నెలనెల టంచన్‌గా అందించే వేలాది రూపాయల జీతాలతోఎంతో హుందాగా ఉండాల్సిన,బాధ్యతగా మెలగాల్సిన కొంతమంది ఉద్యోగులు నేల విడిచి సాము చేస్తూ తమ దగ్గరకు ఏదేని పని నిమిత్తమై వచ్చిన సామాన్య ప్రజల నుంచి,చిన్న,సన్న కారు రైతుల నుంచి తమకు కావలసినంత సొమ్మును ముక్కుపిండి మరీ వసూలు చేస్తూ తమవికృత,నికృష్ట నైజాన్ని చాటుకుంటుండటం తీవ్రహేయమైన విషయం.ఆవిధంగా కొంత మంది ఉద్యోగుల డబ్బు పిచ్చి ఏవిధంగా తయారు అయ్యింది అంటే 'అయ్యా గారికి లంచం ఇస్తేనే కంచం కదిలేది'లాగా,కాస్తో,కూస్తో సామాన్య ప్రజల నుంచి కాసులు గుంజనిదే వారికి ఆ రోజు నిద్రపట్టేలా లేదు అన్నట్లుగా. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని రూపుమాపేందుకు ఒక యుద్ధ ప్రాతిపదికన ఉద్యమిద్దాం.

- బుగ్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా

### వేసవి కాలం..అమూల్యమైన కాలం

ప్రతి సంవత్సరం వచ్చే వేసవి కాలం కేవలం ఎండలు, సెలవులు మాత్రమే కాదు, జీవితాన్ని మరింత ఉపయోగకరంగామలచుకునే ఒక గొప్పఅవకాశం.ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు, పెద్దలు అందరికీ వేసవికాలం విశ్రాంతి, వినోదం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి అనువైన సమయంగా మారుతుంది.ఈసమయాన్ని ఎలా వినియోగించుకుంటామన్నది భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతుంది. చిన్నారుల విషయానికి వస్తే, వేసవి సెలవులు చదువుల ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అయితే ఈసమయాన్ని కేవలం ఆటలకే పరిమితం చేయకుండా, సృజనాత్మకతను పెంపొందించే కార్యక్రమాలకు ఉపయోగిస్తే ఎంతో మేలు జరుగుతుంది. ప్రతిఒక్కరూ తమసమయాన్ని సద్వినియోగం చేసుకుంటేవేసవి కాలం జీవితాన్ని మరింత సార్థకం చేసే కాలంగా మారుతుంది.

- డాక్టర్. వై. సంజీవ కుమార్,హైదరాబాద్

### చలివేంద్రాలు అవసరం

రాష్టంలో ఎండలు ఎక్కువగా ఉన్నాయి. బస్టాండ్, రైల్వే స్టేషన్,దేవాలయం, ఆఫీస్,మార్కెట్, హాస్పిటల్, విద్యా సంస్థలు, పార్క్‌లు ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో చలివెంద్రాలు ఏర్పాటుచేయాలి. యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో చలి వేంద్రాలను ఏర్పాటు చేసి నీటిని అందుబాటులో ఉంచాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### పర్యావరణానికి ముప్పు

మానవ మనుగడలో సాంకేతిక పరిజ్ఞానం భాగమైన వేళ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు పర్యావరణానికి పెను సవాలుగా మారాయి. పాత మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లు, టెలివిజన్ల వంటి పరికరాలు పనికిరాకుండా పోయినప్పుడు అవి ఇ వ్యర్థాలుగా మారుతాయి. భారతదేశంలో ఈ సమస్య తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది.గణాంకాలప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఇవ్యర్థాల ఉత్పత్తిలో అమెరికా, చైనా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉంది. భారతదేశం ఏటా సుమారు 3.2మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోంది. ఇందులో కేవలం పది శాతం మాత్రమే శాస్త్రీయంగా పునర్వినియోగం అవుతోంది. మిగిలిన వ్యర్థాలు అసంఘటిత రంగం చేతుల్లోకి వెళ్లడం వల్ల విషపూరితమైన సీసం, పాదరసం,కాడ్మియం వంటి మూలకాలునేలలోకి, నీటిలోకి చేరుతున్నాయి. దీనివల్ల శ్వాసకోశ వ్యాధులు, నాడీ వ్యవస్థ దెబ్బతినడం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పుష్కరాలకు సన్నద్ధం

రెండువేల ఇరవైఏడులో వచ్చేగోదావరి పుష్కరాలకు ప్రభుత్వం రెడీఅవుతుంది. కుంభమేళాకంటే భారీగా జరపాలని మన మంత్రులు ప్రకటిస్తున్నారు. కుంభమేళాలో వందలాది మంది శవాలు గంగలో కొట్టకపోయాయి. కుంభమేళా జరిగిన ప్రదేశంలోచుట్టూ రెండొందల కిలోమీటర్లుకాలుష్యంతో పనికి రాకుండా పోయింది. అంతకంటే ఎక్కువ జరగాలని ప్రభుత్వ ఉద్దేశ్యమా!ప్రభుత్వం పుష్కరాలను ప్రచారం చెయ్యకూడదు. లక్షలాది మంది ఒకేసారి నీళ్లలో మునిగితే , వాళ్ళ మురికి మొత్తం నీళ్లలో చేరిపోతుంది. ఆ నీటిని పక్కనున్న వారు నోటీలో పోసుకుంటారు. పుష్కరాలలో మునిగితే వచ్చేది పుణ్యం కాదు. అంటురోగాలు.

- నార్నె వెంకట సుబ్బయ్య, ప్రకాశం జిల్లా

### బాల్య వివాహాలను అరికడదాం

ప్రస్తుత రోజుల్లో సమాజంలో బాలబాలికలను చిన్నపటి నుండే చదువుకు దూరంగా ఉంచుతూ పారిశుద్ధ్యా రంగాలలో, ఇతర రంగాలలో చేర్పించి వారి బంగారి భవిష్యత్‌ను కాజేస్తున్నారు.వారి భవిష్యత్‌ను కాపాడాల్సిన భాధ్యత ఎంతైనా ఉంది.వాళ్ళు చదువుకుని ఉన్నత రంగాలలో రాణిస్తేనే కుటుంబాలు బాగుపడతాయి. బాల్యవివాహానాలను అరికట్ట డానికి అందరూ ముందుకు రావాలి.

- మోతె శివకుమార్, రంగారెడ్డిజిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మనవి ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

# యుద్ధాలతో పర్యావరణ విధ్వంసం

**ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం, ప్రధాన సాయుధ ఘర్షణల్లో 60 కంటే ఎక్కువ జీవవైవిధ్య సమృద్ధిగల ప్రాంతాల్లో జరుగుతుండటంతో పర్యావరణ ప్రమాదాలు పెరుగుతున్నాయి. స్థానిక సమాజాలను సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి. యుద్ధ సమయంలో సహజవనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు బలమైన పరిపాలన, అవినీతినిరోధక చర్యలు అవసరం. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి సంస్థల ద్వారా గ్లోబల్ సహకారం పెంపొందించడం ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వం, శాంతిని సాధించవచ్చు.**



డాక్టర్. పి.ఎస్. చారి

తరచుగా వివిధ దేశాల మధ్య జరిగే ప్రాంతీయ యుద్ధాలు బాంబు దాడులు సైనికచర్యల ద్వారా అడవులు, చెరువులు (వెట్‌ల్యాండ్స్), వ్యవసాయ భూములను నాశనం చేసి తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. పేలుళ్లు, రసాయన ఆయుధాల వాడకం గాలి, మట్టి, నీటిలో విషపూరిత పదార్థాలను విడుదల చేసి దీర్ఘకాలిక కాలుష్యానికి దారితీస్తుంది. చమురు లీకులు, ఇంధన నిల్వల దహనం గాలి, సముద్రకాలుష్యాన్ని గణనీయంగా పెంచుతాయి. వన్యప్రాణుల నివాసాలు దెబ్బతిని, జంతువులు వలసవెళ్లాల్సి వస్తుంది లేదా అంతరించిపోవచ్చు. భారీయంత్రాల వినియోగం, భూసొరంగాల వల్ల మట్టి నాణ్యత క్షీణించి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. నీటి వనరులు కలుషితమై మనుషులు, జంతువులకు అనారోగ్యకరంగా మారుతాయి. యుద్ధాలు పర్యావరణ పరిరక్షణ వ్యవస్థలను బలహీనపరచి సహజవనరుల అక్రమ వినియోగానికి దారితీస్తాయి. యుద్ధానంతర పునర్నిర్మాణం ఇప్పటికే నష్టపోయిన పర్యావరణంపై అధిక ఒత్తిడిని కలిగిస్తుంది. యుద్ధసమయంలో పెరిగే హరిత గృహవాయువుల ఉద్గారాలు వాతావరణ మార్పులను మరింత తీవ్రతరం చేస్తాయి. మొదటి, రెండవ ప్రపంచయుద్ధాలు (1914-1918, 1939-1945) విపరీతమైన దీర్ఘకాలిక పర్యావరణ నష్టాన్ని కలిగించాయి. మొదటి ప్రపంచ యుద్ధసమయంలో, నేలలో గోతుల(ట్రెంచ్)యుద్ధాలు మాత్రమే యూరప్‌లో విస్తారమైన భూభాగాలను నాశనంచేశాయి. ఇవి వృక్షసంపదను నాశనం చేసి, మట్టిని గట్టిపరచి, నేలక్షీణత (ఎరోషన్)ను వేగవంతం చేశాయి. అలాగే క్లోరిన్, వంటి రసాయన ఆయుధాల వినియోగం మట్టి, నీటి వ్యవస్థలను విషపూరితం చేసి, భూమిని అనేక సంవత్సరాలపాటు నిరుపయోగంగా మార్చింది. చారిత్రక విశ్లేషణల ప్రకారం, లక్షల హెక్టార్ల అడవులు సైనిక అవసరాల కోసం నరికివేయబడి,నివాస ప్రదేశాలనష్టం, జీవవైవిధ్యం తగ్గుదలకు దారితీశాయి.రెండవ ప్రపంచ యుద్ధంలో, పరిశ్రమల ఆధారిత యుద్ధ విధానాల వల్ల పర్యావరణ నష్టం మరింత పెరిగింది.బాంబుదాడులు యూరప్,ఆసియా అంతటా పర్యావరణ వ్యవస్థలను ధ్వంసం చేశాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం అంచనాల ప్రకారం, యుద్ధాలు పర్యావరణ వ్యవస్థలను భంగం చేసి,నీటి వనరులను కలుషితం చేసి, సహజవనరులను తగ్గిస్తాయి. వీటి ప్రభావాలు తరతరాల పాటుకొనసాగుతాయి.రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో మునిగిపోయిన నౌకలవల్ల సముద్రాలలో 15 మిలియన్ టన్నులకుపైగా చమురు విడుదలై దీర్ఘకాలిక సముద్రకాలుష్యాన్ని కలిగించింది.హిరోషిమా, నాగాసాకిపై అణుబాంబు దాడులు సుమారు4000సి ఉష్ణోగ్రత, వికిరణాన్ని సృష్టించి,వెంటనే వృక్షజాలం జంతుజాలాన్ని నాశనం చేసి, దీర్ఘకాలిక రేడియో ధార్మిక కాలుష్యాన్ని మిగిల్చాయి. సైన్స్‌డైరెక్ట్ పరిశోధనల ఆధారంగా 193 గ్లోబల్కేస్స్టడీల సమీక్ష ప్రకారం, యుద్ధాలు సాధారణంగా అడవుల నాశనం, మట్టిక్షీణత,పర్యావరణ వ్యవస్థల కుప్పకూలుటకు దారితీస్తాయి.అదనంగా, ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమంనివేదికలు ప్రపంచ జీవవైవిధ్య హాట్‌స్పాట్లలో రెండు మూడవవంతు కంటే ఎక్కువప్రాంతాల్లో సాయుధ ఘర్షణలు జరిగినట్లు సూచిస్తూ, సంరక్షణ వ్యవస్థలకు తీవ్రముప్పు ఉందని చెబుతున్నాయి.వివిధ ఖండాల్లో జరిగిన ప్రధాన ప్రాంతీయ యుద్ధాలు విస్తృతస్థాయి పర్యావరణ



నష్టాన్ని కలిగించాయి. ఈ విషయాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకృతి సంరక్షణ కోసం అంతర్జాతీయ సంఘం శాస్త్రీయ జర్నల్స్ నివేదికలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయి. ఆసియాలో, వియత్నాం యుద్ధం (1961-1975) అత్యంత అధ్యయనం చేయబడిన ఉదాహరణలలో ఒకటి. ఈయుద్ధంలో సుమారు 11-20 మిలియన్ గ్యాలన్ల వరకు ఏజెంట్ ఆరెంజ్ వంటి హెర్బిసైడ్లు పిచికారీ చేయబడి,లక్షలహెక్టార్ల అడవులు, మాంగ్రోవ్ అరణ్యాలు,జీవవైవిధ్యాన్ని నాశనం చేశాయి. సుమారు 366 కిలోల వరకు విషపూరిత డయాక్సిన్ విడుదలై, దశాబ్దాల తర్వాత కూడా పర్యావరణంలో నిలిచింది. పరిశోధనలు చూపించిన ప్రకారం, పిచికారీ చేసిన అడవుల్లో పక్షుల జాతులు 24వరకు మాత్రమే ఉండగా,ప్రభావంలేని ప్రాంతాల్లో 150కు పైగాఉన్నాయి. మధ్యప్రాచ్యంలో, 1991గల్ఫ్ యుద్ధం అత్యంత భయంకరమైన పర్యావరణ విపత్తులలో ఒకటిగా నిలిచింది. ఇందులో6-8మిలియన్ బ్యారెళ్ల చమురు ఉద్దేశపూర్వకంగా పర్షియన్ గల్ఫ్‌లోకి విడుదల చేయబడింది. సుమారు 700చమురు బావులను కాల్చివేయడం వల్ల భారీసముద్ర, గాలికాలుష్యం ఏర్పడింది. ఈ ఘటనలు తీరప్రాంత పర్యావరణ వ్యవస్థలు, మత్స్యసంపద, గాలి నాణ్యతను తీవ్రంగా దెబ్బతీశాయి. యూరప్‌లో, 1990ల బాల్కను యుద్ధాల సమయంలో పరిశ్రమలపై బాంబు దాడులు జరిగి, డాన్యూబ్ వంటినదుల్లో విషపూరిత రసాయనాలు చేరి, నీటివనరులు, వ్యవసాయ భూములు కలుషితమయ్యాయి. ఆఫ్రికాలో,సూడాన్,కాంగోవంటి ప్రాంతాల్లో జరిగిన అంతర్గతయుద్ధాలు పరిపాలన బలహీనత కారణంగా అడవుల నాశనం, వన్యప్రాణుల నష్టం, సహజవనరుల అక్రమ వినియోగాన్ని పెంచాయి. ఇటీవలికాలంలో, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం అడవులు, వ్యవసాయ భూములు, నీటి మౌలిక సదుపాయాలను విస్తృతంగా దెబ్బతీసి కాలుష్యాన్ని, హరిత గృహవాయువుల ఉద్గారాలను పెంచింది. నిపుణులు ఈ ప్రభావాలను 'ఎకోసైడ్' (పర్యావరణనాశనం)గా పేర్కొంటున్నారు. అలాగే, పశ్చిమఆసియాలోని ఘర్షణలు నీటి వనరులు, పట్టణపర్యావరణ వ్యవస్థలను ధ్వంసంచేసి పర్యావరణ ఒత్తిడిని మరింత పెంచాయి.ఆహార వ్యవసాయసంస్థ ప్రకారం, ప్రపంచ ఆహారభద్రత లోపంలో 40 కంటే ఎక్కువకు యుద్ధాలు కారణమవుతున్నాయి.ఎందుకంటేవ్యవసాయ భూములు విడిచి పెట్టబడటం లేదా క్షీణించడం జరుగుతుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ నివేదికల ప్రకారం, సుమారు 60 యుద్ధాల్లో నీటివ్యవస్థలు దెబ్బతిని, శుద్ధమైన నీటి అందుబాటును తగ్గించి, జలజీవ వ్యవస్థలకు హాని కలిగిస్తున్నాయి. నివేదికలు సూచిస్తున్నట్లుగా, పర్యావరణ పునరుద్ధరణ చాలా మందగమనంగా జరుగుతుంది లేదా పూర్తిగా జరగదు. కొన్నిపర్యావరణ వ్యవస్థలు తిరిగి పునరుద్ధరించడానికి దశాబ్దాలు లేదా శతాబ్దాలు పడుతుంది. ప్రాంతీయ యుద్ధాల ప్రభావాల నుండి సహజవనరులను రక్షించడానికి అనేక ప్రపంచ సదస్సులు, కార్యక్రమాలు చేపట్టబడ్డాయి.ఐక్యరాజ్యసమితి నిర్వహించిన మానవ పర్యావరణ సదస్సు సాయుధ ఘర్షణలు తీవ్రమైన పర్యావరణ నష్టాన్ని కలిగిస్తాయని మొదట గుర్తించి, గ్లోబల్ చర్యలకు పునాది వేసింది. ఎర్త్‌సమ్మిట్ ద్వారా రూపొందించిన అజెండా 21 సుస్థిరవనరుల నిర్వహణపై దృష్టిపెట్టి, ఘర్షణలు పర్యావరణ వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంది. వరల్డ్ సమ్మిట్ ఆన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ ప్రకారం,1960 తర్వాత జరిగిన ఘర్షణల్లో సుమారు 40 సహజవనరులతో సంబంధం ఉన్నాయని, ఘర్షణలకు గురయ్యే ప్రాంతాల్లో పర్యావరణ వ్యవస్థలను రక్షించాల్సిన అవసరాన్ని పునరుద్ఘాటించింది. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం ప్రకారం, ప్రధాన సాయుధ ఘర్షణల్లో 60 కంటే ఎక్కువ జీవవైవిధ్య సమృద్ధిగలప్రాంతాల్లో జరుగుతుండటంతో పర్యావరణ ప్రమాదాలు పెరుగుతున్నాయి. స్థానిక సమాజాలను సంరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలి.యుద్ధసమయంలో సహజవనరుల అక్రమ వినియోగాన్ని అరికట్టేందుకు బలమైన పరిపాలన, అవినీతినిరోధక చర్యలు అవసరం. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం వంటి సంస్థల ద్వారా గ్లోబల్ సహకారం పెంపొందించడం ద్వారా దీర్ఘకాలిక పర్యావరణ స్థిరత్వం, శాంతిని సాధించవచ్చు. ●

# బెంగాల్ ఫలితం దేశ రాజకీయాలకు కొత్త దారి

తిప్పర్తి శ్రీనివాస్

భారత రాజకీయాల్లో ప్రతి ఎన్నిక ఒక ప్రాంతీయ కథ మాత్రమే కాదు, అది దేశ రాజకీయ దిశను సూచించే సంకేతాల సమాహారం. తాజాగా వెలువడిన బెంగాల్ ఫలితాలు కూడా అలాంటివే. ఎన్నో సంవత్సరాలుగా అజేయ కోటగా నిలిచిన తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యాన్ని సవాల్ చేస్తూ, 'నమోషా' వ్యూహం ఆ కోటను బలంగా కదిలించింది. నరేంద్ర మోడీ, అమిత్ షా ద్వయం చేపట్టిన సమగ్ర వ్యూహం, మైక్రో మేనేజ్‌మెంట్, బలమైన నేరేటివ్ నిర్మాణాలు ఈఫలితాల్లో కీలకపాత్ర పోషించాయి. అయితే ఈ ఫలితాలను కేవలం ఒక పార్టీ విజయం, మరొకటి ఓటమిగా మాత్రమే చూడడం సరిపోదు. ఇది ఒక పెద్ద సామాజిక రాజకీయ మార్పు ప్రతిబింబం. ముఖ్యంగా మమతా బెనర్జీ నాయకత్వంపై వచ్చిన ప్రజాభిప్రాయం, ఆమె విధానాలపై ఉన్న అసంతృప్తి, మార్పు కోసం ప్రజల్లో పెరిగిన ఆకాంక్షలు ఈ తీర్పులో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు కొత్తవి కావు. పరిపాలనా లోపాలు, అవినీతి ఆరోపణలు, స్థానిక స్థాయిలో హింసాత్మక రాజకీయాలు ఇవన్నీ కలిపి ప్రజల్లో విసుగు కలిగించాయి. ముఖ్యంగా సనాతన ధర్మంపై ఆమె పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలు, ఆ భావజాలాన్ని గౌరవించే పెద్ద వర్గాన్ని దూరం చేశాయనే అభిప్రాయం బలపడింది. భారతదేశం వంటి దేశంలో సాంస్కృతిక ఆధ్యాత్మిక విలువలు రాజకీయాల్లో కూడా ప్రభావం చూపుతాయి. ఆ విలువలను విస్మరించడం లేదా విమర్శించడం ప్రజలలో ప్రతికూల ప్రతిస్పందనను రేకెత్తించడం సహజం.ఇక్కడ ప్రశ్న వస్తుంది మమతను ప్రజలు పూర్తిగా తిరస్కరించారా? లేక ఇది ఒక హెచ్చరికా? నిజానికి,



ఈ ఫలితాలు రెండింటి మేళవింపుగా చూడాలి. ప్రజలు పూర్తిగా ఒక నాయకత్వాన్ని తృణీకరించకపోయినా, తమ అసంతృప్తిని స్పష్టంగా వ్యక్తంచేశారు. ఇది ప్రజాస్వామ్యంలో ఆరోగ్యకరమైన పరిణామం.ఓటరు ఎప్పుడూ మౌనంగా ఉండడు. సరైన సమయంలో తన తీర్పును చెబుతాడు. ఇంకా ఒక ముఖ్యఅంశం బిజెపి పెరుగుదల.గతంలో పరిమిత స్థాయిలో ఉన్నపార్టీ, ఈసారి గణనీయమైన స్థాయికి చేరుకుంది. ఇది కేవలం హిందుత్వనేరేటివ్ వల్లనేకాదు, కేంద్రప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, బలమైన నాయకత్వ ప్రతిభకూడా దీనికితోడయ్యాయి. 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' అనే నినాదం బెంగాల్‌లో ఎంతవరకు పనిచేసిందో ఈ ఫలితాలు చూపిస్తున్నాయి. అయితే,ఈ విజయాన్ని కూడా సమతుల్యంగా విశ్లేషించాలి. బెంగాల్ రాజకీయాలు ప్రత్యేకమైనవి. భాష, సంస్కృతి, ప్రాంతీయ గర్వం ఇవి అన్నీ అక్కడి ఓటింగ్ ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. అందు వల్ల, ఒక ఎన్నిక ఫలితంతోనే పూర్తి రాజకీయ మార్పు జరిగిపోయిందని చెప్పడం అతిశయోక్తి అవుతుంది. కానీ ఇది ఒక కీలకమలుపు మాత్రం అనడంలో సందేహం లేదు. మమతా బెనర్జీకి ఈఫలితాలు ఒక స్పష్టమైన సందేశం ఇస్తున్నాయి.పాలనలో పారదర్శకత, ప్రజలతో నేరుగా అనుసంధానం, విభజనాత్మక వ్యాఖ్యలకు దూరంగా ఉండడం అవసరం. అదే సమయంలో, బిజెపికి కూడా ఇదిఒక బాధ్యతను ఇస్తోంది. ప్రజలు ఇచ్చిన ఈ మద్దతును నిలబెట్టుకోవాలంటే, వారు చూపించిన నమ్మకాన్ని నెరవేర్చాలి. బెంగాల్ ఫలితాన్ని ఒక పెద్ద దృక్కోణంలో చూడాలి. ఇది కేవలం ఒక రాష్ట్ర రాజకీయ పరిణామం కాదు, దేశ రాజకీయాల్లో మారుతున్న ధోరణులకు ప్రతిబింబం.ప్రజలుఇకపై కేవలం భావోద్వేగాలతో కాకుండా, పనితీరు, పారదర్శకత, విలువల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి. ●

# సాంకేతిక చేయూతతో కులవృత్తుల అభివృద్ధి

దాడిశెట్టి శ్యామ్ కుమార్

భారతదేశంలో కుల వ్యవస్థ అనేది పూర్వకాలం నుండి వ్యక్తుల సమూహాలు, బ్రతుకుతెరువు కోసం చేసే పనులను బట్టి, వృత్తి ప్రాతిపదికన వ్యవస్థీకృతమైనటువంటి సాంఘిక, సామాజిక శ్రమ జీవన విధానాలకు ప్రతిబింబాలుగా నిలుస్తూ ఉంటాయి. కాలగమనంలో గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో మానవ జీవన శైలికి కావాల్సిన అవసరాలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సమాజంలో అనేక పెనుమార్పులు చోటుచేసుకుంటూ మానవ సహజ సామర్థ్యాలతో పాటు వృత్తి నైపుణ్యాలు వస్తువు ఉత్పత్తిల్లో నూతన విధానాలు గోచరిస్తూ కులవృత్తుల్లో ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలు ఉపయోగించడంవల్ల వస్తు ఉత్పత్తికి సంబంధించినటువంటి పని చేసేవారి సంఖ్య సహజంగా కొంత తగ్గి ఉండవచ్చు. కానీ పూర్తిగా కులవృత్తుల్లోకి సాంకేతిక ఉపకరణాలు అందుబాటులోకి రావడం తక్కువ సమయంలో ఎక్కువ వస్తు ఉత్పత్తులను తయారు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. గ్రామీణ మారుమూల ప్రాంతాల్లోని కులవృత్తుల్లోకి సాంకేతిక విధానాలు రావడం వల్ల సాధారణ కులవృత్తులు చేసే పనివారికి పనులు తగ్గిపోయాయి అనే వాదనలు లేకపోలేదు. దీనికి కారణం కుల వృత్తుల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనులుబాటు ఉన్న వారి దగ్గరే సాంకేతిక ఉపకరణాల వినియోగం నిక్షిప్తమై ఉండడం దాన్ని ఉపయోగించే వ్యవస్థమీద పూర్తి అవగాహన సరిపడా వినియోగం కొంతమంది సాధారణ కులవృత్తుల వారికి లేకపోవడంతో సాంకేతిక ఉపకరణాలు వస్తు ఉత్పత్తులలో కూలీలను గణనీయంగా తగ్గించిఉండవచ్చు.ఈ క్రమంలో సాంకేతిక ఉపకరణాలు అందిపుచ్చుకోలేని వారుకొందరు కులవృత్తి పనులు వదిలేసి వేరేపనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిపోతున్నారు అనే భిన్నఅభిప్రాయాలు తరచూ వినిపిస్తుండడం గమనార్హం.అయితే ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ మొత్తం ప్రపంచాన్ని శాసిస్తుంది అని అనుకోవడం సరైనదేనా కాదా అనే అంశంలో టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినప్పటికీ, కుటీర పరిశ్రమలతో పాటు చేనేత, వడ్రంగి, కుమ్మరి, కమ్మరి, లాంటి అనేకరకాల కులవృత్తులలో ఆధునిక యాంత్రిక టెక్నాలజీ యంత్ర పరికరాలు వినియోగం పెరుగుతున్న జనాభా దృష్ట్యా అవసరమైనదే మానవుడు దాన్ని సరైన రీతిలో వినియోగిస్తే టెక్నాలజీ అవసరం ఉంటుంది. లేకుంటే వినియోగంలోకి రాకుండా పోతుంది కాబట్టి టెక్నాలజీ మానవ నిర్వహణ పద్ధతినిబట్టి ఉంటుంది. కానీ టెక్నాలజీ పూర్తిగామానవుని మీద ఆధిపత్యం చలాయించడం అనేది దాదాపుగా ఉండకపోవచ్చు. ఒకప్పుడు కులవ్యవస్థతో వ్యవస్థీకృతమైన గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో సైతం కులవృత్తులతో నిరంతరం వారికి అనునిత్యం చేతినిండా పని నిండుగా ఉండేది.దీనికి ప్రధాన కారణం అప్పుడు యంత్ర సాంకేతికత విధానం అంతగా



లేకపోవడం ఉత్పత్తి చేసే వస్తువులు చేతులతోనే కాకుండా రకరకాల సాంప్రదాయ పనిముట్లను ఉపయోగించేవారు. కాలక్రమేణా పనిముట్ల వాడకంతోపాటు ఆధునిక సాంకేతికత తోడవడంతో శ్రమ కాస్త తక్కువై వస్తుఉత్పత్తి మరింత సులభతరమైంది. కానీ గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కొందరిలో సాంకేతిక యంత్ర పరికరాల వినియోగం నైపుణ్యాలపై తగినంత పట్టులేకపోవడమే కొంత గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో పనులు కరువైపోయిన పరిస్థితి ఏర్పడి ఉండి ఉండవచ్చు. కానీ కేవలం టెక్నాలజీ కులవృత్తుల్లోకి చొచ్చుకు వచ్చి కులవృత్తుల వారికి తగినంత ఆదరణ కరువైంది అనేభావన కేవలం అపోహ మాత్రమే కావచ్చు. ఏది ఏమైనప్పటికీ సాంకేతికత కూడిన యంత్రపరికరాలు గ్రామీణ మారుమూల ప్రాంతంలోకి రావడం వాటి వినియోగం నైపుణ్యాలను తగినంతగా కులవృత్తుల వారుమరింత అందిపుచ్చుకోవాల్సిన అవసరంఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని కుటీర పరిశ్రమలలో ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలపై గ్రామీణ ప్రజల్లో ప్రతిఒక్కరు అవగాహన నైపుణ్యాలను కలిగే విధంగా ప్రయత్నిస్తే గ్రామీణ ప్రాంతం కుల వృత్తుల్లో కూడా సాంకేతిక యంత్ర పరికరాలు ఉపయోగించే వ్యవస్థమీద ప్రతి ఒక్కరికి పట్టు దొరుకుతుంది. అయితే మారుతున్న కాలానుగుణంగా సమాజంలో వస్తున్న మార్పులకు కొత్త తరం ఆలోచన విధానాలకు అనుగుణంగా ప్రత్యేకమైన కులం వారే నిర్దిష్టమైన పనులు చేయాలనే నియమాలున్నట్టు ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కొన్ని సందర్భాల్లో కనిపించడం లేదు.దీనికికారణం కుల వృత్తుల్లో ఆధునిక సాంకేతికత అభివృద్ధి చెందినట్లు మానవ ఆలోచన విధానాల్లో కూడా పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి కాబోలు.కానీ ఎక్కువశాతం ఒకేమార్గాన్ని కాకుండా ఆయా విషయాల్లో సాధించిన నైపుణ్యాలతో కులాన్ని ప్రాతిపదికగా తీసుకోకుండా సాధ్యమైనంతగా విభిన్నరంగాల్లోకి ఉపాధి అవకాశాల కోసం వెళ్తుండడం సర్వసాధారణంగా గోచరిస్తుంది. ప్రభుత్వాలు కూడా వృత్తి నైపుణ్యాలపై ప్రత్యేక దృష్టి సారించి వృత్తిపరమైన విషయాల్లో వస్తున్న ఆధునిక పోకడలకు అనుగుణంగా టెక్నాలజీపై అవగాహనతోపాటు సరైన నైపుణ్యంతో యంత్ర ఉపకరణాలను వినియోగించే విధానాన్ని కులవృత్తుల వారితోపాటు అందరికీఅందించాలని ఆలోచిస్తుండడం అభినందనీయం.గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కులవృత్తుల వారు వస్తువులు ఉత్పత్తి చేసుకునే క్రమంలో సాంకేతికతను వినియోగించేతీరు అందరికీ సులభతరంగా ఉంటే తప్పనిసరిగా గ్రామీణవ్యవస్థలో కూడా ప్రతి ఒకరికి చేతినిండా పని తప్పనిసరిగా ఉంటుందేమో. కాబట్టి టెక్నాలజీ కేవలం మానవుని సహాయకారిగా ఉండి శ్రమను తగ్గిస్తుంది తప్ప కులవృత్తులను శాసించే విధంగా మాత్రం ఉండదేమో. అయితే ఆధునిక టెక్నాలజీ పెరుగుతున్న మానవ అవసరాలకు ఉపయోగకరమైనది కానీ టెక్నాలజీ కుల వృత్తుల పనులలో కొంత మానవ భాగస్వామ్యాన్ని తగ్గించాయి తప్ప మొత్తానికే మానవ ప్రమేయం లేకుండా టెక్నాలజీ వినియోగం అనేది సాధ్యం కాదు అని అనిపిస్తుంది. ఈ క్రమంలో రాబోవు కాలాల్లో పూర్తిస్థాయిలో మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వృత్తిలో వస్తున్న ఆధునిక యాంత్రిక సాంకేతిక ఉపకరణాల వినియోగం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనే తిరిగి అనేక ఉపాధి అవకాశాలకు ఆస్కారం ఉంటుంది. తద్వారా విభిన్న రకాల కుల వృత్తుల వారికి ఆర్థిక స్వావలంబన దిశగా సామాజిక స్థితిగతులు మెరుగుపడతాయని ఆశించవచ్చు. ●

ong-5_ong-5.qxd 5/6/2026 11:33 PM Page 1



## ఈనెల 8న ఒంగోలులో జాబ్ మేళా

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒగోలులోని జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈ నెల 8వ తేదీన భారీ జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రమాదేవి తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ వరకు విద్యార్హత కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. వివిధ ప్రైవేట్ సంస్థలు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నాయని చెప్పారు. ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి కోరారు.

## విద్యకు పేదరికం అడ్డుకారాదు అనేది రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

### - తాలీం ఏ హునర్ పోస్టర్ ఆవిష్కరణ

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**



రాష్ట్రంలో పేద ముస్లిం విద్యార్థులకు నాణ్యమైన కార్పొరేట్ విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "తాలీంఏహునర్" టాలెంట్ టెస్ట్ కార్యక్రమం పోస్టర్‌ను బుధవారం ఒంగోలులో ఆవిష్కరించారు. స్థానిక మీడియా కెమెరామెన్ అసోసియేషన్ భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర నాయకులు పఠాన్ హనీఫ్ ఖాన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేద ముస్లిం విద్యార్థులకు ఉచిత ఇంటర్మీడియట్ విద్య అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పదో తరగతిలో 450కి పైగా మార్కులు సాధించి తెల్ల రేషన్ కార్డు కలిగిన విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్‌కు అర్హులని చెప్పారు. ఎంపికైన వారికి కార్పొరేట్ కళాశాలల్లో పూర్తి ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు ఐఐటీజేఈఈ, నీట్, ఎంసెట్ శిక్షణ, హాస్టల్, భోజనం, పుస్తకాలు ఉచితంగా అందజేయనున్నట్లు వివరించారు. సమావేశంలో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ షేక్ సాదిక్, మైనారిటీ సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ టి.సుధాకర్, తెదేపా నాయకులు షేక్ అజీమున్నీసా, షేక్ కాలేషా బాబు, షేక్ జమీల్ అహ్మద్, పఠాన్ నజీర్ ఖాన్, షేక్ బషీర్ పాల్గొన్నారు.

## ఒంగోలు యాక్సిస్ బ్యాంక్ గోల్డ్‌లోన్ మోసం కలకలం

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**



ఒంగోలులోని యాక్సిస్ బ్యాంక్ శాఖలో గోల్డ్ లోన్ పేరుతో భారీ మోసం జరిగిందన్న ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి. ఒంగోలు కి చెందిన రామచంద్ర బాలసుబ్రహ్మణ్యం కుటుంబ అవసరాల కోసం మార్చి 23న 67 గ్రాముల బంగారాన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి రుణం తీసుకున్నారు. గడువు ముగిసిన తరువాత ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా బ్యాంకు అధికారులు బంగారాన్ని నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థ ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వద్ద"నాగరాజు" పేరుతో మళ్లీ తాకట్టు పెట్టినట్లు బాధితుడు ఆరోపించారు. తన బంగారం గురించి అడగగా ఇప్పటికే వేలం జరిగిందని, ఇక ఫైనాన్స్ సంస్థతో మాట్లాడుకోవాలని బ్యాంకు మేనేజర్ నిర్లక్ష్యంగా చెప్పినట్లు తెలిపారు. మొదట రూ.7.85 లక్షలు చెల్లించాలని, తరువాత రూ.3 లక్షలు, చివరకు రూ.4.85 లక్షలు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే అధికంగా 2 శాతం వడ్డీ వసూలు చేస్తూ వినియోగదారులను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసిన తర్వాత తనకు బెదిరింపులు వస్తున్నాయని బాధితుడు వెల్లడించారు. దళిత నాయకుడు నీలం నాగేంద్రతో పాటు పలు ప్రజాసంఘాల నాయకులు బాధితుడికి మద్దతుగా నిలిచి, ఘటనలో సంబంధం ఉన్న బ్యాంకు మేనేజర్ మరియు సిబ్బందిని వెంటనే అరెస్టు చేయాలని దళిత సంఘాల నాయకుడు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. అలాగే రిజర్వ్ బ్యాంక్ అధికారులకు ఫిర్యాదు చేసి యాక్సిస్ బ్యాంక్ లైసెన్స్ రద్దు చేయాలని కోరుతున్నారు. బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ మరియు లీడ్ బ్యాంక్ కార్యాలయం ఎదుట త్వరలో ధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## పంచాయతీలో పారిశుధ్యం కోసమే స్వచ్ఛపదం కార్యక్రమం

**కొండపి, మే 6, ప్రభాతవార్త**



పంచాయతీలో పారిశుధ్య పనులు నిర్వహించుకోవడానికి ప్రభుత్వం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీవో రామాంజనేయులు అన్నారు బుధవారం మండలంలోని ఉప్పలపాడు చోడవర పెరిదేపి పంచాయతీల్లో పారిశుద్ధ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. రహదారుల ఇరువైపులా, చెత్త కుప్పలు పేడ దిబ్బలు శుభ్రం చేయడం ద్వారా ప్రజారోగ్యాన్ని పెంచే ఒక "ప్రజా ఉద్యమం". స్వచ్ఛ పదం ముఖ్య ఉద్దేశ్యాలు అని అన్నారు నిర్ణీత సమయం: ప్రతి బుధవారం "స్వచ్ఛ పదం రోజు"గా పాటిస్తూ పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి అని తెలిపారు .లక్ష్యాలు: గ్రామాలు, ప్రధాన రహదారులు, ఇంటర్నల్ రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త కుప్పలను, క్లీన్ చేయడం.నిర్వహణ: పారిశుద్ధ్య కార్మికులు, సమన్వయంతో గ్రామ స్థాయి నుంచి మండలం వరకు కార్యక్రమం అమలు చేయాలని పరిశుభ్రమైన గ్రామాలుగా , వ్యాధుల నివారణ, మరియు ఆరోగ్యవంతమైన ప్రజల భాగస్వామ్యం గా పంచాయతి సిబ్బంది ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కళ్యాణ సుందరం అశోక్ రిసోర్స్ పర్సన్స్ గ్రీన్ అంబాసిడర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనగనన పనితీరుపై తాహసీల్దార్ ఆకస్మిక తనిఖీ

**జె.పంగులూరు మే 6 ప్రభాతవార్త**



మండలంలో ఇండ్ల గణన చేస్తున్న ఎన్యూమరేటర్ లు సకాలంలో సక్రమంగా తమ విధులను నిర్వహించాలని మండలం ఛార్జ్ ఆఫీసర్ పి.సింగరావు అన్నారు. మండలంలో హౌస్ లిస్టింగ్ బ్లాక్ నంబర్ 0047 లో విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్ లు పనితీరును మండలం ఛార్జ్ ఆఫీసర్ పి.సింగరావు మరియు అడిషనల్ సెన్సస్ జార్జ్ ఆఫీసర్ కె.స్వరూప రాణి సంయుక్తంగా ఆకస్మికంగా తనిఖీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల చార్జి ఆఫీసర్ పి.సింగారావు మాట్లాడుతూ ఇండ్ల గణన చేస్తున్న ఎన్యూమరేటర్ లు సరిగా సెన్సస్ నెంబర్ లు ఇస్తున్నారా లేదా అని లేఅవుట్ మ్యాప్ ఏవిధంగా గీశారు, లేఔట్ మ్యాప్ ప్రకారం గణన నిర్వహిస్తున్నారా లేదా అని తనిఖీ నిర్వహించారు. మండలం లో 73 బ్లాక్ లలో 71 మంది ఎన్యూమరేటర్లు ఇండ్ల గణన చేస్తున్నారని ప్రజలందరూ ఇంటి దగ్గరే ఉండి ఇండ్ల గణన లో సిబ్బందికి సహకరించాలని వారి వివరములు నమోదు చేసుకోవాలని ఛార్జ్ ఆఫీసర్ పి. సింగారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె. సుమంత్, వీఆర్వో చింపరావు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శిరీష పాల్గొన్నారు.

## స్వచ్ఛపదం కార్యక్రమంతోనే గ్రామాలు పరిశుభ్రం : ఎంపీడీవో

**జె. పంగులూరు మే 6 ప్రభాతవార్త**



మన గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నా ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు తమ వంతు బాధ్యతగా స్వచ్ఛ పదం కార్యక్రమానికి తోడ్పడాలని ఎంపీడీవో కె. స్వరూప రాణి అన్నారు. జిల్లా కమిషనర్ పంచాయతీ రాజ్ మరియు గ్రామాభివృద్ధి వారి ఆదేశాల మేరకు మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో మండల ఎంపీడీవో కె. స్వరూప రాణి ఆదేశాలతో స్వచ్ఛ పదం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్వచ్ఛ పదం లో కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కె. స్వరూప రాణి మాట్లాడుతూ మండలంలోని 21 గ్రామాల పంచాయతీలలో ప్రధాన రహదారుల నుండి కనెక్టివిటీ మరియు ఉన్నలింకు రోడ్లు వెంబడి ఉన్న చెత్త కుప్పలు, చెదారాన్ని పారిశుద్ధ్య కార్మికులు తొలగించి బీజింగ్ చల్లారు. పంగులూరు గ్రామపంచాయతీలో స్వచ్ఛ పదం కార్యక్రమంలో ఎంపీడీవో కె.స్వరూప రాణి, డిప్యూటీ ఎంపీడీవో కె. సుమంత్, పంచాయతీ కార్యదర్శి ఎం శిరీష పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**

ఒంగోలు తాలూకా పరిధిలోని పెళ్లూరు గ్రామంలో టాస్క్ ఫోర్స్ సీఐ భీమా నాయక్ పర్యవేక్షణలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ఐ మహబూబ్ బాషా, ఈగల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు కలిసి గ్రామస్తులకు గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. గంజాయి వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, యువత మానసికంగా, శారీరకంగా దెబ్బతింటుందని తెలిపారు. వ్యసనాలకు బానిసైన వారు కుటుంబాలకు, సమాజానికి భారంగా మారే పరిస్థితులు ఏర్పడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మహబూబ్ బాషా మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, నిల్వ, అమ్మకం, సాగు వంటి కార్యకలాపాలు చట్టరీత్యా తీవ్రమైన నేరాలని హెచ్చరించారు. ఇటువంటి కేసుల్లో కఠిన శిక్షలు తప్పవని స్పష్టం చేశారు. గ్రామస్తులు పాల్గొని పోలీసుల సూచనలు వినిపించారు.




ప్రకాశం

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త


## క్విస్ ఉపాధ్యాయుడు సైదులుకి డాక్టరేట్: అభినందించిన యాజమాన్యం

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేస్తున్న ఇనమనమెళ్లూరి సైదులు డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని సవిత విశ్వవిద్యాలయంలో పీహెచ్ డీ పూర్తి చేశారు." డిజైన్ ఆఫ్ హై ఎఫీషియెంట్ వీఎల్ ఎస్ ఐ బేస్డ్ కంటెంట్ అడ్రసబుల్ మెమొరి ఫర్ స్టోరేజ్ అప్లికేషన్స్" అనే అంశంపై డాక్టర్ రాధిక భాస్కర్ గైడ్ షిప్‌లో రిసెర్చ్ చేసి డాక్టరేట్ అందుకున్నారు. వీఎల్ ఎస్ ఐ ద్వారా తక్కువ పవర్‌తో హై స్పీడ్‌తో క్యామ్ పనిచేసేలా ఈ రిసెర్చ్ నిర్వహించారు. డాక్టరేట్ అందుకున్న సైదులును క్విస్ కళాశాల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి, ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ రఫి తదితరులు అభినందించారు.

# సొరంగం నుండి టన్నల్ బోరింగ్ మిషన్ బయటకు తీస్తేనే కృష్ణా జలాలు

### - జగన్‌మోహన్‌రెడ్డి మోసాన్ని బయటపెట్టిన మంత్రి నిమ్మల రామానాయుడు

**పెద్దదోర్నాల, మే 6, ప్రభాతవార్త**

వెలిగొండ ప్రాజెక్టుపై జగన్నాటకం బయటపడింది. వెలిగొండ ప్రాజెక్టు రెండో సొరంగంలో ఇరుక్కుపోయిన టన్నల్ బోరింగ్ మిషన్‌ను బయటకు తీయకుండా వదిలేయడం వల్ల ప్రాజెక్టు పనులకు ఆటంకం ఒక కారణం కాగా టన్నెల్ బోరింగ్ మిషన్‌కు హైకోర్టు సమస్య మరో కారణం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి వెలిగొండ ప్రాజెక్టు పనులు వేగవంతం చేసుకుంటూ ఒక వైపు ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ పనులు, మరో వైపు సొరంగం పనులు చేయిస్తూ, కృషి చేయడం జరుగుతుంది. టన్నెల్లో ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ మిషన్ బయటకు తీస్తేనే జలాలు అందుతాయి. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం రాత్రంతా వెలిగొండ ప్రాజెక్టు సొరంగంలో ఉండి పనులు పరిశీలించారు. అక్కడ ఇరుక్కుపోయిన టన్నల్ బోరింగ్ మిషన్‌ను చూపిస్తూ గత ప్రభుత్వ పాలనలో పనులు ఎంత నిర్లక్ష్యంగా జరిగాయో కళ్ళకు కట్టినట్లు వివరించారు. ఈ యంత్రాన్ని బయటకు తీయకపోతే కృష్ణా నది నుండి జలాలను వెలిగొండకు తరలించడం వీలుపడదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అదికారులకు, ఏజెన్సీ సంస్థకు నిర్ణీత గడువులను విధించి యుద్ద ప్రాతిపదికతో పనులు చేయిస్తున్నామని, హైకోర్టు అనుమతి వచ్చినందున యంత్రాన్ని టయటికి తీసే చర్యలు వెంటనే చేపట్టమని అధికారులను, ఏజెన్సీని మంత్రి ఆదేశించారు. ఇదే సందర్భంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై మంత్రి విమర్శలు గుప్పించారు.





కీలకమైన దశలో పనులను నిలిపివేయడం వల్ల ప్రజలకు అన్యాయం జరిగిందని, రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇది కేవలం ఆలస్యం కాదు, మోసం, దగా అని వ్యాఖ్యానించారు. రెండో సొరంగంలో టీబీఎం ఇరుక్కుపోయిన 30 మీటర్ల ప్రాంతంలో మూడు చోట్ల పెచ్చులూడి క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికి పనులు పరుగులెత్తిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా సొరంగం కూలిపోయి విషాదం నెలకొన్న పరిస్థితులు మనం చూశాం. కానీ వెలిగొండ ప్రాజెక్టులో మాత్రం క్లిష్ట పరిస్థితుల సమయంలో జగన్‌మోహన్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు పనులను గాలికి వదిలేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 2 22 నెలలో హెడ్ రెగ్యులేటర్ పనులు, రిటైనింగ్ కాంక్రీట్ పనులు, సొరంగం పనులు చేసుకుంటూ వస్తున్నాం. టన్నెల్ బోరింగ్ మిషన్ 175 మీటర్ల పొడవు ఉంది. సొరంగం వ్యాసార్థం 9.5 మీటర్లు ఉంది. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో టన్నెల్ బోరింగ్ మిషన్‌ను బయటకు తెచ్చే ప్రయత్నం చేయలేదు. టీబీఎంను బయటకు తీయకూడదని కోర్టుకు వేస్తే కోర్టు కేసు కూడా కొట్టేయించలేకపోయారు. మూడు వేల కోట్ల రూపాయల పైచిలుకు పనులన్నీ చేయకుండానే ప్రాజెక్టు పూర్తయిందని జాతికి అంకితం అంటూ ప్రజలను మోసం చేశారని, ఈ జగన్నాటకానికి నిదర్శనం టన్నెల్లో 12వ కిలోమీటర్ల వద్ద ఇరుక్కుపోయిన టన్నెల్ బోరింగ్ మిషనే నిదర్శనమని చూపించారు. టన్నెల్ బోరింగ్ మిషన్‌ను బయటకు తీయాలంటే నాలుగు నెలలు పడుతుందని ఇంజనీరింగ్ అధికారులు తెలుపుతున్నారు. ఇంకా కుదించి త్వరలో డిస్మెండెల్ చేసి వెలికి తీసేందుకు ప్రయత్నాలు చేయమని అధికారులతో చర్చిస్తున్నామని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు.

## వేసవిలో ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ కిట్లు అందజేసిన ఎస్పీ

**ఒంగోలు క్రైమ్. ప్రభాతవార్త**



వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య రక్షణకు ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ట్రాఫిక్ సిబ్బందికి సమ్మర్ వెల్ఫేర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో ఎండ తీవ్రత నుంచి రక్షణ కలిగించే హ్యాట్లు, సన్ గ్లాసులు, ఓఆర్ఎస్ఎల్ ప్యాకెట్లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది ప్రతిరోజూ మండుటెండల్లో దుమ్ము, ధూళిని లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారని, అందువల్ల వారు ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సమ్మర్ కిట్లు అందజేసిన ఎస్పీకి ట్రాఫిక్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ హాజరత్తయ్య, ఎస్సైలు కోటయ్య, శ్రీనివాసులు, మాల్యాద్రి, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## దంచి కొట్టిన వాన..అన్నదాతల ఉరుకులు పరుగులు

**బల్లికురవ మే 6 (ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన బల్లికురవలో బుధవారం ఉదయం వరుణ దేవుడు విరుచుకుపడ్డాడు. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన భారీ వర్షం ఆరున్నర గంటల వరకు కొనసాగింది. ఈ కొద్దిపాటి వర్షానికి నాలుగు రోడ్ల కూడలి లోని సైడ్ డ్రైన్లు పొంగిపొర్లాయి. కాలువల లోని మురుగునీటి వ్యర్థాలు మొత్తం నాలుగు రోడ్ల కూడలి పైకి చేరి దుర్గంధం వెదజల్లింది. హోటల్ వ్యర్థాలు, చికెన్ దుకాణాల వ్యర్థాలు, నివాస సముదాయాల వ్యర్థాలు, ముందుకు కదిలే దారి లేక రహదారిపైనే ప్రవహిస్తూ ప్రజల సహనాన్ని పరీక్షిస్తుంటాయి. ఈదుర్గంధం చీడనుండి మండల కేంద్రానికి విముక్తి కలిగించేందుకు ఐదు నెలల క్రితం ఆర్భాటంగా శంకుస్థాపన చేసిన, వాస్తవ పరిస్థితులలో ఏ మాత్రం మార్పు లేదు. శిలాఫలకమాత్రం వెక్కిరిస్తూ కనిపిస్తుంది. ఈ స్థితిలో అరగంట వర్షానికి కూడలి మొత్తం అతలాకుతలమైంది. ఇదే పరిస్థితి కొనసాగితే రానున్న రోజులలో తొలకరి వర్షాలకే ప్రజలకు ఇక్కట్లు తప్పవు. కల్లాలలో మొక్కజొన్న, ధాన్యం, ఆరబెట్టిన రైతుల పరిస్థితి ఉరుకులు పరుగులు పట్టక తప్పనిస్థితి.

## సబ్సిడీపై ఇచ్చే పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలి

**ఉలవపాడు, మే 6, ప్రభాతవార్త**



వ్యవసాయ శాఖ నుండి ప్రభుత్వం ద్వారా ఎస్సీ, ఎస్టీ, సన్న ,చిన్న కారు రైతులకు మరియు మహిళలకు 50 రాయితీ ఇతర రైతులకు 40 శాతం రాయితీపై ఇస్తున్న పనిముట్లను మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉలవపాడు మండల వ్యవసాయాధికారి డి విజయకుమార్ ఒక ప్రకటనలో కోరారు. పనిముట్ల కొరకు దరఖాస్తు చేసుకోదలచిన రైతులు ఆన్లైన్లో గాని రైతు సేవా కేంద్రాలలో గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. వ్యవసాయ భూమి ఉన్న రైతులు మరియు సిసిఆర్సి పొందిన కవులు రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మూడు సంవత్సరాలలో మూడు సీజన్లలో పంట నమోదు చేసుకున్న రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలియజేశారు. లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేస్తారని, ఒక కుటుంబానికి ఒక యంత్రం మాత్రమే పొందవచ్చు అన్నారు. వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు ఈనెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## వైభవంగా టిడిపి కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ

### - పాల్గొన్న మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**





ఒంగోలు నగరంలోని భాగ్యనగర్ పరిధి 19వ డివిజన్ మామిడిపాలెం ప్రాంతంలో ఏసీబీ కార్యాలయ సమీపం నందు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయ నిర్మాణానికి ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం లీజుకు కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో ఈ నిర్మాణాన్ని చేపడుతున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి, ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు నూక సాని బాలాజీ, రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ,ఎర్రగొండపాలెం ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి, పిడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ విభాగాల నాయకులు, వేలాది మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరయ్యారు. కార్యక్రమ ప్రాంగణం పార్టీ జెండాలతో కళకళలాడింది. నాయకులకు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పాలనను సమర్థవంతంగా అమలు చేయగలిగేది తెలుగుదేశం పార్టీయేనని అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపీ 43 ఏళ్ల చరిత్రలో సొంత శాశ్వత భవన నిర్మాణం ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 25 పార్లమెంట్ కార్యాలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఇప్పటికే 11 ప్రాంతాల్లో పనులు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. ఈ నిర్మాణాలన్నీ తెలుగుదేశం ట్రస్ట్ నిధులతో చేపడుతున్నామని చెప్పారు. వచ్చే సంక్రాంతి నాటికి ఒంగోలు కార్యాలయ నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం నిర్వహించే లక్ష్యంతో పనులు వేగంగా కొనసాగనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు నగర అభివృద్ధితో పాటు రాజకీయంగా కూడా పార్టీ బలోపేతానికి ఈ కార్యాలయం కీలకంగా మారుతుందని అన్నారు. ఆధునిక సౌకర్యాలతో హైటెక్ భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఆరు నెలల్లో నిర్మాణం పూర్తి చేసి 2027 జనవరిలో సంక్రాంతి సందర్భంగా ప్రారంభోత్సవం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమం అనంతరం నాయకులు భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. భారీ సంఖ్యలో పాల్గొన్న కార్యకర్తలు నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.

# ఒంగోలు మినీ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

### - జిల్లాలో 55 క్యాంపుల నిర్వహణ.. ప్రారంభించిన శాప్ ఛైర్మన్ రవి నాయుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు మినీ స్టేడియంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి శాప్ ఛైర్మన్ రవి నాయుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఏఎంసీ ఛైర్మన్ రాసిగండ్ల వెంకట్రావు, ఒంగోలు టౌన్ పార్టీ అధ్యక్షుడు బండారు మదన్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి రాజేశ్వరి, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, పీడీలు, పీఈటీలు, విద్యార్థి క్రీడాకారులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ క్రీడలు పిల్లల ఆరోగ్యానికి, భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. కేవలం చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనే పిల్లలు శారీరకంగా, మానసికంగా మరింత చురుకుగా ఉంటారని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన సర్వేలో యోగా, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో పాల్గొన్న విద్యార్థుల్లో అసాధారణ మార్పులు కనిపించాయని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు క్రీడలను ప్రత్యేకంగా ప్రోత్సహిస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహకాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 450కు పైగా మండలాల్లో 1402 సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నామని, ఒంగోలు జిల్లాలోనే 55 క్యాంపులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రతి క్రీడా విభాగానికి సామగ్రి





కొనుగోలు, నిర్వహణ, ఆహారం కోసం రూ.10 వేల చొప్పున ప్రభుత్వం కేటాయిస్తోందని తెలిపారు. స్థానిక దాతలు కూడా పిల్లలకు గుడ్లు, చిక్కీలు, పోషకాహారం అందించాలని కోరారు. "క్రీడా యాప్" ద్వారా విద్యార్థుల శిక్షణ వివరాలు నమోదు చేసి సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన "ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో రూ.119 కోట్ల అవినీతి జరిగిందని, దీనిపై విజిలెన్స్ నివేదికను సీఎం, డీజీపీకి అందజేసినట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మీడియా ప్రతినిధులకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల పరిధిలోని బ్యాడ్మింటన్ కోర్టులు, స్విమ్మింగ్ పూల్ వంటి సౌకర్యాలు ఉచితంగా అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ ఒంగోలు మినీ స్టేడియం అభివృద్ధికి రూ.2.30 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. కుప్పోలులో 10 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం, 5 ఎకరాల్లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఏడాది లోపే ఈ ప్రాజెక్టులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో చెస్, క్రికెట్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ సహా 19 రకాల ఇండోర్, అవుట్‌డోర్ క్రీడల్లో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రవినాయుడు, దామచర్ల జనార్దన్ స్వయంగా క్రీడాకారులతో కలిసి ఫుట్బాల్, బాస్కెట్బాల్ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించారు

# మాజీ ముఖ్యమంత్రి నాదెళ్ల భాస్కరరావుకు

## నివాళులర్పించిన ఎమ్మెల్యే విజయ్ కుమార్



**సంతనూతలపాడు, మే 6, ప్రభాతవార్త**

హైదరాబాద్‌లో బుధవారం నాడు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తండ్రి ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుకు సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ ఘన నివాళులర్పించారు. మొదటి ఎమ్మెల్యే విజయ్ కుమార్ మంత్రి భాస్కరరావును కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి అనంతరం మాజీ సీఎం నాదెండ్ల భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## విద్యార్థులు పుస్తక పఠనం పట్ల మక్కువ చూపాలి



**సంతనూతలపాడు, మే 6, ప్రభాతవార్త**

విద్యార్థులు ముఖ్యంగా పుస్తక పఠకం పట్ల మరింత మక్కువ చూపాలని సంతనూతలపాడు మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఏ.కరుణాకరరావు కోరారు. సంతనూతలపాడులోని గ్రంధాలయంలో 8వ రోజు జరుగుతున్న వేసవి విజ్ఞాన తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై అనంతరం ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గ్రంధపాలకులు కే.సత్యనారాయణ అధ్యక్షత వహించారు. పుస్తక పఠనం ప్రాముఖ్యతపై డాక్టర్ కరుణాకరరావు విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటి సాధనకు నడుంబిగించాలన్నారు. విద్యార్థులు గ్రంధాలయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగపరుచుకోవాలని డాక్టర్ కరుణారరావు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆయుష్ విభాగం తరుపున చవన ప్రాశ, కుసుమాంగ్ రసాయనం లేహ్యాలను పంపిణీ చేశారు. ఆయుర్వేద హాస్పిటల్ ప్రతినిధి పి.సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని పరిశీలించిన జడ్పీసీఈఓ చిరంజీవి



**సంతనూతలపాడు(మద్దిపాడు, మే 6, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం అన్నంగి గ్రామంలో బుధవారం నాడు స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా స్థానిక మెయిన్‌రోడ్డులో శానిటేషన్ పక్రియను జడ్పీ సీఈఓ చిరంజీవి పరిశీలించారు. స్వచ్ఛ పథంలో భాగంగా శానిటేషన్ చేపట్టిన ఆయా వాడలను సీఈఓ చిరంజీవి పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. తదుపరి స్థానిక అంగన్‌వాడీ కేంద్రంను ఆయన పరిశీలించారు. కిశోరి వికాసం వేసవి సెలవులు శిక్షణా తరగతులపై ఆయన సమీక్షించారు. అనంతరం ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని జడ్పీ సీఈఓ చిరంజీవి పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎంపీడీవో డీఎస్‌వీ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో(జీఎస్‌డబ్ల్యూఎస్ ఆఫీసర్) హరిప్రసాద్, అన్నంగి పంచాయతీ అభివృద్ధి అధికారి సాగర్, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలి




**సంతనూతలపాడు, మే 6, ప్రభాతవార్త**

వేసవి కాలంలో సంతనూతలపాడు మండలంలో ముఖ్యంగా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు కోరారు. వేసవి సెలవుల్లో పిల్లలు ఈత కోసం కాలువలు, చెరువులు, నీటి కుంటలకు వెళ్లకుండా తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వృద్దులు ఇంటి వద్దనే ఉండాలన్నారు. దొంగతనాలను దృష్టిలో పెట్టుకుని రాత్రి వేళల్లో గృహస్తులు ఆరు బయట కాకుండా ఇళ్లలోనే నిద్రించాలని సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు కోరారు. వేసవిలో ప్రజలు ఊర్లకు వెళ్లే ముందు తమ విలువైన వస్తువులు బ్యాంకు లాకర్లో పెట్టుకోవాలన్నారు. అంతే కాకుండా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. ప్రజలు అన్నింటిపై ముందస్తుగా తగు జాగ్రత్తలు పాటించాలని సబ్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌బాబు పేర్కొన్నారు.

# కిశోరి వికాసంపై ర్యాలీ అవగాహన



**సంతనూతలపాడు, మే 6, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని వడ్డెరపాలెం అంగన్‌వాడీ కేంద్రం వద్ద బుధవారం నాడు కిశోరి వికాసం వేసవి సెలవుల శిక్షణా తరగతులు కార్యక్రమాలపై ర్యాలీ, అంగాహనకార్యక్రమంను నిర్వహించారు. ఎంపీడీవో డి.సురేష్‌బాబు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జీవన నైపుణ్యాలు, ఆరోగ్య మేళా తదితర కార్యక్రమాలపై ఎంపీడీవో సురేష్‌బాబు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. బాల బాలికలు, తల్లిదండ్రులు ముఖ్యంగా కిశోరి వికాసం పట్ల తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ డి.సావిత్రి అధ్యక్షత వహించారు. మండల వెలుగు ఏపీఎం టి.బాబురావు, స్థానిక అంగన్‌శాడీ కేంద్రం టీచర్ వివి పద్మావతి, వీఓఏలు, బాలబాలికలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# టంగుటూరులో కిశోరి వికాసం కార్యక్రమం



**టంగుటూరు, మే 6, ప్రభాతవార్త**

ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో టంగుటూరులో కిశోరి వికాసం- వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీవెస్ ప్రాజెక్టు అధికారిణి వై.అంజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 11-18 సంవత్సరాల బాల బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలకు కిశోరి వికాసంలో నేటి అంశాలపైన అవగాహన జరిపారు. బాల బాలికలకు జీవన నైపుణ్యాలపైన అవగాహన జరిపారు. బాల బాలికలకు జీవన నైపుణ్యాలు, స్వీయ అవగాహనపై కొన్ని విషయాలను తెలియజేశారు. సీడీపీవో వై.అంజమ్మ మాట్లాడుతూ జీవితంలో ఎదుర్కొన్న సమస్యలను సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొనడానికి, సామాజికంగా వ్యక్తిగతంగా విజయవంతం కావడానికి అనుకూలమైన ప్రవర్తనను గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధికారి, జడ్పీసీఈఓ , ఎంపీడీవో, ఎంఈఓ, డీసీపీఓ, డీఆర్‌ఏడీ మండల అధికారి, స్థానిక పోలీసు స్టేషన్ రైటర్ పాల్గొని బాల బాలికలకు కిశోరి వికాసం కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్, స్థానిక అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు



**టంగుటూరు, మే 6, ప్రభాతవార్త**

టంగుటూరు శాఖా గ్రంధాలయంలో బుధవారం వేసవి విజ్ఞాన తరగతులు బుధవారం గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధన్‌రాజు ఆధ్వర్యంలో జరిగాయి. జనరల్ నాలెడ్జ్ బుక్స్ చదివి విజ్ఞానం పెంచే రీతిగా క్వశ్చన్స్ వేసవి ఎక్కువ సమాధానాలు చెప్పిన వారికి బహుమతి ప్రకటించడం జరిగింది. అనంతరం పేజీ రీడింగ్ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రకటించారు. వీరందరికి బహుమతులు ముగింపు సభలో అందజేస్తారన్నారు. పిల్లలను వేసవి విజ్ఞాన తరగతులకు పంపాలని గ్రామస్తులను కోరారు.

## నలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు



**టంగుటూరు, మే 6, ప్రభాతవార్త**

మండలంలోని ఆలకూరపాడు గ్రామ శివారులోని చిల్లచెట్లలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం రావడంతో ఎస్సై ఐవీ నాగమల్లేశ్వరరావు తన సిబ్బందితో కలిసి బుధవారం దాడి చేశారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద రూ.5888 నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న బొల్లా దంపతులు



**పామూరు, మే 6, ప్రభాతవార్త**

పీసీపల్లి టీడీపీ మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య కుమార్తె వివాహ వేడుకలో పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు దంపతులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నమోదు విజయవంతం చేయండి : సిడిపిఓ మహిత



**రాచర్ల, మే 6,ప్రభాతవార్త**

మూడేళ్ల చిన్నారులను అంగన్వాడిలో చేర్చుకునే నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గిద్దలూరు ఐసిడిఎస్ సిడిపిఓ మహిత అన్నారు. రాచర్ల ఎస్పీజీ అంగన్వాడి కేంద్రంలో చిన్నారుల నమోదు, అంగన్వాడీల్లో ఐదేళ్లు పూర్తి చేసుకుని స్కూల్‌కు వెళ్ళుటకు సిద్ధంగా ఉన్న చిన్నారులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని బుధవారం ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మహిత మాట్లాడుతూ పిల్లల స్థాయిని అంచనా వేసి వాళ్ల స్థాయిలకు తగ్గట్లు గ్రేడ్లను ఇచ్చి విద్యారంభ సర్టిఫికెట్లను ఇచ్చే కార్యక్రమం పండుగలా జరగడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నమోదు గ్రాడ్యుయేషన్ విషయాల్లో కార్యకర్తలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధమ కోఆర్డినేటర్ వెంకట్, సూపర్వైజర్ వసంతకుమారి, అంగన్వాడి కార్యకర్తలు, చిన్నారుల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకవీడులో స్వచ్ఛ పథం కార్యక్రమం



**రాచర్ల, మే 6 ప్రభాతవార్త**

మండలంలోని ఆకవీడు గ్రామంలో బుధవారం ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛపదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం గ్రామాల్లో స్వచ్ఛ పదం నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. దీని ముఖ్య ఉద్దేశం రోడ్లపై, రోడ్ల ప్రక్క, మరియు వీధుల్లో ఉన్న చెత్త చెదారం లాంటి వ్యర్థాలను తొలగించడమేనన్నారు. పారిశుద్ధ్యం లోపిస్తే అందుకు అధికారులే బాధ్యత వహించాలని, స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధనకు స్వచ్ఛ పథ కార్యక్రమం తప్పనిసరి అని తెలిపారు. అధికారులు బాధ్యతతో స్వచ్ఛ గ్రామాల ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు వెంకటేష్, శ్రీనివాస కుమార్, పీవోలు శివరామకృష్ణ, బాలస్వామి, మాజీ సర్పంచ్ దేవదానం, స్థానిక నాయకులు జయ చంద్రారెడ్డి, లక్షీ మ్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా

### ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం

**తహసిల్దార్ వెంకటేశ్వర్లు**

**రాచర్ల, మే 6 ప్రభాతవార్త**

ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఒక నెల ఒక గ్రామం కార్యక్రమాన్ని మండలంలో నిర్వహించడం జరుగుతుందని మండల తహశిల్దార్ ఎల్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని అనుములపల్లి గ్రామంలో నేడు గురువారం ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. నెలలో ఒకే గ్రామాన్ని నాలుగు సార్లు సందర్శించడం జరుగుతుందని, మొదటి సందర్శనలో ఫిర్యాదు స్వీకరించి రికార్డులు పరిశీలించడం, 2వ సందర్శనలో ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు విచారణ చేయడం, 3వ సందర్శనలో సమస్య పరిష్కారం మరియు ఉత్తర్వులు జారీ చేయడం, 4వ సందర్శనలో గ్రామసభ నిర్వహించి పరిష్కరించిన సమస్యల వివరాలు ప్రజా ప్రకటన చేపట్టడం జరుగుతుందన్నారు. భూ సరిహద్దు వివాదాలు, మార్పిడి సమస్యలు, కుటుంబ భూవివాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ రీ సర్వే సమస్యలు, 22 ఏ నిషేధిత ఆస్తులు అంశాలు, దారుల వివాదాలు తదితర సమస్యలకు ప్రాధాన్యత ఇచ్చి గ్రామాలను రెవిన్యూ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడం, ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించడం, పెండింగ్ ఫిర్యాదులను తగ్గించడం కోసమే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మండల సర్వేయర్ రెవిన్యూ ఇన్స్పెక్టర్‌లు పాల్గొంటారని ఆయన తెలిపారు.

### నెలకు ఒక గ్రామం

## నాలుగు సదస్సులతో సమస్యలకు ముగింపు

**తహశిల్దార్ కే చిరంజీవి**



**మార్కాపురం, మే 6, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం మండలంలో"వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్" కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తహశిల్దార్ కే చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి నెల ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ గ్రామంలో నాలుగు సార్లు రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలకు పరిష్కారం అందించనున్నట్లు చెప్పారు. ప్రస్తుత నెలకు శివరాంపురం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. గ్రామస్థాయిలోనే భూ, రెవెన్యూ సంబంధిత సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి వారం ఒక రోజు ఈ సదస్సులు నిర్వహించబడతాయని, అదే రోజు నెలలో నాలుగు సార్లు అదే గ్రామంలో కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని దశలవారీగా అమలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించనున్నామని తెలిపారు. దీంతో ప్రజలు కార్యాలయాలకు తిరగాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అధికారులు గ్రామాల్లో ప్రత్యక్షంగా సందర్శనలు చేపట్టి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించనున్నట్లు తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీనం



**చీరాల, మే 6, ప్రభాతవార్త**

చిన్నగంజాం ఎన్‌హెచ్-16 బైపాస్‌లోని టి.జంక్షన్ వద్ద పోలీసులు జరిపిన దాడులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఎస్సై ఎస్.రమేష్ స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ సుంకర ప్రకాశ్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ విత్తన పంపిణీ



**వేటపాలెం, మే 6, ప్రభాతవార్త**

కొత్తపేట గ్రామంలో రైతు సాధికార సంస్థ వారి రెండు రోజుల మండల స్థాయి వీఏఎస్, వీహెచ్‌ఎస్, ఎఫ్‌ఎమ్టీస్, ఐసీఆర్, టీఐసీర్‌పీస్ ట్రైనింగ్ లో భాగంగా వేటపాలెం మండల ఏవో సరిత కొత్తపేటలోని ఇంటూరు మారుతి శివాజీ మామిడి తోటలోని పచ్చి రొట్టె ఎరువు పరిశీలించడం జరిగింది. విత్తన పంపిణీలో శ్రీశ్రీశ్రీ కనక నాగవరపమ్మ తల్లి బీఆర్‌సీ ఓనర్ మీసాల శ్రీనివాసరావు ద్వారా తయారు చేసిన 23 రకాల విత్తనాలు క్వాడర్‌కి ఏవో ద్వారా ఇవ్వడం జరిగింది. వేసవి కాలం విత్తనాలు వేసుకునే విధంగా ఫిల్లైజేషన్ చేసి చూపించి ఇవ్వడం జరిగింది. ఏటీఎం మోడల్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎమ్టీ భారతి, అనురాధ, ఏఈఓలు గోపి, జస్వంత్, వీఏఏలు వేటపాలెం మండల ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**- తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన పామూరు ప్రెస్‌క్లబ్ యూనిట్**



**పామూరు, మే 6, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేస్తున్న దృష్ట్యా పామూరు మండలంలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు అనువైన స్థలంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని పామూరు ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు రాగిపాటి సుధాకర్, షేక్ ఖాజాముద్దిన్ తదితరులు బుధవారం నాడు తహసీల్దార్ వాసుదేవరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇటీవల కనిగిరి ప్రాంతంలో వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన విషయాన్ని తహసీల్దార్‌కు వివరించారు. జర్నలిస్టులుగా వివిధ సమస్యలు ఎదుర్కొంటున్న తమకు ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలు అందే విధంగా ఇళ్ల స్థలాలు న్యాయబద్దంగా అందించాలని వారు కోరారు. ఇందుకు స్పందించిన తహసీల్దార్ వాసుదేవరావు త్వరలోనే అనువైన స్థలాన్ని ఎంపిక చేసి పామూరులో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ ఖాదర్, ఉప్పుగండ్ల రమేష్, పసుపులేటి రఘురాం, రాజేష్, కరీం, జమకాల నరేష్, లక్ష్మీనారాయణరెడ్డి, సుప్రీం రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యంత్ర పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలి

**తాళ్లూరు,మే 6,ప్రభాతవార్త**

ప్రభుత్వం సబ్సిడీ పై వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు అవసరమైన రైతులు ఈనెల 19లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాదురావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎంఏఎం పథకం ద్వారా 202526 సంవత్సరానికి 40 పనిముట్లు పంపిణీకి రూ.13.15 లక్షల నిధులు కేటాయించినట్లు అయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులకు 50శాతం సబ్సిడీ,పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందించటం జరుగుతుందన్నారు.లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.రైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం



**తాళ్లూరు, మే 6, ప్రభాతవార్త**

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చునని ఎంపీడీవో పి. అజిత అన్నారు. మండలంలోని విఠలాపురం లో బుధవారం స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా విఠలాపురం నుంచి ముండ్లమూరు ప్రధాన రహదారి శుభ్రపరిచే పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పారిశుధ్యం,వ్యక్తిగత పరిశుభ్రతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతి బుధవారం స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ పథం కార్యక్రమాన్ని అమలు చేస్తోందన్నారు. రహదారుల పక్కన పేరుకుపోయిన చెత్తను తొలగించి పర్యావరణాన్ని కాపాడవచ్చున్నారు. పరిశుభ్రమైన పరిసరాలతో ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించడం ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి షేక్ షహనాజ్ బేగం, స్వర్ణ గ్రామ కార్యాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ప్రముఖ సంఘ సంస్కర్త చిన కోటిరెడ్డి

## కన్ను మూత పలువురు ప్రముఖుల సంతాపం



**తాళ్లూరు, మే 6,ప్రభాతవార్త**

ప్రముఖ సంఘ సంస్కర్త, సీనియర్ నేత యిడమకంటి చినకోటిరెడ్డి (91) వయోభారంతో బుధవారం సాయంత్రం తన స్వగృహంలో కన్నుమూశారు. అయన గ్రామాభివృద్ధికి సొంత నిధులతో లైబ్రరీ, మండల కార్యాలయానికి, పలు ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు ఇచ్చారు. అయన కు కుమారుడు, కూతురు ఉన్నారు. ఆయన మృతి వార్తతో గ్రామం తోపాటు దర్శి నియోజకవర్గంలో కూడా విషాద ఛాయలు నెలకొన్నాయి. పార్టీలకు అతీతంగా తాళ్లూరులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలు పొందిన ఆయన, పేదలు, వృద్ధులకు సహాయ సహకారాలు అందిస్తూ మానవతావాదిగా గుర్తింపు పొందారు. అనేక రాజకీయ నాయకులకు సుపరిచితులైన కోటిరెడ్డి ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడిగా నిలిచారు. తాళ్లూరులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో చేపట్టిన ఆయన మృతి పట్ల గ్రామస్తులు, నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.అయన కుమారుడు యిడమకంటి వెంకట్రామిరెడ్డి(ఐవీ రెడ్డి ) పూణే లో కాంట్రాక్టర్ , ప్రస్తుతం వైఎస్సార్ సీపీ లో కీలక నేతగా ఉన్నారు. అంత్యక్రియలు గురువారం సాయంత్రం నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చిన కోటిరెడ్డి మృతి పట్ల పార్టీలకు అతీతంగా ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

# వోల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు

## విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన



**సింగరాయకొండ, మే 6, ప్రభాతవార్త**

పట్టణంలోని దామచర్ల ఆంజనేయులు కాలనీలో విద్యుత్ సమస్యలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం బుధవారం కందుకూరు రోడ్డు సమీపంలోని ఫిష్‌మార్కెట్ వద్ద గల విద్యుత్ కార్యాలయంఎదుట నిరసన చేపట్టారు.తక్కువ వోల్టేజ్ కారణంగా ఇళ్లలోని ఎలక్ట్రానిక్ పరికరాలు దెబ్బతింటున్నాయని వారు తెలిపారు. అదేవిధంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తరచూ విద్యుత్ కోతలు విధించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హెచ్‌పి గ్యాస్ కంపెనీ సమీపంలో ఉన్న ఒక విద్యుత్ స్థంభం దెబ్బతినడంతో సమస్యలు మరింత పెరిగాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏఈ సాంబశివరావుకు వినతిపత్రం అందజేశారు. లో ఓల్టేజి సమస్యలను వెంటనే పరిష్కరించి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని కాలనీ వాసులు డిమాండ్ చేశారు.

# 50శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

**హనుమంతునిపాడు, మే 6, ప్రభాతవార్త**

వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు సరఫరా చేయుటకు హనుమంతునిపాడు మండలానికి ప్రభుత్వం 11.96 లక్షల సబ్సిడీ కేటాయించినట్లు మండల వ్యవసాయాధికారి రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 40హెచ్‌పీ వరకు సామర్థ్యం కలిగిన ఒక మినీ ట్రాక్టర్, ఒక ట్రాక్టర్ ట్రక్కు, రెండు పవర్ టిల్లర్లు, రెండు పవర్ వీడర్లు/ బ్రష్ కట్టర్లు, 5 కల్టివేటర్లు, 24 స్ప్రేయర్లు రాయితీపై హనుమంతునిపాడు మండలానికి కేటాయించారు. ఎస్సీ, ఎస్టీ చిన్న, సన్న కారు, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై, ఐదు ఎకరాల కంటే ఎక్కువ ఉన్న ఇతర రైతులకు 40శాతం సబ్సిడీపై పరికరాలు పొందవచ్చు. సొంతభూమి కలిగిన రైతులతో పాటు గత మూడేళ్లలో కనీసం మూడు సీజన్లలో సీసీఆర్సీ కార్డు ద్వారా ఈ పంట నమోదైన రైతులు కూడా ఈ పథకానికి అర్హులు అని తెలిపారు. ఈ పథకాన్ని పారదర్శకంగా అమలు చేయుటకు ఆన్‌లైన్ అప్లికేషన్‌తో పాటు లాటరీ ద్వారా లబ్దిదారుల ఎంపిక పక్రియ జరిగేలాగా ప్రభుత్వం విధివిధానాలను రూపొందించింది. వ్యవసాయ పరికరాలు కావాల్సిన రైతులు ఆన్‌లైన్ వెబ్ అప్లికేషన్ ద్వారా లేదా రైతు సేవా కేంద్రం సిబ్బంది ద్వారా ఈ నెల 19వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి. లబ్దిదారుల ఎంపిక కూడా ఆన్‌లైన్ లాటరీ విధానం ద్వారా సామాజిక వర్గాల వారీగా జాయింట్ కలెక్టర్ సమక్షంలో ఈనెల 23 నుంచి 25వ తేదీలలో లాటరీ నిర్వహించబడుతుంది. అనంతరం జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతో లబ్దిదారుల జాబితా విడుదల చేయడం జరుగుతుంది. లాటరీ ద్వారా ఎంపిక చేయబడిన లబ్దిదారులు 15 రోజులలోగా డీలర్‌కు రైతు వాటా నగదును ఆన్‌లైన్ ద్వారా చెల్లింపు చేసి పరికరాలను పొందవచ్చు. యాంత్రీకరణ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు వ్యవసాయాధికారి తెలియజేశారు.

### వెంకటరావు కుటుంబాన్ని పరామర్శించిన బాపట్ల డీఆర్‌డీఏ పీడీ సింగయ్య



**నాగులుప్పలపాడు, మే 6, ప్రభాతవార్త**

యద్దనపూడి మండలంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టులో ఏపీఎంగా పని చేస్తున్న ఎస్.వెంకట్రావు ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. బుధవారం నాగులుప్పలపాడులోని వారి నివాసానికి ఎంప్లాయిస్ యూనియన్ తరుపున బాపట్ల జిల్లా డీఆర్‌డీఏ పీడీ బి.సింగయ్య వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ప్రాజెక్టు నుండి ఆ కుటుంబానికి రావాల్సిన అన్ని రకాల అలవెన్సులను త్వరగా వచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాట్ల సాల్మన్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు పూర్ణ, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి గాంధీ, ఉపాధ్యక్షుడు శ్రీధర్, రాఘవ పాల్గొన్నారు.

## ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం కింద మునగపాడు

**- నేడు గ్రామాన్ని సందర్శించనున్న అధికారులు**

**కొనకనమిట్ల, మే 6, ప్రభాతవార్త**

సమస్య లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం మునగపాడులో నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆవుల సురేష్ తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గురువారంనెలలో నాలుగు సార్లు ఈ కార్యక్రమం ఉంటుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# సొంత నిధులతో బోరు ఏర్పాటు



**తాళ్లూరు, మే 6,ప్రభాతవార్త**

మండలంలోని కొర్రపాటి వారి పాలెంలో ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కోట బుచ్చన్నచౌదరి, వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షులు కొర్రపాటి విష్ణులు గ్రామస్తులకు త్రాగు నీరుకు ఇబ్బందులు లేకుండా సొంత నిధులతో బోరు వేయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు,నాయకులు పాల్గొన్నారు.

mrk-7_mrk-7.qxd 5/7/2026 12:22 AM Page 1



# ఎపిటిఎఫ్ నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక

**మార్కాపురం టౌన్, మే 6, ప్రభాతవార్త**




మార్కాపురం జిల్లా ఎపిటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు రాచేటి సంజీవ్ కుమార్ అధ్యక్షతన రాష్ట్ర కార్యదర్శి కే వి జి కీర్తి ఎన్నికల అధికారిగా, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి హృదయ రాజు పర్యవేక్షణలో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా హృదయ రాజు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల డిఎ లను విడుదల చేస్తూ నూతన పిఆర్సి కమిటీని ఏర్పాటు చేయాలని, వెంటనే 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి కే.వీ.జీ. కీర్తి మాట్లాడుతూ ఉద్యోగుల పట్ల, ఉపాధ్యాయుల పట్ల ఉదాసీన వైఖరి విడనాడకపోతే మరో బి ఆర్ టి ఎస్ ఉద్యమాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్‌హెచ్ కబీర్ మాట్లాడుతూ విద్యారంగాన్ని పరిరక్షించాలని ఉపాధ్యాయులపై ఎపిపిల భారాన్ని తగ్గించి బోధనపై దృష్టి సారించి, అనవసరపు పని ఒత్తిడిని తగ్గించాలని సూచించారు. జిల్లా అధ్యక్షులు ఆర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ సిపిఎస్ రద్దు గురించి సరైన నిర్ణయాన్ని తక్షణం తీసుకోవాలని డిమాండ్ చేశారు.



జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన టి. పాండురంగ స్వామి మాట్లాడుతూ కారుణ్య నియమకాలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు వై శ్రీనివాసులు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ఒక పూర్తి రోజు నిర్వహించేలా మరియు ఆప్షనల్ హాలిడేస్‌ను మొత్తంగా వినియోగించుకునేలా ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో నెంబర్ 57 ను అమలు చేసి సుమారుగా పదివేల మంది 2002, 2003 డిఎస్సీ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వక్తలు డిమాండ్ చేశారు.



ఎఐఎఫ్ఆర్‌టిఇ రాష్ట్ర కౌన్సిలర్ సి పి వి సుబ్బారావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం కూడా ప్రభుత్వ బాధ్యత అని గవర్నమెంట్ పాఠశాలను బలోపేతం చేయడానికి నూతన మార్గాలు అన్వేషించాలని సూచించారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ఆర్ సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా టి పాండురంగ స్వామి, గౌరవ అధ్యక్షులుగా ఎస్‌హెచ్ కబీర్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా, ఉపాధ్యక్షులుగా ఎస్. సి. కుమార్, ఎస్. వి. సుభాషిని, డిజె ప్రభాకర్, అడిషనల్ సెక్రటరీగా ఎస్కే మహమ్మద్ రఫీ, కార్యదర్శులుగా ఎన్. ఏలియా, డి రూపుల్ నాయక్, డి. వెంకటేశ్వర్లు, జి. పాండు, ఎం. కృష్ణమూర్తిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గుంతకల్లు, గిద్దలూరు, మార్కాపురం రోడ్డు మధ్య కొత్త రైలు

**మార్కాపురం టౌన్, మే 6, ప్రభాతవార్త**



దక్షిణ మధ్య రైల్వే అధికారులు గుంతకల్లు, మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్ మార్గాల మధ్య ప్రతిరోజు ప్యాసింజర్ రైలు నడిపేందుకు ఈ నెల 13వ తేదీ నుంచి సిద్ధమయింది. 57407/57408 నంబర్‌తో నడిచే ఈ రైలు గుంతకల్లు, మద్దికేర, పెండేకల్లు, డోన్, రంగాపురం, బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల, గాజులపల్లి, దిగువమెట్ట, గిద్దలూరు, సోమిదేవిపల్లి, జగ్గంబట్ల కృష్ణాపురం, కంభం, తర్లుపాడు రైల్వే స్టేషన్లలో ఆగుతూ మార్కాపురం రైల్వేస్టేషన్‌కి చేరుకుంటుంది. ప్రతిరోజు గుంతకల్లులో సాయంత్రం 5:30కి బయలుదేరి రాత్రి 11:30 కి మార్కాపురం చేరుకుంటుంది. మార్కాపురం రోడ్డులో ప్రతిరోజు తెల్లవారుజామున 4:30 నిమిషాలకు బయలుదేరి ఉదయం 10: 30 నిమిషాలకు గుంతకల్లు చేరుతుంది.

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు

## - సిఐ అల్తాఫ్ హుస్సేన్

**మార్కాపురం టౌన్, మే 6, ప్రభాతవార్త**



జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యని పరిష్కరించేందుకు సీఐ అల్తాఫ్ హుస్సేన్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. బుధవారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో సర్వే నిర్వహించారు. ట్రాఫిక్ సమస్యకు ప్రధాన కారణమైన తోపుడుబండ్లను రోడ్ల మీదికి రాకుండా ఒక ప్రక్కన పెట్టుకుని ట్రాఫిక్‌కు ఇబ్బంది కలుగకుండా వ్యాపారం నిర్వహించుకోవాలని వ్యాపారులకు సూచించారు. ప్రధాన వీధుల్లో ద్విచక్ర వాహనాలను రోడ్లపై అడ్డుగా పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ సమస్యను దృష్టిలో వుంచుకుని వాహనదారులు ఎక్కడ పడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేస్తూ ట్రాఫిక్ సమస్యను సృష్టించవద్దని హెచ్చరించారు.

# అద్భుత ఫలితాలతో మెరిసిన బాలికలు

## - మార్కాపురం వీధుల్లో విజయోత్సాహం

**మార్కాపురం, మే 6, ప్రభాతవార్త**




పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు నగరంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. విద్యార్థినుల విజయాన్ని నగర ప్రజలతో పంచుకోవడం లక్ష్యంగా ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీ ప్రారంభాని కి ముందు అత్యధిక మార్కులు సాధించిన ఫర్హానా (588), హనీఫా (586), రుక్సానా (581), మోక్షాయిని (580)లను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పఠాన్ నాగూర్ పూలమాలలతో సత్కరించి, ర్యాలీని ప్రారంభించారు. పాఠశాల ప్రాంగణం నుంచి బయలుదేరిన ర్యాలీ గడియారం స్తంభం సెంటర్, దోర్నాల బస్టాండ్, నాయుడు వీధి, రథం బజార్, అమ్మవారి శాల వీధి, కంభం బస్టాండ్ మార్గంగా సాగింది. విద్యార్థినులు ఆనందోత్సాహాలతో నినాదాలు చేస్తూ పాల్గొనడంతో పట్టణ వీధులు ఉత్సాహభరితంగా మారాయి. ఈ సంవత్సరం మొత్తం 246 మంది పరీక్షలకు హాజరుకాగా, 92 శాతం ఉత్తీర్ణతతో 228 మంది విజయాన్ని సాధించారు. 588/600 అత్యధిక మార్కులు నమోదు కాగా, 550కు పైగా 18 మంది, 520కు పైగా 56 మంది, 500కు పైగా 79 మంది విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. గత విద్యాసంవత్సరంలో 11 మంది ఐ ఐ ఐ టి సీట్లు, 8 మంది ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌లు సాధించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని, ఇది ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల ఫలితమని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పాఠశాల నిర్వహణ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ పఠాన్‌నాగూర్, ఉపాధ్యాయులు రవిచంద్ర, రాఘవేంద్ర, సాంబశివరాజు, విజయభారతి, లీలావతి, జాహ్నవి, ధనలక్ష్మి, శ్రీదేవి, సునంద మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# మార్కాపురం వార్త

# జిల్లా డీఆర్‌ఓగా వెంకట శివరామిరెడ్డి బాధ్యతలు స్వీకారం

**మార్కాపురం, మే 6, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా డిప్యూటీ రేవెన్యూ ఆఫీసర్ (డీఆర్ఓ) (ఎఫ్ఏసి)గా ఎం వెంకట శివరామిరెడ్డి బుధవారం కలెక్టరేట్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఇప్పటివరకు ఆయన ఎస్‌డీసీగా కంభంలో, అలాగే కనిగిరి ఆర్డీవోగా ఇన్‌చార్జ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికారులు, సిబ్బందితో సమావేశమై పరిపాలనా పనితీరును సమీక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్‌వో మోహన్ రాజు, ఏఓ రవీంద్రారెడ్డి, తహసీల్దార్ చిరంజీవి తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబు నీళ్ళు పారిస్తుంటే.. జగన్ రక్తం పారిస్తున్నాడు

**- వెలిగొండ ప్రాజెక్టుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది - 20 గంటలు వెలిగొండ టన్నెల్స్‌లో ఉండి పనులు పరిశీలన**

**- టన్నెల్‌లో టీబీఎంను పరిశీలించిన మంత్రి నిమ్మల - కార్మికులు, అధికారులకు, ఏజెన్సీ సిబ్బందికి భరోసా ఉత్తేజాన్ని ఇవ్వడానికి టన్నెల్‌లోకి వెళ్ళాను**

**- మంత్రి నిమ్మల రామానాయుడు**





**పెద్దదోర్నాల, మే 6, ప్రభాతవార్త**

సాగునీటి వనరులను సద్వినియోగం చేసుకుని ప్రాజెక్టులు పూర్తి చేయడం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల పర్యవేక్షణ నిమిత్తం మంగలవారం మధ్యాహ్నం వచ్చిన మంత్రి రామానాయుడు బుధవారం మధ్యాహ్నం వరకు వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలలో ఉండిపోయారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పోలవరంతో సహ రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులు ఫ్రోగ్రెస్ గురించి వివరించారు. పనులు ఇంత సంక్లిష్టమైపోయి నరకయాతన చవి చూడడానికి ఐదేళ్ల జగన్ అరాచక పాలనే కారణమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు వెలిగొండ పెద్ద ఉదాహరణ అని అన్నారు. 3000 కోట్ల రూపాయల పనులు మిగిలి ఉండగా జాతికి అంకితం చేసిన ద్రోహి జగన్ అని ఆయన పేర్కొన్నారు. అయినా ఆయనతో కించిత్తు మార్పు రాకపోగా, రఫారఫా నరుకుతాం, రక్తం చిందిస్తాం, అంటూ బరితెగించి బాహాటం గానే చెబుతున్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే వారు కావాలా..? రక్తాన్ని పారించే వాళ్ళు కావాలో ప్రజలు ఆలోచించాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆవేదన చెందారు. దాదాపు 20 గంటలు వెలిగొండ టన్నెల్స్ లోనే ఉండి లైనింగ్, బెంచింగ్, పనులు పరిశీలించిన మంత్రి ఆ పనుల సంక్లిష్టతను, నాటి జగన్ ప్రభుత్వం నిర్వాకాన్ని చూసి చలించి పోయారు.



ఈ నేపథ్యంలోనే వారందరితో పాటు మీడియాతో కూడా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మరోసారి చెప్పారు. వెలిగొండ పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశంజిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలనే దృఢ సంకల్పంతో చంద్రబాబు ఉన్నారని మంత్రి చెప్పారు. ఈ కారణంగానే వారం, వారం వెలిగొండ ప్రాజెక్టు పనులపై చంద్రబాబు సమీక్ష నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. తాను పగులు, రాత్రి టన్నెల్స్‌లోనే ఉండి, 5 గ్యాంట్రీల పనితీరును పరిశీలించానని చెప్పారు. మ్యాన్ పవర్, వెహికల్ మూమెంట్ కోఆర్డినేషన్, కార్మికులు, ఏజెన్సీ ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని వారికి సూచించినట్లు వివరించారు. క్లిష్టమైన టన్నెల్స్‌లో రాత్రింబవళ్ళూ పని చేస్తున్న కార్మికులు, అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులకు భరోసా కల్పించడానికి ఉత్తేజాన్ని, విశ్వాసాన్ని పెంచడానికి టన్నెల్స్‌లో గడిపానని అన్నారు. ప్రాజెక్టు ఆవశ్యకతను కార్మికులు, అధికారులకు తెలియజేయడానికి రాత్రి, పగలు టన్నెల్స్‌లో ఉండి పనులను పరిశీలించానని చెప్పారు. టీబీఎం చిక్కుకున్న చోట 30మీ నడిచి వెళ్ళే దారిలో 3 చోట్ల కొండరాళ్ళు ఊడిపడ్డాయి. టన్నెల్-2లో 12వ కి.మీ దగ్గర 9.8 మీ వ్యాసం, 175 మీ పొడదు ఉన్న టీబీఎం మిషన్ టన్నెల్‌లో చిక్కుకుపోయిందని వివరించారు. టన్నెల్‌లో చిక్కుకున్న బీటీఎం మిషన్ తొలగింపుపై హైకోర్టులో స్టే ఉంటే గత వైసీపీ ప్రభుత్వం స్టే తీసేయించే ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. చంద్రబాబు అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి టీబీఎం తొలగింపు ఆవశ్యకతను వివరించి స్టే తొలగించేటట్లు చేశారన్నారు. టీబీఎం దగ్గరకు మామూలుగా వెళ్లలేమని జేసీబీ మీద వెళ్లి పరిస్థితిని పరిశీలించామని మంత్రి చెప్పారు. కష్టపడి లైనింగ్, బెంచింగ్ పనులు పూర్తి చేస్తున్నామన్నారు. అలాగే త్వరలోనే నిర్వాసితులకు 900 కోట్లు అందించబోతున్నట్లు ఆయన తెలియజేశారు. టన్నెల్స్ నుండి నీళ్ళు తరలించాలంటే టీబీఎం తొలగించాల్సి ఉందేనని అందుకు టీబీఎం మాన్యుఫాక్చరింగ్ కంపెనీతో సంప్రదింపులు చేస్తున్నామని చెప్పారు. వీలైనంత త్వరగా టీబీఎం తొలగించేలా యాక్షన్ ప్లాన్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇన్ని సంక్లిష్టమైన పనులతో వెలిగొండ పూర్తవ్వకుండానే జాతికి అంకితం అంటూ మోసం, దగా చేసిన జగన్ అబద్దాలకు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచాడన్నారు. 22 నెలల్లోనే రాష్ట్రంలో సాగు, తాగునీరు అందిస్తూ చంద్రబాబు రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. 3850 కోట్లతో హంద్రీ నీవా కాలువ పనులు పూర్తి చేసి, 730 కి.మీ దూరంలోని కుప్పానికి నీరందించిన ఘనత తమదేనన్నారు. సీజనన మొదలయ్యేలోగా అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించేలా పోలవరం ఎడమ ప్రధాన కాలువలో క్లిష్టమైన పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసి, గోదావరి జలాలు ఇటు ఉత్తరాంధ్ర, అటు రాయలసీమకు తరలిస్తామన్నారు. ఉత్తరాంధ్రలో కీలకమైన 11 ప్రాజెక్టులను 2 వేల కోట్లు ఖర్చు చేసి రానున్న రెండేళ్ళలో పూర్తి చేసేలా పనులు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని 2047 నాటికి అగ్రగామిగా నిలపాలని చంద్రబాబు పని చేస్తుంటే, జగన్ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాడని విమర్శించారు. అంతే కాక పొట్టేళ్లను నరుకుతూ ఆ రక్తాన్ని ఫ్లెక్సీలకు అభిషేకం చేస్తూ ప్రజల్లో భయానక వాతావరనాన్ని సృష్టిస్తున్నాడని అన్నారు. అందువల్లే ప్రజలే ఆ పార్టీని గొడ్డలి పార్టీగా, గొడ్డలి గుర్తుగా పిలుస్తున్నారని రామానాయుడు అన్నారు. అందువల్ల ప్రజలు నీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసే వాళ్ళు కావాలో, రక్తపాతం సృష్టించేవాళ్ల కావాలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, సీఈ రమేష్, ఎస్ఈ అబుతాలేం, ఈఈలు, ఏజెన్సీ ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కంభంలో స్వచ్ఛపథం కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపిడిఓ వీరభద్రాచారి

**కంభం, మే 6 ప్రభాతవార్త**

కంభం పట్టణంలో బుధవారం నిర్వహించిన వారంత స్వచ్ఛపథం కార్యక్రమంలో భాగంగా శుభ్రత కార్యక్రమాని మండల ఎంపిడిఓ వీరభద్రాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగాణం, తహశిల్దార్ కార్యాలయ ప్రాంగాణాల్లో కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పరిసరాల పరిస్థితి, పనుల తీరును పరిశీలించిన అనంతరం ఎంపిడిఓ వీరభద్రాచారి మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛపథం కార్యక్రమం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లోనే రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

## - వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్ ప్రారంభం

**మార్కాపురం, మే 6, ప్రభాతవార్త**



జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న భూ, రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన్ మంత్ - వన్ విలేజ్ - ఫోర్ విజిట్స్" కార్యక్రమం రేపటి నుంచి జిల్లాలో అమలులోకి రానుంది. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రతి మండలంలో ప్రతి నెల ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, ఆ గ్రామంలో వరుసగా నాలుగు వారాల పాటు నాలుగు విడతలుగా ప్రత్యేక రెవెన్యూ గ్రామ సందర్శనలు నిర్వహిస్తారు. గ్రామస్థుల భూ సంబంధిత ఫిర్యాదులను అక్కడికక్కడే స్వీకరించి, పరిశీలించి, చట్టబద్ధంగా పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు. రీసర్వే గ్రామాలు, అధికంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ ఫిర్యాదులు ఉన్న గ్రామాలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీవో, మండల సర్వేయర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తదితర అధికారులు తప్పనిసరిగా పాల్గొంటారని చెప్పారు. నాలుగు దశల్లో ఈ కార్యక్రమం అమలు అవుతుంది. మొదటి విడతలో ఫిర్యాదుల స్వీకరణ, భూ రికార్డుల పరిశీలన, రెండవ విడతలో ఫీల్డ్ వెరిఫికేషన్, విచారణ, మూడవ విడతలో సమస్యల పరిష్కారం, ఉత్తర్వుల జారీ, నాల్గవ విడతలో గ్రామ సభ నిర్వహించి పరిష్కార వివరాలను ప్రజలకు వెల్లడిస్తారు. భూ సరిహద్దు వివాదాలు, మ్యూటేషన్ సమస్యలు, కుటుంబ భూ తగాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, రీసర్వే సమస్యలు, 22ఏ నిషేధిత ఆస్తుల అంశాలు, దారుల వివాదాలు వంటి సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలను రెవెన్యూ ఫిర్యాదుల రహిత గ్రామాలుగా" తీర్చిదిద్దడం, ప్రజలకు పారదర్శక సేవలు అందించడం, పెండింగ్ ఫిర్యాదులను తగ్గించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను సంబంధిత గ్రామ సందర్శనల సమయంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రేపటి నుంచి ప్రతి మండలానికి ఒక గ్రామం చొప్పున ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

# జనగణనలో వేగం పెంచండి

## - రాయవరంలో తహశిల్దార్ క్షేత్ర పరిశీలన

**మార్కాపురం, మే 6, ప్రభాతవార్త**

జనగణన-2027 కార్యక్రమం భాగంగా మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో తహశిల్దార్ కె చిరంజీవి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇంటింటి గణన ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, ఎన్యుమరేటర్ల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. మే నెల చివరి నాటికి ఇంటి గణన పూర్తి చేయాలని మండలంలోని అన్ని ఎన్యుమరేటర్లకు ఆదేశాలుజారీచేశారు. ప్రజలుసరైన సమాచారం అందించి సహకరించాలని కోరుతూ, ప్రభుత్వ పథకాల రూపకల్పనలో జనగణన కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రటరీ, గ్రామ రెవెన్యూ అధికారి (విఆర్ఓ), ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# ఒక నెల, ఒక గ్రామం, ప్రతి గురువారం నాలుగు సార్లు

## - అంతే సమస్యలకు సెలవు తహసీల్దార్ మంజునాథరెడ్డి

**యర్రగొండపాలెం, మే 6, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం మండలం కొలుకుల రెవెన్యూ గ్రామం ఒక నెల ఒక గ్రామం కార్యక్రమాన్ని ఎంపిక కావడం ఆనందంగా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఒక నెల ఒక గ్రామం అనే ఓ వినూత్న కార్యక్రమంతో మండలంలోని ఓ రెవెన్యూ గ్రామాన్ని ఎంచుకొని ఒక నెలలో ప్రతి గురువారం ఆ గ్రామాన్ని అధికారులు నాలుగు సార్లు సందర్శించి నెలలో నాలుగు గురువారాలు పూర్తి అయ్యే లోపు ఆ గ్రామంలో ఫలానా సమస్య ఉంది అనే ప్రశ్న ఉత్పన్నం కాకూడదనే పట్టుదలతో ప్రభుత్వం ఈ కార్యక్రమం తలపెట్టారని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం నుంచి కార్యక్రమం షెడ్యూల్ అలా విడుదల అయ్యిందో లేదో ప్రజలు ఎంతో సంతోషంగా మొదటగా మా గ్రామం ఒక నెల ఒక గ్రామం కార్యక్రమానికి నోచుకోవాలని కోరుతున్నారు. అయితే ఇక్కడి రెవెన్యూ సిబ్బంది యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల రెవెన్యూ గ్రామాన్ని ఎంపిక చేశారు. మొదటి ఎంపిక గ్రామం కొలుకుల కావడం మొదటి గురువారంతో ఒక నెల ఒక గ్రామం కార్యక్రమం ప్రారంభం కానుందని తహసీల్దార్ మంజునాథరెడ్డి పేర్కొన్నారు.

# విజేతలకు బహుమతి అందజేత

**మార్టూరు, మే 6, ప్రభాతవార్త**



విజేతగా నిలిచిన రెడ్ చిల్లీస్ కొలనుకొండ జట్టుకు లక్షయాభైవేల రూపాయలను బహుమతిగా అందజేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటిరవికుమార్, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, ముత్తుముల అశోక్‌రెడ్డి.

# రోడ్లన్నీ పశువులే

**- జనాలు బయటకొచ్చే సరికి గుబులు.. !**

**- మనుషుల కంటే పశువులే జోరు**

**- రోడ్లంతా గందరగోళమే!**

**మార్కాపురం, మే 5, ప్రభాతవార్త**

నూతన మార్కాపురం జిల్లాలో పట్టణ రహదారుల పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతోంది. ఒకప్పుడు ట్రాఫిక్ అంటే వాహనాలు, మనుషుల రాకపోకలతోనే ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారి, రోడ్లపై ఆవులు, వీధి కుక్కలు స్వైరంగా సంచరిస్తుండటంతో ప్రజలు బయటకు రావాలంటేనే గుబులు పడుతున్నారు. ముఖ్యంగా మార్కెట్, మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ప్రధాన రహదారిలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. రోడ్ల మధ్యలో ఆవులు గుంపులుగా కూర్చోవడం, ఒక్కసారిగా పరిగెత్తడం తరచూ జరుగుతోంది. వీధి కుక్కలు గుంపులుగా తిరుగుతూ వాహన దారులను, పాదచారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ పూర్తిగా అస్తవ్యస్తమై, తరచూ జామ్‌లు ఏర్పడుతున్నాయి. ఇటీవల ఇదే ప్రధాన రహదారిలో ఆవులు ఒక్కసారిగా పరిగెత్తి ఓవృద్ధ మహిళను ఢీకొనడంతో ఆమె గాయపడిన ఘటన చోటుచేసుకుంది. అలాగే భగత్ సింగ్ కాలనీలో వీధి కుక్కల దాడిలో ఓ బాలుడు తీవ్రగాయాల పాలవ్వడం స్థానికులను కలవరపరుస్తోంది. ఈ ఘటనలతో తల్లిదండ్రులు పిల్లలను బయటకు పంపడానికే భయపడుతున్నారు. ఉదయం, సాయంత్రం పీక్ సమయాల్లో పరిస్థితి మరింత క్లిష్టంగా మారుతోంది. వాహనదారులు ఎప్పుడైనా ప్రమాదం జరుగుతుందనే భయంతో ప్రయాణించాల్సి వస్తోంది. ప్రజల భద్రత ప్రశ్నార్థకంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారులపై సంచరిస్తున్న పశువులను వెంటనే నియంత్రించి, గోశాలలకు తరలించాలని, వీధి కుక్కల బెడదను తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి రహదారులపై నియంత్రణ సాధించాలని, ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశముందని హెచ్చరిస్తున్నారు.



## వరాహ లక్ష్మీనరసింహుడిని దర్శించిన కర్ణాటక హైకోర్టు జడ్జి కె.మన్మధరావు




**సింగరాయకొండ, మే 6,ప్రభాతవార్త**

మండలంలోని పాత సింగరాయకొండ గ్రామంలో దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధి చెందిన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి కే.మన్మథరావు బుధవారం స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు, అధికారులు ఆధ్వర్యంలో న్యాయమూర్తి మన్మథరావుకి పూల మాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేత శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి, యోగానంద లక్ష్మీ నరసింహస్వామి,ఆంజనేయస్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .తదనంతరం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య న్యాయమూర్తి మన్మథరావు ని శాలువాతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి చైర్మన్ సన్నే బోయిన శ్రీనివాసులు నాయుడు, ఈఓ కృష్ణవేణి, సీఐ వై. శ్రీహరి, ఎస్.కొండ ఇంచార్జ్ ఎస్ఐ బి. మహేంద్ర,అర్చకులు ఉదయగిరి వెంకట శేష లక్ష్మీనరసింహాచార్యులు, ఉదయగిరి లక్ష్మీనరసింహాచార్యులు పాల్గొన్నారు.

## పీవీఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



**కనిగిరి, మే 6, ప్రభాతవార్త**

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో పీవీఆర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో సీఎస్‌పురంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ వైద్యులు డాక్టర్ పిల్లి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఈ క్యాంపు మే 10 ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఆర్టీసీ బస్టాండ్ పక్కన జరుగనుంది. ఈ ఆరోగ్య శిబిరంలో ఉచిత ఓపీ సేవలు, వైద్యుల సలహాలు, బీపీ పరీక్షలు, షుగర్(ఆర్‌బీఎస్) పరీక్షలు, ఈసీజీ, హెచ్‌బీఏ1ఏసీ వంటి కీలక పరీక్షలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. డాక్టర్ పిల్లి ప్రతాప్‌రెడ్డి(ఎండీ జనరల్ మెడిసిన్) పర్యవేక్షణలో ఈ క్యాంపు నిర్వహించబడుతుందని, ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధులను తొలి దశలోనే గుర్తించి చికిత్స పొందవచ్చని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఈ ఉచిత మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## శ్యామల కాశిరెడ్డికి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు




**వెలిగండ్ల, మే 6, ప్రభాతవార్త**

శ్రీ సాయి సివిల్ అండ్ టెక్నో ఇంజనీర్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి ముంబైలో ఆదాని కంపెనీ సంస్థలో టెండర్స్ వేసి ఆదాని కంపెనీ వారు చెప్పిన సమయానికంటే ముందుగానే నాణ్యతగా పనులు పూర్తి చేయడం జరిగింది. పూర్తి చేసినందుకుగాను ముంబై వేదికగా ఆదాని కంపెనీ వారు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదాని గ్రూపు సీఈఓ చేతుల మీదుగా శ్యామల కాశిరెడ్డికి బెస్ట్ పర్ఫామెన్స్ షీల్డ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గుర్తింపు గౌరవంగా భావిస్తానని బెస్ట్ పర్మామెన్స్ షీల్డ్ అందజేసిన ఆదాని కంపెనీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బెస్ట్ పర్మామెన్స్ అవార్డు అందుకున్న శ్యామల కాశిరెడ్డికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, రావి శ్రీనివాస్ చౌదరి, చిలకల కృష్ణారెడ్డి, మీనిగ కాశయ్య, సానా జైపాల్ రెడ్డి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పథకాలను సకాలంలో చేర్చండి

### - మహిళాభివృద్ధికి కృషి చేయండి - ఉత్తమ విద్యార్థి మణిదీపికకు ప్రశంస

### - డీఆర్‌డీఏ పీడీ నారాయణ



**కందుకూరు మే 6, ప్రభాతవార్త**

ప్రభుత్వం మహిళాభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలను సకాలంలో ప్రతి సభ్యురాలుకు అందించాలని ప్రకాశం జిల్లా డిఆర్‌డిఏ పీడీ టి.నారాయణరావు మహిళాసంఘ ప్రతినిధులుకు సూచించారు. బుధవారం వలేటివారిపాలెం మండల మహిళా సమాఖ్య ఆవరణలో ఇన్‌చార్జ్ ఏపీఎం ఎం.శ్రీనివాసరావు అధ్యక్షతన గ్రామసంఘాల సహాయకులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన ఆకస్మికంగా పాల్గొన్నారు.సమాఖ్య పనితీరును రికార్డులతోపోల్చిచూశారు. సంతృప్తి వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెరుగైన పలితాలు సాధించాలన్నారు.ఇందుకోసం జీవనోపాధుల అభివృద్ధికి, స్థాపనకు స్త్రీనిది,బ్యాంక్ లింకేజి తదితర రుణాలను అర్హులైన ప్రతి మహిళకు అందించాలన్నారు.స్త్రీనిధి రుణాలను విస్తృతపరచాలన్నారు. రికవరీశాతం పెంచాలన్నారు.

**మెరిట్ విద్యార్థికి ప్రోత్సాహం :**

చుండి మోడల్‌స్కూలులో 10వ తరగతిలో ప్రథమశ్రేణి మార్కులు పొందిన కాకర్లపాలెం గ్రామసంఘాధ్యక్షురాలు లక్ష్మీదేవి కుమార్తె మణిదీపికను పీడీ నారాయణరావు అబినందించారు.పరీక్షకు హాజరైన 88మందిలో 64మంది మాత్రమే పాసయ్యారు.ఇందులో మణిదీపిక అందరికంటె ఎక్కువగా 552 మార్కులు సాదించింది.దీంతో తమ మండల మహిళాసమాఖ్య ఇన్‌చార్జ్ ఏపీఎం మరియు కందుకూరు క్లస్టర్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు స్పందించారు. రిస్ట్‌వాచ్‌ను ప్రోత్సాహక బహుమతిగా ప్రకటించారు.ఈ వాచ్‌ను పీడీ చేతలుమీదుగా ఆమెకు బహుకరించారు.మణిదీపిక ఉజ్వలభవిష్యత్‌ను అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంలు నరేష్,శ్రీనివాసరావులతోపాటు వీవోలు, వెలుగుసిబ్బంది పాల్గొన్నారు.

## వెలుగు ఏపీఎంగా నరేష్

**కందుకూరు మే 6, ప్రభాతవార్త**

వలేటివారిపాలెం మండలం వెలుగుశాఖకు ఏపీఎంగా నరేష్‌ను నియమించారు.మార్కాపురం జిల్లా రాచర్ల మండలంలో పనిచేస్తున్న ఈయన బుధవారం వలేటివారిపాలెం మండలసమాఖ్యలో విధుల్లో చేరారు. ఇప్పటివరకు కందుకూరు క్లస్టర్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు ఇన్‌చార్జి ఏపీఎంగా విధులు నిర్వహించడం గమనార్హం.

# నేటి నుంచి ఒక మాసం - ఒక గ్రామం

### - రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యం - తహసీల్దార్ వాసుదేవరావు



**పామూరు, మే 6, ప్రభాతవార్త**

రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు ఒక మాసం ఒక గ్రామం కార్యక్రమాన్ని నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు తహసీల్దార్ వాసుదేవరావు తెలిపారు. నెలలో నాలుగు గురువారాలు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు మండల సర్వేయర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆ గ్రామానికి సంబంధించిన వీఆర్వోలతో పాటు ఎంపీడీవో తదితరులు పాల్గొని గ్రామంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. నేడు గురువారం నాడు మండలంలోని వెంకట్రావుపాలెం గ్రామంలో హైస్కూల్ నందు ఏర్పాటు చేసే సమావేశానికి రైతులు గ్రామపెద్దలు ప్రజలతో చర్చ వేదిక ద్వారా వారి సమస్యలను బట్టి తక్షణ పరిష్కారమయ్యే వాటిని సభ ద్వారానే పరిష్కరించబడతాయన్నారు. భిన్నాలు అన్నదమ్ముల భాగ పంపకాలు ఇలా కొన్ని సమస్యలను సర్వే నిర్వహించి నిర్ధేశించిన సమయంలో పరిష్కరిస్తామన్నారు. ప్రతిగ్రామంలో ఒక నెల నాలుగు వారాల పాటు ప్రతి గురువారం రెవెన్యూ యంత్రాంగం ఆ గ్రామ సమస్యలపైనే దృష్టి సారించి వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తహసీల్దార్ వాసుదేవరావు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతాంగం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## టీడీపీ పార్టీ కార్యాలయ భూమి పూజలో పాల్గొన్న పామూరు టీడీపీ నాయకులు




**పామూరు, మే 6, ప్రభాతవార్త**

ఒంగోలు జిల్లా కేంద్రంలో బుధవారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ కార్యాలయం భూమి పూజ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్‌తో పాటు సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, యారవ ప్రసాద్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. 43 సంవత్సరాల తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు నుండి ఒంగోలు జిల్లా కేంద్రంలో పార్టీకార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో కనిగిరి శాసనసభ్యులు ఒంగోలు పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ తదితరులు చొరవతో మరో ఆరు నెలల్లో అధునాతనమైన పార్టీ కార్యాలయం పార్టీ కార్యకర్తలకు అందుబాటులోకి రానుందని వారు తెలిపారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి

### - జిల్లా ఐసీడీఎస్ పీడీ నాగమణి



**దర్శి, మే 6, ప్రభాతవార్త**

బుధవారం దర్శి మండలంలోని రాజంపల్లి గ్రామంలో కిశోరి వికాసం ప్రోగ్రామం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఐసీడీవెస్ పీడీ ఎం.నాగమణి ముఖ్య అతిధిగా పాల్గొని రాజంపల్లి గ్రామంలోని కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తూ బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి బాలికల హక్కుల గురించి వ్యక్తిగత పరిశుభ్రత గురించి బాలికల విద్య గురించి చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దర్శి ఎంపీపీ గోళ్ళపాటి సుధారాణి, సీడీపీవో పరిమళ, సూపర్ వైజర్ అనురాధ, హెల్త్ సూపర్‌వైజర్ రత్తమ్మ, సీఆర్‌పీ వెంకటరావు, రాజంపల్లి అంగన్‌వాడీ కార్యకర్తలు అంజమ్మ, నరసమ్మ, సుజాత, మస్తానమ్మ, సుజాత, జ్యోతి, కిశోరి బాలికలు, స్థానిక తల్లులు పాల్గొన్నారు.

## ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయ

### నూతన భవనం శంకుస్థాపనలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ



**దర్శి, మే 6, ప్రభాతవార్త**

ఒంగోలులోని భాగ్యనగర్ 4వ లైను 11వ అడ్డరోడ్డు నందు ప్రకాశం జిల్లా ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీకార్యాలయ నూతన భవనం శంకుస్థాపన కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో పాటు కలిసి పాల్గొన్న దర్శి టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్. ఈ కార్యక్రమంలో దర్శి ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, జిల్లాలోని ముఖ్య టీడీపీ నాయకులు, దర్శి నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిసెట్ ఫలితాలలో గౌతమి గ్రామర్ కుసుమాలు




**దర్శి, ప్రభాతవార్త**

2026 పాలిసెట్ ఫలితాలు మంగళవారం విడుదల అయ్యాయి. ఈ పాలిసెట్ ఫలితాల్లో దర్శి టౌన్‌కు సంబంధించి గౌతమి గ్రామర్ స్కూల్ విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారు. ఉప్పతి బిందు వైష్ణవి రాష్ట్ర 1021వ ర్యాంకు సాధించింది. అన్నములమూరి సోఫియా రాష్ట్ర 874వ ర్యాంకు సాధించింది.షేక్ రుబీనా భాను రాష్ట్ర 2978వ ర్యాంకు సాధించింది. రాష్ట్ర ర్యాంకులు సాధించిన గౌతమి గ్రామర్ స్కూల్ విద్యార్థుల్ని ఆ స్కూల్ కరస్పాండెంట్ పాపసాని రాజకేశవరెడ్డి, ప్రిన్సిపాల్ రామారావు విద్యార్థుల్ని అభినందించారు. కష్టపడి చదివి పాలిసెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకి వారి తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖైదీలకు మజ్జిగ పంపిణీ



**దర్శి, మే 6, ప్రభాతవార్త**

మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు దర్శిలోని సబ్‌జైలులోని ఖైదీలకు బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సంస్థ నిర్ణయం మేరకు ప్రతి రోజు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ చైర్మన్ డి.వరప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలర్‌పీవీ కోటేశ్వరరావు,సంస్థ కన్వీనర్ డి.వెంకట రెడ్డి, అధ్యక్షులు సీహెచ్ బసవయ్య,డైరక్టర్స్ ఎం.బ్రహ్మారెడ్డి, ఆర్.హేమ సుందరరావు, డి.నాగరాజు, ఆర్.నారాయణ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితం

### - పర్చూరులో 24 దేవాలయాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

### - టీటీడీ శ్రీవాణి ట్రస్టు నిధులు రూ.4.30 కోట్లు

### - ఏకేటగిరిలో 5, సీ కేటగిరిలో 19 దేవాలయాలకు అనుమతి



**మార్టూరు, మే 6, ప్రభాతవార్త**

పర్చూరు నియోజకవర్గంలో దేవాలయాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంగ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టీటీడీ శ్రీవాణి ట్రస్టు నిధులతో 24 దేవాలయాల నిర్మాణానికి ఎండోమెంట్స్ శాఖ పరిపాలన అనుమతులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించగా, భక్తుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషి ఫలితంగా రాష్ట్రంలోనే పర్చూరు నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలు, పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణానికి అనుమతులు లభించాయి. మొత్తం రూ.4.30 కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన విధంగా టైప్-ఏ కింద రూ.10లక్షలు, టైపు-బీ కింద రూ.15లక్షలు, టైప్-సీ కింద రూ.20లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ఇందులో భాగంగా పర్చూరు నియోజకవర్గంలో ఏ కేటగిరిలో ఐదు దేవాలయాలు, సీ కేటగిరిలో 19 దేవాలయాల నిర్మాణానికి ఆమోదం లభించింది. ఈ నిధులతో రాయి విగ్రహాలు, పన్నులు, ఇతర అవసరాల ఖర్చులు నిర్వహించవచ్చని ఉత్తర్వులో పేర్కొన్నారు. పనులను ఆమోదిత ప్రణాళికల ప్రకారం చేపట్టి ఒక సంవత్సరం లోపు పూర్తి చేయాలని ఎండోమెంట్స్ శాఖ స్పష్టం చేసింది. పనుల పురోగతిని ఆధారంగా చేసుకుని నిధులను విడతల వారీగా విడుదల చేస్తారని తెలిపింది. నిధుల విడుదల కోసం చెక్‌స్లిప్, యుటిలైజేషన్ సర్టిఫికేట్, ఎం.బుక్ ఎక్స్‌ట్రాక్ట్‌తో పాటు జీపీఎస్ ఫొటోలు సమర్పించడం తప్పనిసరి అని అధికారులు పేర్కొన్నారు. ఇంజనీరింగ్, శిల్పి సిబ్బంది పనులను తరచూ పరిశీలిస్తూ ప్రతి 15 రోజులకు ఒక సారి పురోగతి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అలాగే ఈ పనుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలు నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ గ్రామాల్లో భక్తి వాతావరణాన్ని పెంపొందించడమే లక్ష్యమని, దేవాలయాల నిర్మాణం ద్వారా గ్రామాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. పనులను త్వరలో ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## న్యాయవాదుల ఆలోచనలో మార్పు అవసరం

### - కర్ణాటక రాష్ట్ర హై కోర్టు జడ్జి కె. మన్మధరావు

**సింగరాయకొండ, మే 6,ప్రభాతవార్త**

న్యాయవాదుల ఆలోచనలో మార్పు రావాల్సిన అవసరం ఉందని కర్ణాటక రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి కె. మన్మధరావు హితవు. మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు స్థాపించి సంవత్సరం పూర్తైన సందర్భంగా బుధవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సింగరాయకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు నాయుడు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి కె. మన్మధరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.సమాజానికి న్యాయం అందించడంలో న్యాయవాదుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. కర్ణాటకలో భాషా సమస్యలు ఎదురైన సందర్భాల్లో తాను మాతృభాష అయిన తెలుగులో మాట్లాడినప్పుడు, అక్కడి న్యాయమూర్తుల్లో తెలుగు తెలిసిన వారు సహకరించారని చెప్పారు. వారి సహాయంతో చర్చలను కర్ణాటక భాషలోకి అనువదించి, జడ్జిమెంట్లను సులభంగా అందించగలిగామని వివరించారు. నైతిక విలువలు, వృత్తిపరమైన నిబద్ధతతో న్యాయవాదులు తమ బాధ్యతలను నిర్వర్తించాలని తెలిపారు. ప్రజల్లో న్యాయంపై విశ్వాసం పెంపొందించడంలో న్యాయవాదుల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు.అనంతరం న్యాయ మూర్తి మన్మధరావు ను, స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయ మూర్తి లీలా శ్యాం సుందరి లకి పుష్ప గుచ్ఛం అందించి, శాలువా తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు, ఒంగోలు, సింగరాయకొండ బారు అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.




## వెలిగొండ సొరంగంలో రాత్రంతా పర్యవేక్షణ

### - సాహస మంత్రి నిమ్మల రామానాయుడు





**పెద్దదోర్నాల, మే 6, ప్రభాతవార్త**

వెలిగొండ ప్రాజెక్టు పనులకు కొత్త ఊపు తీసుకొస్తూ రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అరుదైన సాహసానికి తెరలేపారు. మొదట వెలిగొండ ప్రాజెక్టు సందర్శనకు వచ్చినప్పుడు శ్రీశైలం హెడ్ రెగ్యులేటర్ వద్ద నుండి సొరంగ మార్గంలో 19 కిలోమీటర్లు ప్రయాణించి పెద్దదోర్నాల మండలం కొత్తూరు వద్ద సొరంగం ఎగ్జిట్ పాయింట్ వరకు స్వయంగా వెళ్లి పనులను పరిశీలించడం విశేషం. సాధారణంగా అధికారులు ఇంజనీర్లు మాత్రమే పర్యవేక్షించే ఈ క్లిష్టమైన సొరంగ మార్గంలో మంగళవారం రాత్రి మంత్రి స్వయంగా ప్రవేశించి రాత్రంతా అక్కడే గడపడం ప్రాజెక్టు పట్ల ఆయనకున్న నిబద్ధత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న శ్రద్ధ చాటి చెప్పింది. కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు పనుల పురోగతిపై సమగ్రంగా ఆరా తీశారు. సొరంగంలో భద్రతా పరిస్థితులు, యంత్రాలు పనితీరు,నీటి ప్రవాహానికి సంబంధించిన అంశాలను, సొరంగం పెచ్చులు ఊడకుండా చేపట్టే చర్యలు పరిశీలించిన మంత్రి ఎక్కడైనా లోపాలు ఉన్న సరిదిద్దే ప్రణాళికలను అధికారులకు చెప్పడం ఆయన పనితీరుకు నిదర్శనం.ఈ సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు రైతుల కల. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి కృష్ణా జలాలను అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయం.పనుల్లో ఎలాంటి అలసత్వం సహించమని హెచ్చరించారు. రాత్రంతా గడపటం, హెడ్ రెగ్యులేటర్ వద్ద నుండి సొరంగ మార్గం ద్వారా బయటికి రావడం మంత్రి ధైర్య సాహసాలను సాటిచెబుతున్నాయి.ఇలాంటి ప్రత్యక్ష పర్యవేక్షణ వలన పనులు వేగవంత మవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఏదీ ఏమైనప్పటికి సాహస మంత్రిగా, కార్యసాధకుడుగా, వెలిగొండ ప్రాజెక్టు సొరంగాలను ఇటు నుండి అటు వైపు, అటు నుండి ఇటు వైపు లోపల పరిశీలించిన తొలి మంత్రిగా నిలిచిపోయాడు. వెలిగొండ ప్రాజెక్టుపై మంత్రికి ఉన్న చిత్తశుద్ధి, ధైర్య సాహసాలకు ప్రజల హాట్సాఫ్ చెబుతున్నారు.

## ద్విచక్రవాహాన్ని ఢీ కొట్టిన కారు - వ్యక్తి మృతి




**అద్దంకి , మే 6, ప్రభాతవార్త**

మండలంలోని శ్రీనివాసనగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మృతి చెందారు. అందిన వివరాలు ప్రకారం హైదరాబాద్ నుండి వస్తున్న కారు శ్రీనివాస నగర్ వద్ద ద్విచక్ర వాహనంపై వెళుతున్న పూర్ణచంద్రరరావును కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడు పూర్ణచంద్రరరావు గాయపడ్డాడు. గాయపడిన పూర్ణచంద్రరరావును నామ్ అంబులెన్స్‌లో అద్దంకి వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ అద్దంకిలో మృతిచెందాడు.

## యం.వి.యస్.శాస్త్రికి పుట్టంరాజు వారి విశిష్ట సాహిత్య పురస్కారం ప్రదానం



**అద్దంకి, మే 6, ప్రభాతవార్త**

పుట్టంరాజు కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మల విశిష్టసాహిత్య పురస్కారం -2026ను కవి,పండితుడు,అధ్యాపకులు, ఆధ్యాత్మిక వేత్త, పాత్రికేయులు అయిన యం.వి. యస్.శాస్త్రికి సభక్తికంగా ప్రదానం చేశారు.ఈ కార్యక్రమానికి శతావధాని శ్రీమాన్ నారాయణం బాలసుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. సింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ట్రస్టు బోర్డ్ చైర్మన్ చుండూరి మురళీ సుధాకర్ అతిథిగా పాల్గొన్నారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ, సాహిత్యం సమాజాన్ని సన్మార్గంలో నడిపించే దీపస్తంభం. ఆ దిశగా శాస్త్రీ రచనలు ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయనలోని పాండిత్యం, వినయం యువతకు ఆదర్శం అని ప్రశంసించారు. పురస్కార ప్రదాతగా వ్యవహరించిన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ, సాహిత్య సేవ అనేది నిష్కామ సేవ. అక్షరారాధనలో నిమగ్నులై తెలుగు భాషకు సేవ చేస్తున్న శాస్త్రికి ఈ పురస్కారం అందించడం మా ట్రస్టుకు గౌరవకరం. వారి సేవలు ఇంకా విస్తరించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. పురస్కార గ్రహీత యం. వి. యస్. శాస్త్రి స్పందిస్తూ ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను పెంచింది. సత్యం-అహింసల మార్గంలో సాహిత్య సేవను కొనసాగిస్తాను" అని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు పక్షాన పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి , శైలజ కలిసి శాస్త్రికి రూ. 5వేల నగదు, జ్ఞాపికను అందజేశారు. పోలూరి వేంకట శివరామప్రసాదు, సుబ్బమ్మ పురస్కారగ్రహీతకు పట్టు వస్త్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో వారణాసి రఘురామశర్మ, గాడేపల్లి దివాకర దత్తు, డి.వి.యం. సత్యనారాయణ, ఆర్. వి. రాఘవరావు, సాహితీ కౌముది సభ్యులు కె. వి. పోలిరెడ్డి, నిమ్మరాజు నాగేశ్వరరావు, పెండ్యాల అంకయ్య, కందికంటి సత్యం,చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు, కె.కుమార్, యు. రాజశేఖర్,వినుకొండ సుధాకర్, వై. త్యాగరాజు, కొప్పరపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కొటిలకపూడిలో కోదండరామచంద్ర స్వామివారి

### ప్రతిష్టా మహోత్సవంలో చింతలపూడి



**అద్దంకి , మే 6, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ బుధవారం మండలంలోని కొటికలపూడి గ్రామంలో అత్యంత వైభవంగా శ్రీసీతాలక్ష్మణ హనుమత్సమేత శ్రీ కోదండరామచంద్ర స్వామి వారి దేవస్థాన ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అశోక్‌కుమార్‌కు అశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అద్దంకి మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లావణ్యకు చింతలపూడి వివాహ శుభాకాంక్షలు



**అద్దంకి , మే 6, ప్రభాతవార్త**

అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ పట్టణంలోని 5వ వార్డులోని రాజీవ్ కాలనీలో కత్తి చంద్రమోహన్ కుమార్తె లావణ్యకు వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అద్దంకి మండల వైఎస్ఆర్సీపీ కన్వీనర్ గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి ,వివిధ హోదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీ పారదర్శకంగా చేయాలి

### - జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు



**అద్దంకి , మే 6, ప్రభాతవార్త**

ఎరువుల పంపిణీ పారదర్శకంగా చేయాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో అద్దంకి నియోజక వర్గంలో ఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు డీలర్లకు ముందస్తు ఖరీఫ్ సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ లో ఎరువులు పంపిణీ సక్రమంగా చేయాలని,రికార్డుల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. పక్క జిల్లా రైతులకు ఎరువులు విక్రయించరాదన్నారు. ఎరువులు అమ్మిన వివరాలు రికార్డ్స్‌లో నమోదు చేయాలన్నారు.ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ రత్న మంజుల మాట్లాడుతూ విచక్షణా రహితంగా ఎరువుల వాడకం వలన భూమి ఆరోగ్యం తో పాటు మనుషుల ఆరోగ్యం కూడా పాడవుతుంది అని తెలిపారు. డీలర్లు కూడా రైతులకు అధిక రసాయన ఎరువుల వాడకం పై అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఎఫ్రాయిము మాట్లాడుతూ ఎరువుల అమ్మకాలు ప్రతిరోజూ ఈ పాస్ మిషన్‌లో నమోదు చేయాలన్నారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ విత్తనాల డీలర్లు ప్రతి ఒక్కరికీ బిల్లు ఇవ్వాలని, బిల్లులో లాట్ నంబర్ నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జె పంగులూరు వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి,కొరిశపాడు వ్యవసాయాధికారి రామ్మోహన్‌రెడ్డి, బల్లికురవ వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, సంతమాగులూరు వ్యవసాయాధికారి షేక్ సైదా,ఎరువులు,పురుగు మందులు డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఊటుకూరి రామ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ జాతరలో సంగీత దర్శకుడు దేవిశ్రీ సందడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం వెదురుపాక గ్రామంలో కొలువై ఉన్న పోలేరమ్మ తల్లి జాతరలో ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సందడి చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రాత్రి జాగరణ ఘనంగా నిర్వహించారు. కోరిన కోర్కెలు తీర్చే కరుణామయి పోలేరమ్మ తల్లిగా పిలువబడే ఈ జాతరలో గరగ నృత్యాలు, శక్తి వేషాలు, బుట్ట బొమ్మలు, బ్యాండ్ మేళాలు, గారడి నృత్యాలతో ఘనంగా జాతర సాగింది. మంగళవారం తీర్థం జరిపారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి పోలేరమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు దేవిశ్రీప్రసాద్ సొంత గ్రామమైన వెదురుపాక గ్రామానికి చేరుకుని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వివిధ సాంస్కృతి కార్యక్రమాలతో నృత్యాలను చేస్తూ ప్రజలను ఆనందింప చేశారు. దేవిశ్రీప్రసాద్ చూపరులు ముగ్ధులైయ్యారు. పోలేరమ్మమ్మ వారికి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. స్థానిక అంగర గుడి వద్ద ఏర్పాటుచేసిన పాక్షి క ఆలయమును భక్తులు దర్శించి అమ్మవారికి చలివిడి పానకాలతో నివేదన చేశారు. అనంతరం మేళ తాళాలతో మహాలక్ష్మి ్మ అమ్మవారిని సాగనంపి, పోలేరమ్మ వారికి తీర్థ మహోత్సవాన్ని నిర్వహించారు. పోలీసులు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు

# పారిశ్రామిక ప్రగతికి చేయూత

### ఎస్‌పిడిసిఎల్ చొరవపై వినియోగదారుల హర్షం



**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్‌పిడిసిఎల్ పరిధిలో పారిశ్రామిక విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు వీలుగా ఎస్‌పిడిసిఎల్ తీసుకున్న నిర్ణయాన్ని పలువురు వినియోగదారులు హర్షించారు. పారిశ్రామిక విద్యుత్ సమస్యల పరిష్కారానికి ఎస్‌పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి బుధవారం వినియోగదారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సంస్థ పరిధిలోని 9 జిల్లాల పారిశ్రామిక విద్యుత్ వినియోగదారులు తమ విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యయ ప్రయాసలతో తిరుపతికి రావాల్సిన అవసరం లేకుండానే ప్రతినెలా మొదటి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమస్యలను పరిష్కరించుకునేందుకు ఎపి ఎస్‌పిడిసిఎల్ అవకాశం కల్పిస్తోంది. ఎపి ఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం నుంచి మొట్టమొదటగా బుధవారం ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల నుంచి 16 మంది పారిశ్రామిక వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రైల్వేస్ ప్రతినిధి జానకి రామ్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లును సవరించాలని కోరారు. ఈ అంశంపై స్పందించిన అధికారులు విద్యుత్ బిల్లును వెంటనే సవరించి, రివైజ్డ్ బిల్లును జారీ చేశారు. అనంతరం ఆల్ స్టమ్ ప్రతినిధి మాట్లాడుతూ నిర్వహణ పనుల్లో భాగంగా విద్యుత్ అంతరాయాలను ముందుగానే తెలియజేస్తే, అందుకగుణంగా తమ కంపెనీలో నిర్వహణా పనుల్ని పూర్తి చేసుకుంటామని తెలియజేశారు. కోబాల్కో ప్రతినిధి మాట్లాడుతూ తమ సంస్థలో ఉన్న విద్యుత్ సర్వీసులన్నింటినీ ఒకే సర్వీసు కిందకు తీసుకురావాలని కోరారు. రియల్ మీ ప్రతినిధి మాట్లాడుతూ తమ కంపెనీలో విద్యుత్ లోడ్ తగ్గింపునకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా సిఎండి శివశంకర్ లోతేటి మాట్లాడుతూ పారిశ్రా మిక విద్యుత్ సమస్యలను పరిష్కరిం చేందుకు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని సంస్థ అధికారులు, సిబ్బందికి సూచించా మన్నారు. పరిశ్రమలకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడం ద్వారా పారిశ్రామిక ప్రగతికి తమవంతు చేయూతను అందించేందుకు ఎపి ఎస్‌పిడిసిఎల్ కృషి చేస్తోందని వివరించారు. అనంతరం పలువురు వినియోగ దారులు మాట్లాడుతూ పారిశ్రామిక విద్యుత్ సమస్యల్లో కొన్నింటిని అప్పటికప్పుడు పరిష్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్‌డి) కె.గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి.అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు యం.ఉమాపతి, ఎం.మురళి కుమార్, కె.సంపత్ కుమార్, జనరల్ మేనేజర్లు జగదీష్, రాజశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

## కామాంధుడికి అరగుండు. చెప్పుల దండ



**కర్నూలు, మే 6 ప్రభాతవార్త:** వివాహిత పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కామాంధుడికి బంధువులు దేహశుద్ధి చేసి అరగుండు కొట్టించి.. చెప్పుల దండ వేశారు. గ్రామంలో నడిపిస్తూ తీవ్రస్థాయిలో దూషించారు. కర్నూలు జిల్లా ఆలూరు మండలం అరికెర గ్రామానికి చెందిన రాజశేఖర్ జులాయిగా తిరుగుతుంటాడు. ఈ క్రమంలో మంగళవారం ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఆ వివాహిత భర్త ఊర్లో లేకపోవడంతో ఆమెకు ఫోన్ చేసి నీచంగా మాట్లాడాడు. ఆ విషయం వివాహిత బంధువులకు చెప్పడంతో వారు అప్పటికప్పుడు అతని పట్టుకొచ్చి తీవ్రస్థాయిలో దేహశుద్ధి చేశారు. ఇంకోసారి అలా చేయవద్దు అంటూ వార్నింగ్ ఇచ్చారు. మళ్లీ బుధవారం ఉదయం పిలిపించి అర గుండు గీసి, మెడలో చెప్పుల దండ వేసి ఊరంతా తిప్పారు. గ్రామస్తులు అతనిని అసహ్యంగా చూస్తూ బుద్ధి మాటలు చెప్పారు. ఈ అవమానంతో సదరు యువకుడి కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు.



## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఐచర్ వ్యాన్

### ఐదుగురికి గాయాలు, ఇద్దరి పరిస్థితి విషమం

**చంద్రగిరి, మే 6 ప్రభాతవార్త:** ముంగిలిపట్టు సమీపంలో బుధవారం వేకువజామున రోడ్డు జరిగింది. పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారి ముంగిళిపట్టు బ్రిడ్జి సమీపంలో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను వెనుక వస్తున్న ఐచర్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న 9 మంది కూలీలలో 5 మందికి గాయాలయ్యాయి. దామలచెరువు నుండి తిరుపతికి మామిడి కాయలు కోసేందుకు 9 మంది కూలీలతో వెళుతున్న ట్రాక్టర్ బెంగుళూరు నుండి భువనేశ్వర్ వెళుతున్న ఐచర్ వ్యాన్ వెనుక నుండి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్‌లో ప్రయాణిస్తున్న దామలచెరువు గ్రామస్థులు గిరి, శోభ, గోపి, మంజు, చంద్రశేఖర్ గాయాలపాలయ్యారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా వున్నట్లు తెలిసింది. ఎస్ఐ ప్రవళిక కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మామిడి రైతు కన్నీటి పర్యంతం

### రాలిన మామిడికి దక్కని గిట్టుబాటు ధర

**చిత్తూరు, మే 6 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రకృతి విలయ తాండవం చేయడంతో మామిడి రైతు కన్నీటి పర్యంతం అయ్యాడు. మరో పదిహేను రోజుల్లో మామిడి సీజన్ ప్రారంభం కానుండటంతో మామిడి తోటలో సాగు అయిన మామిడి పంటకు సరైన గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశించి గత మూడు నెలలుగా రైతు కంటికి రెప్పలా కాపాడుకుంటున్న మామిడి పంట మంగళవారం ఒక్కసారిగా ప్రకృతి ప్రకోపించడంతో పెద్ద ఎత్తున నేలపాలైంది. ఈ సీజన్‌లో సాగు అయిన మామిడి పంటలో సుమారు 30 శాతం పంట మంగళవారం ఒక్కరోజే వీచిన పెను గాలులకు నేలమట్టం అయ్యింది. మామిడి తోటల్లో చెట్ల కింద బుధవారం తెల్లవారుజాము వెళ్ళి చూసిన రైతులకు భారీగా మామిడి కాయలు నేలపై పడి కన్పించాయి. మరో పదిహేను రోజులు పంటను కాపాడుకుని వుంటే ఎదో ఒక గిట్టుబాటు ధర లభించి వుంటుందని భావించిన రైతులు పెను గాలులకు నేలమట్టం అయిన మామిడి కాయలను ఏరిపించడానికి కూలీలను పెట్టి అక్కడి నుండి ట్రాక్టర్లలో వేసుకుని తమ పరిధిలోని మార్కెట్ యార్డులకు వెళితే అక్కడ వ్యాపారులు మామిడి రైతులకు దిమ్మ తిరిగే షాక్ ఇచ్చారు. ఒక కేజీ మామిడి రూ.2కు కొనుగోలు చేస్తామని, అది సైతం మంచి కాయలను గ్రేడింగ్ చేసి కొనుగోలు చేస్తామని, మిగిలిన మామిడి కాయలు ఒక కేజీ రూ.1కు కొనుగోలు చేస్తామని చెప్పడంతో రైతులకు దిమ్మతిరిగింది. వీచిన పెను గాలులకు నేలమట్టం అయిన మామిడి కాయలను తోటల్లో అలాగే వదలి వేసి వుంటే తమకు ఎలాంటి నష్టం వుండేది కాదని, కూలీలను పెట్టించి తోటల్లో కాయలను ఏరిపించి అక్కడి నుండి ట్రాక్టర్ బాడుగకు తీసుకుని మార్కెట్ కమిటీకి రావడంతో మామిడి కాయలు విక్రయిస్తే వచ్చే డబ్బు కన్నా తమ జేబుల నుండి డబ్బులు పోతుండటంతో రైతుకు తలబొప్పి కట్టింది. జిల్లాలో మంగళవారం తవణంపల్లి, ఐరాల, యాదమరి, బంగారుపాళ్యం, వి.కోట, పలమనేరు, పూతలపట్టు, పెనుమూరు, కార్వేటి నగరం, జిడినెల్లూరు మండలాల పరిధిలో భారీగా పెనుగాలులు వీచాయి. ఈ పెనుగాలులతో వందలాది ఎకరాల్లో మామిడి తోటల్లో మామిడి కాయలు నేలమట్టం అయ్యాయి. మామిడి పంటపై భారీ ఆశలు పెట్టుకున్న మామిడి రైతులకు పెట్టిన పెట్టుబడి సైతం తిరిగి రాని పరిస్థితి నెలకొనడంతో ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా వుంది. ప్రభుత్వం సత్వరం ఎన్యుమరేషన్ నిర్వహించి మామిడి రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. అలాగే గాలి వానకు నేల రాలిన మామిడి కాయలకు ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాల్సి వుంది.



# ఘరానా మోసగాడు అరెస్టు

- ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకలోనూ కేసులు
- సెల్‌టవర్ ద్వారా నిందితుడిని గుర్తింపు
- అదుపులోకి తీసుకున్న విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగాలు, ఉపాధి కల్పన పెళ్లి, ప్రేమ పేరుతో తెలుగు రాష్ట్రాలు, బెంగళూరులో పలువురు యువతుల నుంచి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న పూనాటి శ్రీనివాస్ కిరణ్ బాబు ను విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడు ఇంచుమించు గత పదేళ్ళగా నేరాలకు పాల్పడుతున్నారు. విజయవాడ పోలీ సులు అతన్ని విచారించిన అనంతరం సంబంధిత చట్టాన్ని అనుసరించి నోటీసులు ఇచ్చి పంపించారు. పోలీసుల విచారణలో పూనాటి శ్రీనివాస్ కిరణ్‌బాబు తన నేరాలను అంగీకరించాడు.

ప్రకాశం జిల్లా అద్దంకి మండలం కొటికలపూడికి చెందిన పూనాటి శ్రీనివాస్ కిరణ్ బాబు ఎంసిఏ చదివాడు. అనంతరం హైదరా బాద్ వెళ్లి అక్కడ పలు సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో పనిచేశాడు. ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలోని మానవ వనరుల విభాగంలో పనిచేసే సమయంలో పరిచయమైన యువతిని మభ్యపెట్టాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. వ్యాపారం నిమిత్తం ఆమె నుంచి రూ.27 లక్షలు తీసుకున్నాడు. ఇలా మోసాల ద్వారా వచ్చిన సొమ్మును క్రికెట్ బెట్టింగ్, తాగుడు కోసం వెచ్చించేవాడు. సొమ్మును నేరుగా తీసుకోకుండా క్రికెట్ బెట్టింగ్ యాప్‌లకే బదిలీ చేయించేవాడు. కోడ్ ల్యాబ్ ఇంటర్నేషనల్ అనే సాఫ్ట్‌వేర్ కంపెనీలో హెచ్‌ఆర్ విభాగంలో పనిచేసిన కాలంలో ఇంటర్వ్యూలకు వచ్చే అభ్యర్థుల నుంచి డబ్బులు తీసుకుని 15 మందికి ఉద్యోగాలు ఇచ్చాడు. అసలు విషయం బయటపడడంతో వీరు హైదరాబాద్‌లోని మాదాపూర్, ఖమ్మం రెండో పట్టణ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. హైదరాబాద్‌లో ఉద్యోగం నుంచి తొలగించిన అనంతరం విశాఖపట్నంకు మకాం మార్చాడు. టెక్‌టన్ స్టఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో హెచ్‌ఆర్ మేనేజర్‌గా చేరాడు. సంస్థకు తెలియకుండా ఉద్యోగం కోసం వచ్చిన ఓ యువతి నుంచి రూ.లక్ష వసూలు చేశాడు. 2020లో మ్యాట్రి మోనీ, డేటింగ్ సైట్లలో ఎకౌంట్ తెరిచి మోసాలు చేయడం ప్రారంభించాడు. బెంగళూరు లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని పరిచయం చేసుకుని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. రూ.44.45 లక్షలు డబ్బులు తీసుకున్నాడు. వారి వద్ద డబ్బులు లేకపోతే రుణాలకు దరఖాస్తు చేయించి మరీ తీసుకునేవాడు. రెండు రాష్ట్రాల్లోని హైదరాబాద్, ఖమ్మం, విజయవాడ, చిత్తూరు, విశాఖపట్నం, బెంగళూరు, తదితర చోట్ల 10కి పైగా కేసులు ఉన్నాయి. రూ.2 కోట్లకు పైగా తీసుకుని మోసాలకు పాల్పడ్డాడు. ఇంకా చాలా మోసాల్లో బాధితులు ఫిర్యాదు చేయకపోవడంతో కేసులు నమోదు కాలేదు. దాంతో నిందితుడు తన నేరాలను కొనసాగించాడు. ఈ క్రమంలోనే విజయవాడకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఫోన్ చేసి ఎస్‌ఎపి సర్టిఫికేషన్ పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నించాడు. దీనిని ఆ యువతి తిరస్కరించడంతో వివిధ నెంబర్ల నుంచి ఫోన్లు, మెసేజ్‌లు పెడుతూ అసభ్యకరంగా మాట్లాడాడు. దీనిపై సైబర్ క్రైమ్‌లో కేసు నమోదు అయింది. ఆ ఫోన్ నెంబర్ల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. సిమ్‌లను కాకినాడలో యాక్టివేట్ చేసినట్లు తేలింది. అక్కడకు వెళ్లి సిమ్‌ల విక్రేతను విచారించగా, నిందితుడి ఆనవాళ్లు దొరకడంతో ప్రస్తుతం ఉపయోగిస్తున్న సిమ్ తాలూకా టవర్ లొకేషన్ ద్వారా విజయ వాడలో అరెస్ట్ చేశారు.

నిందితుడి నుంచి ఆరు సిమ్‌లు, నాలుగు మొబైళ్లను స్వాధీనం చేసుకున్నారు. హోల్‌సేల్‌గా సిమ్‌లు విక్రయిస్తుం టానని చెప్పి విజయవాడలోని ఓ దుకాణంలో శ్రీనివాస్ కిరణ్ పెద్ద ఎత్తున సిమ్‌లు కొనుగోలు చేసేవాడు. ఒక్కో విడతలో 10 చొప్పున తీసుకునేవాడు. సిమ్‌ను తన మొబైల్‌లో వేసుకుని యాక్టివేట్ చేయడు. సిమ్‌ను ఫొటో తీసి దానిని కాకినాడలోని వ్యక్తికి పంపించేవాడు. అతను యాక్టివేట్ చేసిన తర్వాత మొబైల్‌లో వేసుకుని ఉపయోగించేవాడు. ప్రతి మోసానికి కొత్త మొబైల్ ఉపయోగించేవాడు. మొబైల్ కూడా తన పేరున కొనుగోలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటాడు.

## పారిశుద్ధ్య కార్మికులను గౌరవించటం అందరి బాధ్యత



**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశుద్ధ్య కార్మికులను గౌరవించటం అందరి బాధ్యత అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) వ్యాఖ్యానించారు. విజయవాడ నగర పారిశుద్ధ్య కార్మికులకు కృతజ్ఞతలు యునైటెడ్ తెలుగు కిచెన్స్ ప్రత్యేక విందునే ఏర్పాటు చేసి గౌరవించింది. వారికి ఉపయుక్తకరమని వస్తువులు అందజేసారు. నగరంలోని యూటీకేతో జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎంపీ కేశినేని చిన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బందిని గౌరవించిన యునైటెడ్ తెలుగు కిచెన్ హోటల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా సిద్ధం చేసిన తెలుగు వంటకాలను వడ్డించారు. యూటీకే ప్రారంభం నుంచి జనాదరణ పొందిన రుచులతో ఈ విందు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విజయవాడ లో కౌశిక్ కోగంటి, తేజి పిన్నమనేని స్థాపించిన యూటీకే మన భాష మన భోజనం అనే భావనతో తెలుగు వంటకాల ప్రత్యేకతను నిలబెట్టే లక్ష్యంతో ప్రారంభమైంది.

నగరంలోని విశాలమైన ప్రధాన కేంద్రం నుంచి ప్రారంభమైన ఈ సంస్థ. ప్రస్తుతం హైదరాబాద్ బెంగుళూరు నగరాలకు విస్తరించి, తెలుగు ఆహార సంస్కృతిని విస్తృత స్థాయిలో పరిచయం చేస్తోంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి ఎంపీ కేసినేని శివనాథ్, నూర్ భాషా సంఘం ఛైర్మన్ నాగుల్ మీరా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రా సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ పోతుల బాలకోటయ్య, విజయ డైరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, నాగమంత కార్పొరేషన్ ఛైర్మన్ ఎరబోతు రమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీవాణి, తదితరులు కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు.

# అహ్మద్ బాబుపై ఆరోపణలు నిజం కాదు

### - సిఎస్‌కు వాణిజ్య పన్నులు శాఖ ఉద్యోగ సంఘాలు నేతల వివరణ



**సచివాలయం, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వాణిజ్య పన్నులు శాఖ ఉన్నతాధికారి అహ్మద్ బాబుపై కొందరు పనిగట్టుకుని వ్యక్తిగత ప్రయోజనాల కోసం అభియోగాలు చేస్తున్నారని ఆ శాఖ ఉద్యోగులు ఆరోపించారు. బాబు సమర్ధవంతమైన అధికారని పేర్కొంటూ ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌ని వాణిజ్య పన్నుల శాఖలోని అన్ని సంఘాల నాయకులు బుధవారం ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. తమ శాఖలో నెలకున్న, జరుగుతున్న పరిస్థితుల్ని ఆయనకు వివరించారు. వాణిజ్య పన్నులు శాఖ ఉన్నతాధికారి అహ్మద్ బాబు వచ్చిన తర్వాత అన్ని కేడర్లలో కూడా ప్రమోషన్స్ ఇవ్వడం జరిగిందని వివరించారు. అలాగే ఆధునిక టెక్నాలజీని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా ఎనాల్టీస్ సెంటర్ ద్వారా, పన్నుల రాబడిని పెంచి రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో శాఖను ముందు ఉంచారని తెలిపారు. ఈ మేరకు సిఎస్ సాయి ప్రసాద్‌కు వినతి పత్రం అందజేసారు. తమ శాఖలో అంతా సక్రమంగా సవ్యంగానే కొనసాగుతుందని వివరించారు. ఒక సంఘం తప్ప శాఖలో ఉన్న అన్ని సంఘ నాయకులు అందరూ ఐక్యంగా ఉన్నామని ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ కమిషనర్‌కు సవివరంగా తెలిపారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉద్యోగుల్ని అధికారుల్ని ఇబ్బంది పెట్టటం తల్లి లాంటి వాణిజ్య పన్నులు శాఖని రోడ్డు మీదకి తీసుకురావటాన్ని అన్ని సంఘాలు ముక్తకంఠంతో ఖండించాయి. చీఫ్ సెక్రటరీని వాణిజ్య పన్నుల శాఖ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు తోట రాజశేఖర్, వాణిజ్య పనుల శాఖ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ సంఘ అధ్యక్షులు నిర్మల జ్యోతి, జిఎస్టి ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పురుషోత్తమ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల కళ్యాణ్ కుమార్, ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కన్వీనర్ రాజ్యలక్ష్మి, ఎపి ఎన్జీజి అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ వేణుగోపాల్ తదితరులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసిన వారిలో ఉన్నారు.



# స్మార్ట్‌సిటీలో చెత్త కనిపించరాదు

### వినూత్నంగా ఇన్‌ఛార్జి కమిషనర్ తనిఖీలు

**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో చెత్తాచెదారంతో ఉన్న ఖాళీ స్థలాలకు నోటీసులు ఇచ్చి శుభ్రం చేయించాలని, లేకుంటే జరిమానాలు విధించాలని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ శారదాదేవి అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించారు. కొన్ని ప్రాంతాలకు ఇంచార్జి కమిషనర్ స్వయంగా స్కూటర్ పై వెళ్లి పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం వేయడం వలన అపరిశుభ్రంగా ఉందని తెలిపారు. దీంతో దోమలు పెరిగి, అపరిశుభ్రతతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. వెంటనే శుభ్రం చేయాలని స్థల యజమానులకు నోటీసులు ఇవ్వాలని, లేదా జరిమానాలు విధించి శుభ్రం చేయించాలని అధికారులకు సూచించారు. డ్రైనేజి కాలువల్లో చెత్త నిలబడకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అక్రమ నిర్మాణాలను ముందే గుర్తించి అడ్డుకోవాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. ఇన్‌ఛార్జి కమిషనర్ వెంట ఆరోగ్య శాఖ అధికారులు, ఎసిపిలు, స్వర్ణ వార్డు కార్యదర్శులున్నారు.



## తాతయ్యగుంట గంగమ్మకు ఏకవీర సేవా ఫౌండేషన్ సారె

**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తాతయ్యగుంట గంగమ్మకు జాతర ఉత్సవాల్లో రెండవరోజు బుధవారం ఏకవీర సేవా ఫౌండేషన్ తరఫున గంగమ్మకు సారె సమర్పించారు. ప్రతాప్‌స్వామి ఆధ్వర్యంలో గంగమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా 'సారె' సమర్పించారు. ఈ పవిత్ర సారెలో పట్టుచీరలు, పుష్పాలు, పసుపు కుంకుమలు, పవిత్ర దారాలు, పండ్లు తదితర మంగళ ద్రవ్యాలు సమర్పించి గంగమ్మ తల్లి అనుగ్రహం కోరారు. గ్రామదేవతపై అపారమైన భక్తి, సంస్కృతి పరిరక్షణ భావంతో అత్యంత వైభవంగా నిర్వహించబడింది. గంగమ్మమ్మ తల్లి కటాక్షం ప్రజలపై ఎల్లప్పుడూ నిలిచి ఉండాలని, లోకక్షేమం, వర్షాభివృద్ధి, పంటల సస్యశ్యామలం, ప్రజల ఆయురారోగ్యాలు కలగాలని ప్రతాప్ స్వామి ప్రార్థనలు నిర్వహించారు. రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, మిట్టపల్లి బ్రహ్మానందం, పోలే జనార్దన్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, టీచర్ తిరుమలయ్య, గోవిందు, ఆది గురు స్వామి, పురోహితుడు సురేష్ స్వామి, కేశవరెడ్డి, రామకృష్ణ తదితరులు వివిధ వేషధారణల్లో పాల్గొన్నారు.

# నమో నారసింహా!

### వైభవంగా లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవం

- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పయ్యావుల కేశవ్
- రథోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు
- వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు



**ఉరవకొండ, మే 6 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పెన్నహోబిళ క్షేత్రంలో వెలసిన లక్ష్మీనరసింహ స్వామివార్ల బ్రహ్మ రథోత్సవం స్వస్తిశ్రీ పరాభవనామ సంవత్సరం వైశాఖ శుద్ధ బహుళ పంచమి బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగింది. గతనెల 28వ తేది శుద్ధ ద్వాదశి శుక్రవారం నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, బలిహరణ, మంగళహారతి కార్యక్రమాల కొనసాగాయి. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతో కలిసి మేళ తాళలు మంగళవాయిద్యాల నడుమ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న మంత్రి, విప్‌లకు దేవాదాయ శాఖ జిల్లా ఏసీ గంజి మల్లికార్జున ప్రసాద్ ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు పట్టువస్త్రాలతో ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేతుడైన నృసింహస్వామి వారి ఉత్సవమూర్తుల పల్లకీను మంత్రి పయ్యావుల కేశవ్ మోస్తూ మేళతాళాల నడుమ ప్రత్యేకంగా ముస్తాబుచేసిన రథంవద్దకు తీసుకురాగా రథంలో ప్రతిష్టించి బ్రాహ్మణులు మడుగుతేరు కార్యక్రమాన్ని శాస్త్రోత్తంగా నిర్వహించగా మంత్రి పయ్యావుల కేశవ్ రథాన్ని లాగారు. సాయంత్రం రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వేలాదిగా తరలివచ్చిన భక్తులు నమో నారసింహ అంటూ బ్రహ్మ రథాన్ని (ధూళోత్సవం) నిర్వహించారు. ఉద్భవలక్ష్మి ఆలయం వద్ద నుండి ప్రధాన ఆలయమున్న కొండచుట్టూ రథాన్ని లాగి 5.30 గంటలకు తిరిగి యథాస్థానానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవ కార్యక్రమం 40 నిమిషాలపాటు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ రేగటి నాగరాజు, గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాసులు, మార్కెట్ యార్డు ఛైర్మెన్ నరిశేటి విజయ భాస్కర్, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ గౌతమ్‌కుమార్, కూటమి నాయకులు, తహశీల్దార్ తహశీల్దార్ పాటిల్ భోగనగౌడ్, అర్చకులు ద్వారకనాథాచార్యులు, బాలాజీచార్, గుండురావుస్వామి, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**భక్తులతో కిక్కిరిసిన పెన్నహోబిళ క్షేత్రం:** లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మ రథోత్సవ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు తరలిరావడంతో పెన్నహోబిళ క్షేత్రం కిక్కిరిసింది. రథోత్సవ సమయానికి మాడవీధులన్నీ ఇసుకేస్తే రాలనంత జనంతో నిండిపోయాయి. భక్తులు తలనీలాలు సమర్పించి కొండపైన లక్ష్మీనరసింహస్వామిని కొండ కింద ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**భారీ పోలీస్ బందోబస్తు:** బ్రహ్మ రథోత్సవ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు పర్యవేక్షణలో ఉరవకొండ యుపీఎస్ సీఐ మహానంది ఆధ్వర్యంలో ఉరవకొండ, విడపనకల్లు వజ్రకరూరు, కూడేరు, గుంతకల్లు, బెలుగుప్ప తదితర పోలీస్ స్టేషన్‌లకు చెందిన సీఐలు, ఎస్ఐలు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి భీమలింగయ్య ఆధ్వర్యంలో సిబ్బంది ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రథోత్సవంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా సజావుగా కొనసాగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**జాతీయ రహదారిలో స్తంభించిన ట్రాఫిక్:** రథోత్సవ కార్యక్రమం అనంతరం భక్తులు తిరిగి గమ్యస్థానాలకు చేరుకోవడానికి ఒక్కసారిగా రోడ్లపైకి రావడంతో అనంతపురం–బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో ట్రాఫిక్ స్తంభించింది. ద్విచక్రవాహనాలు, చిన్న పెద్ద వాహనాలన్నీ రోడ్డుపై చాలాసేపు ఎక్కడివక్కడ నిలిపోవాల్సి వచ్చింది. పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు.

## రేపటి నుంచి ఎపిపిజి సెట్ పరీక్షలు

**తిరుపతి విద్య, మే 6 ప్రభాతవార్త:** ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ఎస్వీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీపీజీసెట్ 2028 ప్రవేశ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నట్లు పీజీసెట్ ఛైర్మన్, ఎస్వీయూ వీసీ టాటా నర్సింగరావు తెలిపారు. బుధవారం ఎస్వీయూ వీసీ ఛాంబర్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 17 యూనివర్సిటీలలో సుమారు 30 సబ్జెక్టులకు సంబంధించి పీజీ కోర్సులల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న పీజీసెట్ ఈనెల 11వ తేదీ వరకు ప్రతి రోజు మూడు సెషన్లలో జరుగుతుందని చెప్పారు. పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 13 ఉమ్మడి జిల్లాలలో 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 19,118 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే పరీక్ష తొలి సెషన్ ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు, రెండవ సెషన్ మధ్యాహ్నం 12.30 నుంచి2 గంటల వరకు, మూడవ సెషన్ సాయంత్రం 4గంటల నుంచి 5.30 వరకు జరుగుతాయని వెల్లడించారు.



## ప్రతి పేదవాడికి వైద్యం అందించాలి: మంత్రి సత్యకుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రతినిధి, మే 6 ప్రభాతవార్త:** రాజకీయ నాయకులైనా, అధికారులులైనా మనమంతా ప్రజా సేవకులమని గుర్తుంచుకోవాలని, పటిష్టమైన ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ను సందర్శించారు. సుదూర ప్రాంతాల నుండి హాస్పిటల్‌కు వచ్చే ప్రతి పేదవాడికి క్షేత్రస్థాయిలో వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆయన వెంట జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, కాకినాడ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తు రాజశేఖరం, జీజీహెచ్ వైద్య అధికారులతో కలిసి జీజీహెచ్‌లోని ఈఎన్టీ బ్లాకులోని డీ ఎడిక్షన్ వార్డును పరిశీలించారు. చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్.పీ.ఎం బ్లాక్‌లో వివిధ విభాగాల హెచ్వోడీలు, ఆర్ఎంపీ ఫ్యాకల్టీల ఇతర వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఆర్ఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ విష్ణువర్ధన్, డీఎంహెచ్ఓ డా జె.నరసింహ నాయక్, జీజీహెచ్ ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్. శ్రీనివాసన్, ఎన్టీఆర్ వైద్య సేవల సమన్వయకర్త డాక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# సింహపురిలో మహానాడు పనులకు భూమిపూజ

● ఇఫ్కో సెజ్లో లక్షలాది కార్యకర్తలకు సరిపడా భారీ ఏర్పాట్లు ● మే 27 నుంచి మూడు రోజుల పాటు టిడిపి మహాసభలు

**కొడవలూరు (నెల్లూరు), మే 6 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షిక మహాసభమహానాడు" నిర్వహణకు నెల్లూరు జిల్లా సిద్ధమవుతోంది. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా సింహపురి వేదికగా మహానాడు జరగనుండటంతో జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. కొడవలూరు మండలం రేగడిచెలిక లోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో బుధవారం ఉదయం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు, వెంకటగిరి పోలేరమ్మ కుంకుమ, పెంచలకోన గంధాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి దంపతులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, మహానాడు కార్యకర్తలకు పండుగలాంటిదని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు 2200 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఇఫ్కో సెజ్ను వేదికగా ఎంపిక చేశామని తెలిపారు. లక్షలాది మంది కార్యకర్తలు తరలివచ్చినా ఎలాంటి ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే కీలక తీర్మానాలు మహానాడులో తీసుకోబోతున్నట్లు



వెల్లడించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాకు మహానాడు రావడం చారిత్రాత్మకమన్నారు. జిల్లా నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో మహానాడును రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే ప్రతి కార్యకర్తకు ఆతిథ్య సత్కారాల్లో ఎలాంటి లోటు ఉండదన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ మహానాడు విజయవంతానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. పార్టీ పిలుపు వచ్చిన ప్రతిసారీ నెల్లూరు జిల్లా ముందుండేదని, ఈసారి కూడా మహానాడును ఘనవిజయంగా నిలబెడతామని పేర్కొన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ "శభాష్" అని పార్టీ అధిష్టానం మెచ్చుకునేలా మహానాడు నిర్వహిస్తామని తెలిపారు. నెల్లూరు జిల్లాకు వచ్చిన ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు. కార్యకర్తలకు మూడు రోజుల పాటు పండుగ వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ మహానాడు నిర్వహణ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో మహానాడును చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తామని పేర్కొన్నారు. భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పాశం సునీల్కుమార్, టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఏపీ ఇన్ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ చైర్మన్ జెడ్ శివప్రసాద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వేతనాల కమిటీ చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్లు రూప్కుమార్ యాదవ్, తహసీన్,రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు, కొడవలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ రావు, తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ల నాయుడు, ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎర్రచందనంలో మరో పుష్పల అరెస్ట్

- రూ.కోటి ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం



**తిరుపతి, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** శేషాచలం అడవుల నుండి ఎర్రచందనం దుంగలు తరలించిన మరో కీలక స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి కోటి రూపాయలు విలువైన 35 ఎర్రచందనం దుంగలు, కారు స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ, టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బరాయుడు మీడియాకు వెల్లడించారు. ఎర్రచందనం అక్రమ రవాణా కేసులలో తప్పించుకొని తిరుగు తున్న అంతర రాష్ట్ర ముద్దాయిలపై కొనసాగుతున్న టాస్క్ ఫోర్సు ఆపరేషన్స్‌లో తమిళనాడు నీలగిరి జిల్లా రామచందోట్కగిరికి చెందిన ఎక్సోడెస్ అలెగ్జాండర్‌ను కోయంబత్తూర్ మెట్టుపాళ్యంకు చెందిన శేఖర్‌ను బుధవారం టాస్క్‌ఫోర్స్ అరెస్టుచేసింది. మంగళవారం పట్టుబడిన కీలక స్మగ్లర్ సమాచారంతో మరో పుష్పలను అరెస్ట్ చేశారు. 1 కోటి విలువైన 35 ఎర్ర చందనందుంగలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు చీఫ్ యల్. సుబ్బరాయుడు చెప్పారు.



## ఇకనైనా మారకపోతే కఠిన చర్యలు

రౌడీ షీటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి ఎఎస్పీ అంకిత సురానా కౌన్సెలింగ్

**హిందూపురం, మే 6 ప్రభాతవార్త:** మీ పిల్లలను, కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని ఇకనైనా తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని సత్యసాయి జిల్లా అదనపు ఎస్పీ అంకిత సురాన రౌడీషీటర్లను హెచ్చరించారు. పట్టణంలో బుధవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా జిల్లా అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో హిందూపురం డి.ఎస్.పి కెవి మహేష్ నేతృత్వంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలు రౌడీషీటర్ల నివాసాల వద్దకు వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ జిల్లాలో వినూత్నమైన రీతిలో టాప్ రౌడీ షీటర్ల కార్యకలాపాలు వారి కదలికలపై దృష్టి పెట్టడమే కాక ప్రతిరోజు వారు ఏమి చేస్తున్నారు, వారి జీవన విధానం ఏమిటి.. మళ్లీ ఏమైనా నేరాలకు పాల్పడుతున్నారా వారి నడవడికపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆ దిశగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ పీస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పోలీస్ అధికారులు రౌడీషీటర్ ఇళ్ల వద్దకే వెళ్లి కౌన్సిలింగ్ ఇస్తూ సత్ప్రవర్తనతో ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో హిందూపురంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన ఐపీఎస్, డి.ఎస్.పి కెవి మహేష్‌తో కలిసి గుడ్డం కాలనీ, బోయ వీధి, రహమత్పూర్, నింకంపల్లి, మోతుకపల్లి లలో పర్యటించారు. పలుమార్లు గొడవలలో పాల్గొని, ఎక్కువ కేసులు నమోదై, రౌడీ షీట్లు ఓపెన్ చేయబడిన వారి ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. అనంతరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడుతూ భవిష్యత్తులో మళ్లీ గొడవల్లో పాల్గొంటే, వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు, పట్టణ బహిష్కరణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. కనీసం 3 నుండి 10 కేసుల వరకు నమోదు అయ పట్టణంలో యాక్టివ్‌గా ఉండి తరచుగా గొడవలలో పాల్గొంటున్నందున రౌడీ షీటర్లతోపాటు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అంతేకాకుండా హిందూపురం పట్టణంలో మిగిలిన రౌడీ షీటర్ల ఇళ్లలో కూడా దశలవారీగా తనిఖీలు నిర్వహించబడతాయని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కూడా ఇలాంటి కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడమైనది. కార్యక్రమంలో సిఐలు జనార్ధన్, కరీం, ఆంజనేయులు, ఎస్సైలు రాజేష్, లింగన్న, ప్రసన్న మొదలగు వారు పాల్గొన్నారు.



## ధర్మవరంలో ఏటిఎం ఎత్తుకెళ్లారు!

**ధర్మవరం, మే 6 ప్రభాతవార్త:** ధర్మవరంలోని పుట్టపర్తికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఉన్న ఐడీఎఫ్సీ ఏటీఎం మిషన్ను అంతరాష్ట్ర దొంగలముఠా దొంగతనం చేశారు. వన్ టౌన్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు బుధవారం తెల్లవారుజామున దొంగలు ఏటీఎం మిషన్‌ను చోరీచేశారు. దాదాపు 8మంది బొలోరో వాహనంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంకు ఏటీఎం వదకు వచ్చారు. మొదట ఏటీఎం మిషన్ను ఇనుపరాడ్లతో కదిలించి అనంతరం మిషన్కు తాడును చుట్టారు. ఆ తాడును బయట ఉన్న బొలెరో వాహనానికి కట్టారు, వాహనాన్ని ముందుకు నడపడంతో ఏటీఎం సెంటర్కు ఉన్న గ్లాస్కు డోరు తాడు తగిలి డోర్ మొత్తం ధ్వంసమైంది. వాహనాన్ని వేగంగా నడపడంతో ఏటీఎం మిషన్ బయటకు వచ్చి పడింది. ఏటీఎం మిషన్ను బయటకు లాగిన సమయంలో పెద్ద శబ్దం రావడంతో నిద్రలో ఉన్న స్థానికులు బ్యాంకు పైన ఉన్న వారు బయటకు వచ్చి చూడగా బొలోరో వాహనంలో దొంగలు పారిపోవడాన్ని గుర్తించారు. విషయం తెలుసుకున్న బ్యాంకు మేనేజర్ లోక్ నాథ్ ఉదయం ఖిబ్యాంకు వద్దకు చేరుకున్నారు. ఏటీఎం మిషన్లో రూ.7.50లక్షలు దాకా నగదు ఉన్నట్టు తెలిపారు. విషయం తెలుసుకున్న ధర్మవరం ఇన్చార్జ్ డీఎస్పీ నరసింగప్ప, వన్ టౌన్ ఎస్ఐ ఉమాదేవి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం బొలోరో వాహనం గాంధీనగర్, కొత్తపేట సర్కిల్ మీదుగా ఉప్పునేశనపల్లిమీదుగా జాతీయ రహదారివైపు వెళ్లినట్టు తెలుసుకున్న పోలీసులు ఆ రూట్లో ఉండే సీసీ కెమరాలను పరిశీలిస్తున్నారు.

# 19న కావలికి సిఎం చంద్రబాబు

● 'మత్స్యకార భరోసా' కార్యక్రమానికి హాజరు ● స్థలపరిశీలన చేసిన కావలి ఎమ్మెల్యే



**కావలి (నెల్లూరు), మే 6 ప్రభాతవార్త:** రాష్ట్రంలో సముద్రవేట నిషేద సమయంలో జీనోపాధి కోల్పోయి మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్యకార భరోసా పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఏటా రూ.20వేలు ఆర్తికసాయం అందజేస్తోంది. ఈ పథకం ద్వారా వేలాది మత్స్యకార కుటుంబాలు ఉపశమనం పొందుతున్న నేపథ్యంలో ఈనెల 19వ తేదిన కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హజరు కావడం పట్ల మత్స్యకారుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించేందుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుతో పాటు అన్ని శాఖల అధికారులతో కలసి బుధవారం తుమ్మలపెంట గ్రామాన్ని సందర్శించడం జరిగింది. సభా ప్రాంగణం, పార్కింగ్, తాగునీరు, భద్రత, రవాణా వంటి ఏర్పాట్లను పరిశీలిస్తూ అదికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపుత్రులు సముద్ర వేట నిషేద సమయంలో ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొనే మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు మత్స్యకార భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 19న సిఎం స్వయంగా విచ్చేసి మత్స్యకారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. సిఎం రాక తుమ్మలపెంట గ్రామానికి గౌరవకారణమని తెలిపారు.ఈ కార్యక్రమానికి అందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ ఎలీషా, డిఎస్పి వి.రమణకుమార్, తహశీల్దార్ శ్రావన్ కుమార్, రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామక్రిష్ణ అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

# చింతలదేవి జాతీయ కామధేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ప్రత్యేక యాక్షన్‌ప్లాన్

## మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**కావలి (నెల్లూరు), మే 6 ప్రభాతవార్త:** కొండాపురం మండలంలోని చింతలదేవి జాతీయ కామధేను పశుగణాభివృద్ధి సంస్థ అభివృద్ధిపై కావలి, ఉదయగిరి, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పవుసంవర్ధక శాఖ అధికారులతో ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. బ్రీడింగ్ సెంటర్ ప్రస్తుత స్థితిగతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మంత్రి ఆనంకు పశుసంవర్ధకశాఖ ఇన్చార్జ్ జాయింట్ డైరెక్టర్ వివరించడం జరిగింది. అనంతరం మంత్రి మౌళిక వసుతులు పనుల పురోగతి కోసం ఏపిఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, రూరల్ వాటర్ సప్లై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. చింతలదేవి పశుగణాభివృద్ధి కేంద్రాన్ని జాతీయస్థాయిలో ఆదర్శ క్షేత్రంగా తయారు చేస్తామన్నారు. 2500 ఎకరాల్లో ఉన్న ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేసి మేలుజాతి పశుసంపదను ఉత్పత్తి చేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. 19రకాల జాతుల పశువులు ఈ క్షేత్రంలో సంరక్షణలో ఉన్నాయన్నారు. వీటిని కాపాడుకుటూ దేశీయ పశుజాతుల సంరక్షణ, అభివృద్ధి, పాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, ఉన్నత జన్యు లక్షణాల అభివృద్ధికి వేగంగా చర్యలు తీసుకుంటాం అన్నారు.

బ్రీడింగ్ సెంటర్‌కు నీటిసరఫరాపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. జాతీయస్థాయిలో ఈ బ్రీడింగ్ సెంటర్‌కు మంచి గుర్తింపు తీసుకువచ్చేందుకు పాడి పరిశ్రమ అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. త్వరలోనే ఒకయాక్షన్ ప్లాన్ తయారు చేసి ఈ క్షేత్రం అభివృద్ధికి నిర్ణయం తీసుకోవడం జరురుతుందన్నారు.

# 14వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టులు: మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త-వైద్యం:** రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద మరో 14 వేల కోట్లు మంజూరు కానున్నాయని మంత్రి నారాయణ వెల్లడించారు. ముఖ్యంగా నెల్లూరు అభివీద్ది కోసం 700 కోట్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంత నిధులు రాబట్టి అభివృద్ధి చేస్తుంటే వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దారినిపోయే దానయ్యలు ఇచ్చే సమాచారంతో తప్పుడు ఆరోపణలు చేస్తే అభాసుపాలు కాక తప్పదని హెచ్చరించారు. ఆర్టీఐ ద్వారా రాయల్‌గా సమాచారం సేకరించి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని విపక్షాలకు హామీ ఇచ్చారు. గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి ఇప్పుడు జరుగుతోంది, ఇవేమీ తెలుసుకోకుండా వైఎస్సార్‌సీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు, ఎందుకు చేస్తున్నారో కూడా వాళ్లకే తెలీదు, దారినపోయే దానయ్యలు ఇచ్చే సమాచారంతో బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు, సరైన సమాచారం కావాలంటే ఆర్టీఐ ద్వారా రాయల్‌గా తీసుకోవచ్చు, తప్పుడు ఆరోపణలు చేస్తే అబాసుపాలు కాక తప్పదని హెచ్చరించారు. బుధవారం నెల్లూరులోని ఎన్టీఆర్ నగర్‌లో మంత్రి నారాయణ పర్యటించి, క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాల మంజూరుకు కృషి చేస్తానని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నేతల విమర్శలపై నిప్పులు చెరిగారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత అశోక్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఏడీసీ హేమలత, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ మహిళా విభాగం నేతలు కపిర రేవతి, రాజేశ్వరి, డివిజన్ క్లస్టర్ ఆవుల శ్రీనివాస్, ప్రెసిడెంట్ నాగేంద్ర, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ల బోధనాస్పత్రిలో 20 నుంచి ఒపి సేవలు

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** పిడుగురాళ్ల బోధనాసుపత్రిలో ఈ నెల 20 నుంచి అవుట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) సేవలు ప్రారంభిస్తామని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. వైద్య కళాశాలలు, వసతిగృహాల నిర్మాణం, వైద్య సిబ్బంది నియామకాలపై సచివాలయంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలో ఎంబీబీఎస్ ప్రవేశాలకు అనుగుణంగా బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. డీఎంఈ, డీపీహెచ్, గుంటూరు ఆర్డీ, జిల్లా కలెక్టర్ స్థాయిలో నియామకాలను ఈ నెలాఖరు లోగా పూర్తిచేయాలన్నారు. అవసరమైతే ఒప్పంద పద్దతిలో బోధన సిబ్బందిని నియమించాలని సూచించారు. ఆసుపత్రిలో ఓపీ సేవలు అందుబాటులోకి వస్తున్న విషయం ప్రజలకు చెప్పాలన్నారు. రోగులు ఆసుపత్రికి చేరుకునేలా రవాణా సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. నిర్మాణ సంస్థ యాజమాన్యంతో ఫోన్లో మాట్లాడి మే 20 లోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. సమావేశంలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, ఇన్ఛార్జి డీఎంఈ రాధికారెడ్డి, డీపీహెచ్ పద్మావతి, ఏపీఎంఎస్ఐడీసీ సీఈ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మైనారిటీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మైనార్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ స్పష్టం చేశారు. బుధవారం అమరావతిలోని ఏపీ అసెంబ్లీలో మైనార్టీస్ సంక్షేమ కమిటీ చైర్మన్ మహ్మద్ నసీర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. మహ్మద్ నసీర్ మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మైనారిటీలకు ప్రాధాన్యం కల్పిస్తామన్నారు. పీఎంజేవీవై కింద రూ.275 కోట్ల నిధుల విడుదల చేసినట్లు చెప్పారు. మైనారిటీల అభివృద్ధికి రూ.1000 కోట్ల డీపీఆర్‌లు సిద్ధం చేశామని పేర్కొన్నారు. గుంటూరు, నంద్యాలలో అభివృద్ధి పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.ఇమామ్, మోజన్ల బకాయి గౌరవ వేతనాల విడుదల చేసినట్లు ఆయన వివరించారు. అర్హులైన వారికి కొత్తగా గౌరవ వేతనాల ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రార్థనాలయాలకు పొజిషన్ సర్టిఫికెట్స్ పైనా చర్యలు తీసుకుంటామన్నారు. ముస్లిం మహిళల సాధికారతకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. మైనారిటీలలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం రూ.20 కోట్ల నిధులు కేటాయించామన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే మైనారిటీ విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తామని చైర్మన్ మహ్మద్ నసీర్ తెలిపారు.



## పిడుగుపాటుకు గొర్రెల కాపరి బలి

**పెళ్లకూరు(తిరుపతి జిల్లా), మే 6 ప్రభాతవార్త:** రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన సంచి సిద్ధార్ధన (48) బుధవారం పిడుగు పాటు గురై మృతి చెందాడు. శిరసనంబేడు గ్రామానికి చెందిన సంచి సిద్ధార్ధన బుధవారం గొర్రెల మందను తీసుకుని మేపుకోసమని పొలంలోకి వెళ్లగా ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో కూడిన జల్లులకు పిడుగు పడడంతో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మృతుడు సిద్ధార్ధనకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనుకోకుండా జరిగిన ఈ విషాద సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## నిరంతర విద్యుత్ సరఫరా: సిఎండి

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని పీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డిఆదేశించారు. పీసీపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సీఎండీ పి. పుల్లారెడ్డి బుధవారం అన్ని జిల్లాల సూపరింటెండింగ్ ఇంజినీర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫీడర్ లెవెల్ సోలరైజేషన్, ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సోలార్ రూఫ్‌టాప్ వ్యవస్థల ఏర్పాటు పీఎం సూర్య ఘర్ పథకం అమలు పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ వినియోగదారులకు వేగవంతమైన సేవలు అందించాలని రెవెన్యూ వసూళ్ల 100 శాతం సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లో వోల్టేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫీడర్లను ఎటువంటి బ్రేక్‌డౌన్‌లు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. బిల్లింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని నూతనంగా నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్ల పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. . అదేవిధంగా వాట్సాప్ గవర్నెన్స్ సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. రాష్ట్రంలో విద్యుత్ సేవలు మెరుగుపడుతున్నాయని, మూడు ప్రశ్నల ఆధారంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఏపీసీపీడీసీఎల్‌కు 78.1 శాతం సానుకూల స్పందన లభించిందని తెలిపారు. ఈ శాతాన్ని 90 శాతానికి పైగా తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే ఆర్‌డిఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డైరెక్టర్ మురళీకృష్ణ యాదవ్, డైరెక్టర్ టి.వి.ఎస్.ఎన్.మూర్తి డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సీజీఎంలు, జీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్‌కి ఘన స్వాగతం

నెల్లూరు, మే 6, ప్రభాతవార్త-వైద్యం: బుధవారం నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ రివ్యూ మీటింగ్‌కి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుకి నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతి కుమారి, గ్రంధాలయ ఉద్యోగస్తులు, రీడర్స్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రివ్యూ మీటింగ్‌లో పాల్గొని గ్రంధాలయ సిబ్బంది గ్రంధాలయ అభివృద్ధి కోసం పని చేయాలని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రంధాలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర కేంద్ర గ్రంధాలయాన్ని అమరావతిలో 10 ఎకరాలలో 150 కోట్లతో డిజిటలైజేషన్‌తో కూడిన గ్రంధాలయాన్ని నిర్మించబోతున్నామని, అదే విధంగా నెల్లూరు జిల్లా కేంద్ర గ్రంధాలయం నూతన భవనం కొద్దిపాటి పని మాత్రమే జరిగి అసంపూర్తిగా ఆగిపోయి ఉంది. దానిని పూర్తి చేసి నూతన భవనాన్ని ప్రారంభించే విధంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మేకపాటి శాంతికుమారి కృషి చేస్తున్నారని, నా వంతు సహకారం కూడా అందించి జిల్లా మంత్రి పొంగూరు నారాయణతో మాట్లాడి జిల్లా కేంద్ర గ్రంధాలయం నూతన భవనం పూర్తయ్యే విధంగా చేస్తామని, నెలూ్రు జిల్లా గ్రంధాలయ అభివృద్ధికి మా చైర్‌పర్సన్ కృషి చేస్తున్నారని, పాఠకులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు.

## 'మానవ అక్రమ రవాణా బాధితులకు పరిహారం'

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణా బాధితులకు త్వరితగతిన పరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ వెల్లడించారు. ఈ పరిహారం చెల్లింపులో ఆలస్యం ఉండకూడదని తెలిపారు. బుధవారం అమరావతిలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ విభాగాల సమన్వయం పెంపొందించేందుకు ఆన్‌లైన్ మీటింగ్స్ ఎంతో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బాధితులకు నష్టపరిహారం చెల్లింపుల్లో ప్రాక్టికల్ సమస్యల గురించి చర్చించామని చెప్పారు. అర్హత, నిర్ధారణ, నిధుల విడుదలలో అడ్డంకులు ఉన్నట్లు ఈ సందర్భంగా శైలజ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో చట్టపరమైన చర్యలు వేగవంతం చేయాలని వారికి డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా కోటేశ్వరరావు సూచించారు. బాధితుల పునరావాసంపై హెల్ప్ సంస్థ, ఇతర ప్రతినిధుల సూచనలు తీసుకుంటున్నామని చెప్పారు.

# కాలం చెల్లిన 8 థర్మల్ యూనిట్ల పునరుద్ధరణ

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** కాలంచెల్లిన థర్మల్ ప్లాంట్ల పునరుద్ధరణ, ఆధునికీకరణకు కేంద్ర విద్యుత్ నియంత్రణ మండలి అనుమతించింది. 2030 వరకు ఏ ఒక్క ప్లాంటు మూసేయకూడదని పేర్కొంది. దీంతో జీవితకాలం పూర్తయిన ప్లాంట్లకు రూ.750 కోట్లతో ఆధునికీకరణ పనులను ఏపీ జెన్‌కో చేపట్టింది. 30 ఏళ్లకు పైబడి విజయవాడ వీటీపీఎస్‌లో ఒక్కొక్కటి 210 మెగావాట్ల సామర్థ్యం ఉన్న 6 యూనిట్లు, కడప ఆర్‌టీపీపీలో 1, 2 యూనిట్ల పునరుద్దరణ పనులను అధికారులు ప్రతిపాదించారు. అవసరమైన మొత్తాన్ని రుణంగా తీసుకున్నారు. వీటితో సుమారు 1680మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కానుంది. ఆధునికీకరణ పనులతో మరో 15 ఏళ్లు వాటిని వినియోగించుకోవచ్చని అధికారుల అంచనా. ఇవి ఉత్పత్తి చేసే విద్యుత్ 2034 వరకు కొనుగోలు ఒప్పందాల ద్వారా తీసుకునేందుకు వీలుగా ఏపీఈఆర్‌సీ అనుమతించింది. థర్మల్ యూనిట్లలో ప్రధానంలో కోల్ ప్లాంట్ యాస్ పాండ్, వాటర్ సిస్టమ్‌లో పాడైన పరికరాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాల్సి ఉంది. కాలుష్య ప్రభావాన్ని తగ్గించేందుకు ఫ్యూయల్ గ్యాస్ డీసల్ఫరైజేషన్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్దేశించింది. వాటికి భారీ మొత్తంలో ఖర్చు అవుతుంది. దీంతోపాటు అన్ని ప్లాంట్లకు వ్యాక్యూమ్/కంప్రెసర్ సామర్థ్యాన్ని పెంచేలా పనులను ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు సీఈఏ నుంచి అనుమతి పొందే ప్రయత్నాలను అధికారులు ప్రారంభించారు. ఈ పనులను 2027 మార్చి నాటికి పూర్తి చేయాలన్నది అధికారుల ఆలోచన. 2024-25 నుంచి 2028-29 మధ్య లో పనులు పూర్తి చేసేలా జెన్‌కో ప్రతిపాదనలు రూపొందించింది. వీటీపీఎస్ యూనిట్లకు రూ.525 కోట్లు, ఆర్‌టీపీపీ యూనిట్లకు రూ.225 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని అంచనా. ఇప్పటికే వీటీపీఎస్ స్టేజ్-3 ప్లాంట్‌కు సంబంధించి రూ.60 కోట్లతో యాష్‌పాండ్‌ను పనులను జెన్‌కో చేపట్టింది.

ప్రస్తుత థర్మల్, పునరుత్పాదక విద్యుత్ కలిపి సుమారు 21,000 మెగావాట్ల స్థాపిత సామర్థ్యం ఉంది. వివిధ మార్గాల్లో సుమారు 10,700 మెగావాట్లు గ్రిడ్ బేస్ లోడ్ కింద అందుతోంది. ప్రస్తుతం డిమాండ్‌కు బేస్‌లో సరిపోతుంది. ఇందులో జీవితాకలం పూర్తయన యూనిట్ల నుంచి 1680 మెగావాట్ల విద్యుత్ అందుతోంది.

## మద్యం కేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, మే 6 ప్రభాతవార్త ప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితుల రిమాండ్ విజయవాడ ఏసీబీ కోర్టు పొడిగించింది.ఏసీబీ కోర్టు మద్యం కుంభకోణం నిందితులు కోర్టుకు హాజరయ్యారు. ఈ కేసులో నిందితుడు ప్రణయ్ ప్రకాష్ రిమాండ్‌ను ఈ నెల 20 వరకు పొడిగించింది. రిమాండ్‌ను పొడిగించిన నేపథ్యంలో వారిని తిరిగి సబ్‌జైలుకు పంపించారు.

## టేబుల్ టెన్నిస్ వరల్డ్ ఛాంప్స్‌లో

# భారత్ పురుషులు, మహిళల టీమ్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఐటీటీఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్-2026, రౌండ్ ఆఫ్ 32లో పురుష, మహిళ జట్లు ఓడిపోవడంతో ఈ టోర్నీలో భారత ప్రయాణం నిరాశతో ముగిసింది. భారత పురుషుల జట్టు తమ కంటే చాలా తక్కువ ర్యాంకులో ఉన్న ఆస్ట్రియా చేతిలో 0-3 తేడాతో ఓటమి చవిచూడగా, మహిళల జట్టు పాన్‌అమెరికన్ రజత పతక విజేత అయిన అమెరికా చేతిలో 1-3 తేడాతో పరాజయం పాలైంది. వ్యక్తిగత ర్యాంకింగ్‌ల ఆధారంగా భారత పురుషుల జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగినప్పటికీ, మాజీ ప్రపంచ 18వ ర్యాంకర్, అనుభవజ్ఞుడైన రాబర్ట్ గార్డోస్ ఆస్ట్రియాకు సానుకూల ఆరంభాన్ని అందించాడు. 47 ఏళ్ల అతను 5గేమ్‌ల పోరులో వెనుకబడి ఉన్నప్పటికీ, అదనపు పాయింట్లలో 6-11, 11-7, 11-3, 8-11, 13-11 స్కోరుతో మనుష్ షాను ఓడించి టైలోని మొదటి మ్యాచ్‌ను గెలుచుకున్నాడు. దీని నుండి భారత్ కోలుకోలేకపోయింది. ఇక మానవ్ థక్కర్, సత్యన్ జ్ఞానశేఖరన్ పోరాడలేకపోవడంతో తర్వాతి రెండు మ్యాచ్‌లను వరుస గేమ్‌లలో కోల్పోయింది.



18 ఏళ్ల సాలీ మోయ్‌లాండ్, యశస్విని ఘోర్పడేపై వరుస గేమ్‌లలో విజయం సాధించడంతో భారత మహిళల జట్టుకు కూడా నిరాశాజనకమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత, రెండో సింగిల్స్‌లో జెస్సికా లాయ్‌పై 4 గేమ్‌ల తేడాతో విజయం సాధించి, భారత నంబర్ 1 క్రీడాకారిణి మణికా బాత్రా స్కోరును సమం చేసి, భారత ఆశలను సజీవంగా ఉంచింది. అయితే ఆ తర్వాత, అనుభవజ్ఞురాలైన లిల్లీ జాంగ్-టీనేజర్ సాలీ వరుసగా దియా చితాలే-మణికా బాత్రాలపై తదుపరి రెండు మ్యాచ్‌లను గెలిచి యుఎస్ఎ కు 3-1 విజయాన్ని అందించారు. దీంతో లండన్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. గత రెండు ఎడిషన్లలో చేసినట్లుగా ఈ ఏడాది ఈ టోర్నమెంట్‌లో ఈ రెండు జట్లలో ఏదీ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోలేదు.

## మహిళల టీమ్ ర్యాంకింగ్స్‌లో..

# అగ్రస్థానంలో ఆస్ట్రేలియా

### మూడో స్థానంలో భారత్



**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20ఐ టీమ్ ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో నిలిచింది. తద్వారా 2026 ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్‌కు ముందు ఓడించలేని జట్టుగా తనస్థానాన్ని మరోసారి ధృవీకరించుకుంది. ర్యాంకింగ్‌ల ప్రకారం, ఆస్ట్రేలియా 287 రేటింగ్ పాయింట్లతో నం.1స్థానంలో కొనసాగుతోంది. రెండో స్థానంలో ఉన్న ఇంగ్లాండ్ మహిళల క్రికెట్ జట్టుపై వారు ఇప్పుడు 12 పాయింట్ల ఆధిక్యాన్ని కలిగి ఉండగా, భారత్ 264 పాయింట్లతో మూడో స్థానంలో పటిష్టంగా నిలిచింది. ప్రస్తుత టీ20 ప్రపంచ కప్ ఛాంపియన్ న్యూజిలాండ్ 253 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికా 243 పాయింట్లతో టాప్ ఐదు స్థానాలను పూర్తి చేసింది. ఇక మధ్య పట్టికలో పోటీ తీవ్రంగా కొనసాగుతోంది, వెస్ట్ ఇండీస్ (238), శ్రీలంక (237) కేవలం ఒక్క పాయింట్ తేడాతో వరుసగా 6, 7 స్థానాల్లో నిలిచాయి. పాకిస్తాన్ 216 పాయింట్లతో 8వ స్థానంలో కొనసాగుతుండగా, ఐర్లాండ్ (200), బంగ్లాదేశ్ (199) మరోసారి అతి స్వల్ప తేడాతో టాప్ 10లో నిలిచాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో తన స్థిరమైన పురోగతిని కొనసాగిస్తూ, అమెరికా 98 రేటింగ్ సాధించి రెండు స్థానాలు ఎగబాకి 20వ స్థానానికి చేరడంతో, చెప్పుకోదగ్గ మార్పులు చోటుచేసుకున్న జట్లలో ఒకటిగా నిలిచింది. జర్మనీ కూడా 10 రేటింగ్ పాయింట్లు సాధించి, ఆరు స్థానాలు పైకి ఎగబాకి 29వ స్థానంలో టాప్ 30లోకి ప్రవేశించి గణనీయమైన పురోగతిని సాధించింది.




## ప్లే ఆఫ్స్ రేసు

# రసవత్తరం

### ప్రత్యర్థులకు చెన్నై గట్టి సవాల్.. ఢిల్లీ ఆశలు గల్లంతేనా?

**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2026 సీజన్ క్లైమాక్స్ దిశగా సాగుతుండటంతో ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. ఒకప్పుడు వన్ సైడ్ గా సాగుతుందనుకున్న టాప్4 పోరు ఇప్పుడు అనూహ్య మలుపులు తిరుగుతోంది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన కీలక పోరులో చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఘనవిజయం సాధించడంతో పాయింట్ల పట్టికలో సమీకరణాలు మారిపోయాయి. మొదట్లో వరుస ఓటములతో సతమతమైన చెన్నై, ఇప్పుడు వరుస విజయాలతో ప్రత్యర్థులకు గట్టి సవాల్ విసురుతోంది. న్యూఢిల్లీలో జరిగిన ఈ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్ అన్ని విభాగాల్లోనూ అదరగొట్టింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో రన్ చేజ్ చేసి గెలవడం చెన్నై ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. ఈ విజయంతో చెన్నై సూపర్ కింగ్స్ ఖాతాలో 2 కీలక పాయింట్లు చేరాయి. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ టీమ్, 5 విజయాలు, 5 ఓటములతో మొత్తం 10 పాయింట్లు సాధించింది. అయితే, పాయింట్లు పెరిగినప్పటికీ పట్టికలో చెన్నై స్థానంలో మార్పు రాలేదు. ప్రస్తుతం సీఎస్కే 6వ స్థానంలోనే కొనసాగుతోంది. కానీ ఈ గెలుపు వల్ల నెట్ రన్ రేట్ (+0.151) గణనీయంగా మెరుగుపడింది. 12 పాయింట్లతో ఉన్న గుజరాత్ టైటాన్స్ ప్రస్తుతం చెన్నై కంటే ముందు వరుసలో ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో గెలిచి ఉంటే ఢిల్లీ 10 పాయింట్లతో చెన్నైని వెనక్కి నెట్టి ఆరో స్థానానికి వెళ్లేది. కానీ ఓటమి వల్ల ఢిల్లీ 10 మ్యాచ్‌ల్లో 8 పాయింట్లతో 7వ స్థానంలోనే ఉండిపోయింది. ఢిల్లీ ప్లేఆఫ్స్ చేరాలంటే తమ మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లోనూ తప్పక గెలవాల్సి ఉంటుంది. అలా గెలిస్తే 16 పాయింట్లతో రేసులో నిలిచే అవకాశం ఉంటుంది. కానీ ప్రస్తుత ఫామ్ చూస్తుంటే ఢిల్లీకి అది అంత సులభం కాదు. ప్రస్తుత ఐపీఎల్ 2026 పాయింట్ల పట్టికలో పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా టాప్4 లో కొనసాగుతున్నాయి. ఇక పట్టికలో అందరికంటే అట్టడుగున లక్నో సూపర్ జెయింట్స్ ఉంది. కేవలం 4 పాయింట్లతో ఉన్న లక్నోకు ప్లేఆఫ్స్ ఆశలు దాదాపు మూసుకుపోయినట్లే. చెన్నై తన తదుపరి మ్యాచ్‌ల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తే టాప్4 లోకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

## మహిళల ఆసియా కప్‌లో

# భారత్ ఓటమి

### 0-3 తేడాతో జపాన్ గెలుపు

**న్యూఢిల్లీ:** ఏఎఫ్‌సి అండర్17 మహిళల ఆసియా కప్ 2026 గ్రూప్ బి రెండవ మ్యాచ్‌లో జపాన్ చేతిలో 0-3 తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. దీంతో భారత్ మహిళల జట్టు క్వార్టర్ ఫైనల్ ఆశలు లెబనాన్‌తో జరిగే చివరి గ్రూప్ మ్యాచ్‌పై ఆధారపడి ఉంది. సుజౌలో జరిగిన ఈ మ్యాచ్‌లో జపాన్ బంతిపై ఆధిపత్యం చెలాయించినప్పటికీ, యంగ్ టైగ్రెసెస్ తొలి అర్ధభాగంలో క్రమశిక్షణతో కూడిన ప్రదర్శనను కనబరిచి, పటిష్టమైన రక్షణ వ్యూహాన్ని కొనసాగించింది. భారత్ స్పష్టమైన గోల్ అవకాశాలను కట్టడి చేసి, విరామ సమయానికి స్కోరు సమం అయింది.. తొలి మ్యాచ్‌లో 13 గోల్స్ చేసిన జట్టుపై ఇది ఒక చెప్పుకోదగ్గ ప్రదర్శన. అయితే ద్వితీయార్థపు ఒత్తిడి నిర్ణయాత్మకంగా నిలిచింది. 59వ నిమిషంలో యూమి హయాషి ద్వారా జపాన్ తొలి గోల్ సాధించింది. ఆమె బంతిని గోల్‌లోకి పంపడంతో భారత్ ప్రతిఘటనకు తెరపడింది. ఈ గోల్‌తో ఆట గమనం పూర్తిగా జపాన్ వైపు మళ్లింది. వారు తమ దాడి తీవ్రతను పెంచి, భారత రక్షణ శ్రేణిలోని ఖాళీలను సద్వినియోగం చేసుకోవడం ప్రారంభించారు. ఆట ముగింపు దశలో యుజుహా ఇకెడా 76వ, 81వ నిమిషాల్లో మరో రెండు గోల్స్ చేసి జట్టుకు సంపూర్ణ విజయాన్ని అందించింది. ఈ ఎదురుదెబ్బతో భారత్ తమ ప్రయత్నాన్ని కొనసాగించినా కోలుకోలేకపోయింది. ఇక గ్రూప్ దశలో ఒక మ్యాచ్ మిగిలి ఉండగా, నాకౌట్ దశకు చేరుకునే అవకాశాలను సజీవంగా ఉంచుకోవాలంటే భారత్ ఇప్పుడు లెబనాన్‌పై తప్పక గెలవాల్సిన పరిస్థితిని ఎదుర్కొంటోంది.



## ఆర్చరీ వరల్డ్ కప్‌లో పురుషులు, మహిళల జట్లు విఫలం

**న్యూఢిల్లీ:** ఆర్చరీ ప్రపంచ కప్ 2వ దశ పోటీల్లో పతకం గెలవడంలో భారత్ పురుషుల, మహిళల కాంపౌండ్ జట్లు విఫలమయ్యాయి. అయితే వ్యక్తిగత విభాగంలో ఒకింత ఊరట లభించింది. భారత కాంపౌండ్ ఆర్చర్లందరూ 32 మందితో కూడిన రౌండ్‌కు అర్హత సాధించారు. భారత కాంపౌండ్ పురుషుల, మహిళల జట్లు బుధవారం షాంఘైలో జరిగిన ఈ పోటీల్లో నిరాశాజనకమైన ప్రదర్శనను ఎదుర్కొన్నాయి. కీలక పరిస్థితులలో తడబడి పోడియం స్థానాన్ని దక్కించుకోవడంలో విఫలమయ్యాయి. జ్యోతి సురేఖ వెన్నం, ప్రగతి, అదితి స్వామిల త్రయం క్వార్టర్ ఫైనల్స్‌లో టర్కీ చేతిలో 227-233 తేడాతో ఓడిపోయి నిష్క్రమించింది. రెండో ఎండ్ నుంచి పట్టు సాధించి, చివరి వరకు వదలకుండా 6 పాయింట్ల తేడాతో సునాయాస విజయాన్ని ఖాయం చేసుకున్న హజల్ బురున్, డెఫ్నే కాక్మాక్, ఎమినే రబియా ఓగుజ్‌ల నిలకడను భారత త్రయం అందుకోలేకపోయింది. అలాగే ఓజస్ డియోటాలే, సాహిల్ జాదవ్, కుశాల్ దలాల్‌లతో కూడిన పురుషుల జట్టు సెమీఫైనల్స్‌కు చేరి ఆశలు రేకెత్తించినప్పటికీ, అత్యంత కీలకమైన సమయంలో ఒత్తిడికిగురై వరుసగా రెండు ఓటములతో ఒట్టిచేతులతో వెనుదిరిగింది. కాంస్య పతకం కోసం జరిగిన మ్యాచ్‌లో, స్కోర్లు 234-234తో సమం అయిన తర్వాత జరిగిన ఉత్కంఠభరితమైన షూట్ ఆఫ్‌లో భారత్ చైనాచేతిలో ఓడిపోయింది. షూట్‌ఆఫ్ కూడా ఇరు జట్లూ చెరో మూడు పాయింట్లతో సమంగా ముగిసినప్పటికీ, భారత్ కన్నా చైనా గురి కేంద్రానికి మరింత దగ్గరగా ఉండటంతో ఈ పోటీని కైవసం చేసుకున్నారు.





## విదేశీ ఇన్వెస్టర్లకంటే దేశీయ ఇన్వెస్టర్లే పెట్టుబడుల్లో టాప్!

**న్యూఢిల్లీ,మే 6:** విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లకంటే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లే స్టాక్ మార్కెట్లకు ఊతం ఇస్తున్నారు. ఎన్ఎస్ఇ 500 కంపెనీల్లో దేశీ ఇన్వెస్టర్ల వాటా 20.9శాతంగా ఉంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల వాటా 17.1శాతానికి క్షీణించింది. గ్లోబల్‌స్థాయిలో పెరిగిన అనిశ్చితితో విదేశీ ఇన్వెస్టర్లు తొలిత్రైమాసికంలో 15.8 బిలియ్ డాలర్లు విత్‌డ్రాచేసారు. ఒక్క మార్చిలోనే 14.2 బిలియన్ డాలర్లను విక్రయించారు. ఇక దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు 27.2 బిలియన్ డాలర్లు కుమ్మరించారు. ఎక్కువగా సిప్ నిధులే అగ్రభాగంలో ఉన్నట్లు మోతీలాల్ ఓస్వాల్ నివేదికలో వివరించింది. దశాబ్దాలుగా కొనసాగుతున్న భారత స్టాక్ మార్కెట్‌లో మొట్టమొదటిసారిగా కీలక నిర్మాణాత్మక పరివర్తనం దిశగా వెళుతోంది. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు ఏళ్లతరబడి మార్కెట్లను శాసించారు. దిశానిర్దేశంచేసారు. మార్పులు,సవరణలు, విలువలను కూడా ప్రభావితంచేసారు. ఇపుడు ఆ ఎఫ్ఐఐల ప్రాభవం క్షీణిస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ తాజా డేటాను చూస్తే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు మ్యూచువల్‌ఫండ్స్, బీమా కంపెనీలు, రిటైల్ నిధులు వంటివి భారత ఈక్విటీ మార్కెట్లకు కొత్త దిశానిర్దేశంచేస్తున్నాయనే చెప్పాలి. మరీ ఫిబ్రవరినుంచి చూస్తే ఎఫ్ఐఐలు ఇరాన్‌యుద్ధంతో వెనుకంజవేసారు. ఎఫ్ఐఐలు భౌగోళిక ఉద్రిక్తతలను కూడా పరిగణనలోనికి తీసుకుని పెట్టుబడులు పెడుతుంటారు. ఇదే తీరున పరిశీలిస్తే దేశీయ సంస్థాగత ఇన్వెస్టర్లు వాటా 170 బేసిస్ పాయింట్లు పెరిగితే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్ల యాజమాన్యం 180 బేసిస్ పాయింట్లు దిగజారింది. మొత్తం 24 రంగాల్లో దేశీయ ఇన్వెస్టర్లు పెట్టుబడులు కుమ్మరిస్తున్నారు. ప్రైవేటు బ్యాంకులు, టెక్నాలజీ, టెలికామ్, రియల్‌ఎస్టేట్, హెల్త్‌కేర్, ఇన్‌ఫ్రారంగాల్లో పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఎఫ్ఐఐలు కేవలం 17 రంగాలకే ప్రాధాన్యం ఇచ్చారు. టెక్నాలజీ రంగంలో 7.3శాతం మాత్రమే ఉంది. బిఎఫ్ఎస్ఐ 32.1శాతం, ఆటోమొబైల్స్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాల్లోకూడా తగ్గింది. రక్షణాత్మకమైన లార్జ్‌క్యాప్ సంస్థలవైపు మలుతున్నారు. అయినా కూడా ఎఫ్ఐఐలు ఆమ వాటాలు మూడు కేటగిరీల్లోను తగ్గించారు. అదే డిఐఐలు తమ పెట్టుబడుల వాటా పెంచుకుంటున్నారు.




## క్షీణించిన పేటిఎం లాభాలు!

**ముంబయి, మే 6:** డిజిటల్‌చెల్లింపుల సంస్థ పేటిఎమ్ మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్ నికరలాభం నాలుగో త్రైమాసికంలో 18.2శాతం క్షీణించింది. కంపెనీ నికరంగా రూ.184 కోట్ల నికరలాభం మాత్రమే ఆర్జించగలిగింది. అంతకుముందుత్రైమాసికంలో రూ.225 కోట్లు ఆర్జిస్తే ఈసారి గణనీయంగా తగ్గింది. రాబడులు మాత్రం 3.2శాతంపెరిగి 2264కోట్లుగా ఉన్నాయి. అదే మూడో త్రైమాసికంలో రూ.2194 కోట్లు మాత్రమే రాబట్టుకోగలిగింది. పన్నులచెల్లింపులు, వడ్డీ, తరుగుదల వంటివివాటికి ముందు లాభాలు 5.4శాతం దిగజారి రూ.132 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు త్రైమాసికంలో రూ.156 కోట్లనుంచి గణనీయంగా క్షీణించింది. ఇక మార్జిన్‌కూడా 7.1శాతంనుంచి త్రైమాసికం వారీగా 5.8శాతానికి దిగిపోయింది.

## రూ.166.3 కోట్లకు తగ్గిన మీషో నష్టాలు!

**ముంబయి, మే 6:** ప్రైవేటు డిజిటల్‌మార్కెటింగ్ సంస్థ మీషో నాలుగోత్రైమాసికంలో 166.3 కోట్లనష్టం చవిచూసింది. అయితే గత ఏడాది ఇదేకాలంలో ఎదురయిన రూ.1391 కోట్లతోపోలిస్తే గణనీయంగా తగ్గించుకోలిగింది. రాబడులు మాత్రం 47శాతంపెరిగి రూ.3531 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది నాలుగోత్రైమాసికంలో రూ.2400 కోట్లుమాత్రమే ఆర్జించగలిగింది. ఎబిడిటా చూస్తే రూ.255 కోట్లుగా ఉంది. ఈకామర్స్ కంపెనీ నికర వాణిజ్య విలువలు రూ.11,371 కోట్లుగా ఉంది.సాలీనా 43శాతం పెరిగినట్లు చెపుతోంది. 717 మిలియన్‌ల ఆర్డర్లు వచ్చాయని, కొత్త కస్టమర్లు కూడా భారీ స్థాయిలోపెరుగుతున్నట్లు పెరిగింది. సాలీనా కస్టమర్లు 33శాతంపెరిగి 264 మిలియన్లకు చేరినట్లు తేలింది. ఆర్డర్లు కూడా 45శాతంపెరిగి 2.67 బిలియన్‌లకు చేరాయి. ఇక నికర వాణిజ్య విలువలు వార్షికపద్ధతిలోచూస్తే రూ.41,560 కోట్లుగా ఉంది. ఏటికేడాది 39శాతంపెరిగినట్లు తేలింది. ప్రతి కస్టమరు సాలీనా 10.1 లావాదేవీలునిర్వహిస్తున్నట్లు మీషో వెల్లడించింది. చైనా, ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికా మార్కెట్లనుంచి కూడా 80శాతం మార్కెట్ వాటాపెరిగిందని, స్మార్ట్‌ఫోన్ యూజర్లు ఆన్‌లైన్‌లోనే షాపింగ్‌చేస్తున్నట్లు సిఇఒ వ్యవస్థాపకులు విదిత్ ఆత్రే తెలిపారు. భారత్ వాటా 30శాతంగా ఉందని, ఎక్కువ ఆన్‌లైన్ షాపింగ్ ఇష్టపడకపోవడమే కారణమని అన్నారు. మీషో స్టాక్స్ 3.6శాతం దిగువన రూ.196.28 చొప్పున ట్రేడ్ అయ్యాయి.




## ఇరాన్ వార్ సడలింపులతో

# లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీ



**ముంబయి, మే 6:** ఈక్విటీ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ప్రారంభంలోనే లాభాలతో సూచీలు ప్రారంభం కావడం విశేషం. ప్రాజెక్టు ఫ్రీని నిలిపివేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంతో ఒక్కసారిగా ముడిచమురుధరలు దిగివచ్చాయి. అలాగే అంతర్జాతీయ ధోరణులు కూడా సానుకూలం కావడంతో మార్కెట్లకు జోష్ లభించింది. బిఎస్ఇ సెన్సెక్స్ 940.73 పాయింట్లుపెరిగి 77,958.52 పాయింట్లవద్ద ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 298.15 పాయింట్లుపెరిగి 24,330.95 పాయింట్లవద్ద స్థిరపడింది. ఎస్‌బిఐ 3.38శాతం, హెచ్‌బిఎఫ్‌సి 3.11శాతం, ఐసిఐసిఐ బ్యాంకు 2.24శాతం సూచీలకుబూస్ట్ ఇచ్చాయి. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 1.67శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 1.77శాతం లాభపడ్డాయి. బిఎస్ఇలో 2862కంపెనీలు లాభాల్లో కొనసాగితే 1365 షేర్లు వెనుకంజవేసాయి. 172 షేర్లుమాత్రం స్థిరంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో భారత్‌రూపాయి రూ.94.57వద్ద కదలాడింది. అంతకుముందు 95.18 వద్దముగిసిన సంగతి తెలిసిందే. పదేళ్ల బెంచ్‌మార్కు బాండ్ 1.71శాతం క్షీణించి కూపన్‌రేటు 6.896శాతంగా ఉంది. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ జూన్5 సెటిల్‌మెంట్లు 2.05శాతం క్షీణించి రూ.1,52,763కి చేరాయి. అలాగే అమెరికా పదేళ్ల బాండ్ల రాబడులు 1.67శాతం క్షీణించి 4.344శాతంగా కొనసాగాయి. కమోడిటీమార్కెట్లలో బ్రెంట్‌ముడిచమురు జులై సెటిల్‌మెంట్లు 9.27డాలర్లు క్షీణించి 100.60డాలర్లుగా కొనసాగింది. గ్లోబల్‌మార్కెట్లలో అమెరికా డౌజోన్స్ ఫ్యూచర్స్ 539 పాయింట్లుపెరిగింది. యూరోపియన్‌సూచీలుకూడా లాభాల్లోనే ముగిసాయి. ఆసియా సూచీలు కూడా పైపైకి కొనసాగాయి. వాల్‌స్ట్రీట్‌మార్కెట్‌ధోరణులను అంచనావేస్తూ ఆసియా మార్కెట్లు కొనసాగాయి. ఇక ఎస్అండ్‌పి 500 0.81శాతంపెరిగింది. నాస్‌డాక్ కాంపోజిట్‌కూడా 1.03శాతం పెరిగి ఆల్‌టైమ్‌గరిష్టానికి చేరింది. డౌజోన్స్ పారిశ్రామిక సగటు కూడా 356.35 పాయింట్లు పెరిగింది. ఇక దేశీయంగాచూస్తే స్పైస్‌జెట్ 4.96శాతం, కాఫోర్జ్ 9.62శాతం, అజంతా ఫార్మా 6.63శాతం, ఆయే ఫైనాన్స్ 9.34శాతం, వొడాఫోన్ ఐడియా 4.63శాతం, రేమండ్ రియాల్టీ 20శాతంచొప్పున పెరిగాయి. కెపిఐ రగీన్ ఎనర్జీ 5.73శాతంపెరిగితే ఎల్‌అండ్‌టి 1.18శాతం క్షీణించింది. నికరలాభాలు క్షీణించడమేఇందుకు కీలకం. హీరోమోటోకార్ప్ 1.11శాతం, ఎస్‌ఆర్‌ఎఫ్ 7.59శాతంర్యాలీతీస్తే యునైటెడ్‌బ్రూవరీస్ 2.31శాతం క్షీణించింది.

## ఎన్ఎస్ఇలో ఇద్దరు ఇడిల నియామకానికి

# సెబీ గ్రీన్‌సిగ్నల్!

**ముంబయి, మే 6:** నేషనల్ స్టాక్‌ఎక్స్ఛేంజి ఎన్ఎస్ఇలో ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నియామకాలను సాక్ నియంత్రణ సంస్థ సెబీ ఆమోదించింది. వర్టికల్ వన్ కార్యకలాపాలకోసం వైరల్‌మోడీ నియామకాన్ని ఆమోదిస్తే వర్టికల్ 2 కేటగిరీలో సంజయ్‌షోరే నియామకాన్ని సెబీ ఆమోదించింది. ఇన్వెస్టర్ల ఫిర్యాదులు, రిస్క్ మేనేజ్‌మెంట్, ప్రభుత్వ నిబంధనల అమలు, నివేదికల పర్యవేక్షణ వంటివివీరు చూస్తారు. ఈ నియామకాలు జూన్‌లోపు చేయాల్సి ఉండటంతోసెబీ వీరి నియామకాలకు ఆమోదం తెలిపింది. వీరిలో వైరల్‌మోడీ ఎన్ఎస్ఇలో రెండు దశాబ్దాలపాటు సేవలందిస్తూనే ఉన్నారు. చీఫ్ టెక్నాలజీ అధికారిగా పని చేసారు. షోరే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ జనరల్‌గా కొనసాగారు. వీరి పదవీకాలం ఐదేళ్లపాటు ఉంటుంది. వీరు నేరుగా ఎన్ఎస్ఇ ఎండికి రిపోర్టుచేస్తారు. వీరిని తొలగించాలని భావిస్తే ఎండికి వర్తించే నిబంధనలన్నీ వర్తిస్తాయని సెబీ వెల్లడించింది. వీరినియామకం వల్ల మార్కెట్‌మౌలికవనరుల సంస్థలను మరింత పటిష్టంచేస్తుంది. అలాగే ఎన్ఎస్ఇ బోర్డులో పిఆర్‌రమేష్‌ను పబ్లిక్ ఇంటరెస్ట్ డైరెక్టర్‌గా నియామకంచేసింది. రమేష్ డెల్లాయిట్ ఇండియాకు మాజీ ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయన నియామకం మూడేళ్లపాటు కొనసాగుతుంది. గడచిన రెండునెలల్లో ఎన్ఎస్ఇ తన బోర్డును మరింత పటిష్టంచేసుకుంది. రాజీవ్ వాసుదేవను పబ్లిక్ ఇంట్రెస్ట్‌డైరెక్టర్‌గాను, దినేశ్‌పంత్ ఎస్ఐసి నామినీ డైరెక్టర్‌గాను నియమించింది. అంతకుముందు బిఎస్ఇ కూడా రెండు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల పదవులకోసంఎంపికచేసిన జాబితానుసెబీ ఆమోదం కోసం సిఫారసుచేసింది.





## 12.99 మి. ట.లకు ఉక్కు ఉత్పత్తి!

**ముంబయి, మే 6:** భారత్‌లోని ఉక్కుతయారీ రంగం గతనెలలో వృద్ధినమోదుచేసింది. ఉక్కు వినియోగం కూడా వార్షికపద్ధతిలో 8.1శాతం పెరిగి 12.99 మిలియన్ టన్నులకు చేరింది. దేశీయంగా ధరలు కొంతమేర రికవరీ అయ్యాయి. ఉక్కు మంత్రిత్వశాఖ జారీచేసిన వివరాలప్రకారం నిర్మాణరంగం, మౌలికవనరులు, తయారీ రంగం కార్యకలాపాలుపెరగడంతో ఉక్కు డిమాండ్ పెరిగింది. వీటికితోడు ముడి ఇనుము ఉత్పత్తి 14.09మిలియన్ టన్నులకు పెరిగింది. పూర్తి శుద్ధిచేసిన ఉక్కు ఉత్పత్తి కూడా 13.05మిలియన్ టన్నులుగా ఉంది. గత ఏడాదితోపోలిస్తే 3.4శాతం పెరిగింది. ఇక హాట్‌మెటల్ ఉత్పత్తి 5.4శాతంగా ఉంది. పిగ్ ఐరన్ ఉత్పత్తి మాత్రం 6శాతం క్షీణించి 69 లక్షల టన్నులకు మాత్రమే ఉంది. ఇక వాణిజ్యపరంగాచూస్తే భారత్ ఏప్రిల్‌లో ఉక్కు దిగుమతులపైనే ఆధారపడింది 30.8శాతంపెరిగి 0.68 మిలియన్‌టన్నులకు చేరింది. ఎగుమతులు 24.9శాతంపెరిగి 0.47మిలియన్‌టన్నులయితే దిగుమతులు వాటిని అధిగమించాయి. ఇక ఉక్కుధరలు కూడా కొంతమేర పెరిగాయి. పొడవాటి ఉక్కు ఉత్పత్తులు టిఎంటి రిబార్ ధరలు 2.6శాతంపెరిగాయి. వార్షికపద్ధతిలోచూస్తే 3శాతం పెరిగినట్లు తేలింది. ఇక హాట్‌రోల్ కాయిల్ ఉత్పత్తులధరలు కూడా 6.3శాతం, జిపిషీట్ ఉత్పత్తులధరలు 7.3శాతం పెరిగాయి. ముడి ఉక్కు ధోరణులు మాత్రం మిశ్రమంగా ఉన్నాయి. దేశీయంగా ముడి ఇనుము ధరలు 10-11శాతంపెరిగాయి. అంతర్జాతీయ కోకింగ్‌కోల్ ధరలు కూడా పెరిగాయి. ఉత్పత్తి వ్యయాలు ఒత్తిడి పెడుతున్నా ధరలు కొంతమేర ఊరటనిచ్చినట్లు తెలుస్తోంది. భారత్ ఉక్కు ఉత్పత్తి సామర్థ్యం సాలీనా 220 మిలియన్‌టన్నులకు చేరింది. 2030 నాటికి 300 మిలియన్ టన్నులకు చేరుతుందని అంచనావేస్తున్నారు. టాటా స్టీల్, సెయిల్, జెఎస్‌డబ్ల్యుస్టీల్, జెఎస్‌పిఎల్; ఎఎంఎన్ఎస్ విస్తరణ బాటలో ఉండటం, టాటాస్టీల్ రూ.3200 కోట్ల తుక్కు ఆధారిత ఉక్కు ప్లాంట్‌ను ఏర్పాటుచేస్తుండటం ఉత్పత్తి పెరగడానికి దోహదంచేస్తోంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps